# లోకల్ గైడ్

జాతీయ దినపత్రిక

LOCAL NEWS GOBAL FOCUS

LGTV

తెలంగాణ www.localguidenews.com RNI No:APBIL/2013/50718 ఆంధ్రప్రదేశ్

ప్రచురణ : , తెలంగాణ | సంపుటి 14, | సంచిక ,170 | పేజీలు -12 | ఆదివారం - 19 - ఏప్రిల్ - 2026 | వెల రూ.2/-



లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

విలేకరులు కావలెను

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను. ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి

8977761499/9110308094




## రూ.16 కోట్ల ఇంజెక్షన్ తో పునర్జన్మ...

చిన్నారి పునర్విక ప్రాణాలు కాపాడిన మంత్రి నారా లోకేష్

అరుదైన వ్యాధితో బాధపడుతున్న చిన్నారి పునర్విక

రూ.16 కోట్ల విలువైన ఇంజెక్షన్ ఒక్కటే మార్గం

ప్రజల సాయంతో రూ.10 కోట్లు, మిగిలిన మొత్తానికి లోకేష్ హామీ

ఇంజెక్షన్‌ను విదేశాల నుంచి తెప్పించిన మంత్రి

లోకేష్ సమక్షంలో చిన్నారికి జీన్ థెరపీ ఇంజెక్షన్ ఇచ్చిన వైద్యులు

### ప్రాణం నిలిపిన లోకేష్‌కు, దాతలకు కన్నీళ్లతో కృతజ్ఞతలు తెలిపిన తల్లిదండ్రులు

అమరావతి: లక్షల హృదయాల ప్రార్థనలు ఓవైపు, మంత్రి నారా లోకేశ్ కృషి మరోవైపు... అరుదైన వ్యాధితో బాధపడుతున్న చిన్నారి పునర్విక ప్రాణాన్ని నిలబెట్టాయి. కొన్ని నెలలుగా 'సేవ్ పునర్విక' అంటూ సామాజిక మాధ్యమాల్లో సాగిన మానవతా ఉద్యమానికి సార్థకత లభించింది. ఆ పసిమొగ్గకు ప్రాణం నిలిచింది. అరుదైన స్పైనల్ మస్క్యులర్ అట్రోఫీ (SMA టైప్-1) వ్యాధితో ప్రాణాలతో మిగతా..2లో

## అమెరికాకు యురేనియం ఇచ్చేది లేదు.. తేల్చి చెప్పిన ఇరాన్

అమెరికాకు యురేనియం బదిలీ చేసే ప్రసక్తే లేదన్న ఇరాన్



2లో

పాత ఒప్పందం ప్రకారమే హర్మూజ్ జలసంధిలో నౌకలకు అనుమతి

అమెరికా నావికా దిగ్బంధనంపై తీవ్రంగా స్పందించిన టెహ్రాన్

పాకిస్తాన్ మధ్యవర్తిత్వంతో చర్చల కొనసాగింపు

## పాత నోట్ల మార్పిడికి మరో ఛాన్స్..?

## వైరల్ వార్తలపై క్లారిటీ ఇచ్చిన పీఐబీ



2లో

రద్దయిన 500, 1000 నోట్లపై ప్రచారం.. అదంతా ఫేక్ న్యూస్

ఆర్బీఐ ఎలాంటి కొత్త ఉత్తర్వులు జారీ చేయలేదని స్పష్టం చేసిన పీఐబీ

అధికారిక సమాచారం కోసం ఆర్బీఐ వెబ్‌సైట్‌ను మాత్రమే చూడాలని సూచన

# తెలంగాణలో జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలకు ఈసీ కసరత్తు..

### ఓటర్ల జాబితా తయారీకి రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల జారీ

### మే నెలలోనే ఎన్నికలు?

- ★ మే నెలలోనే పోలింగ్ నిర్వహించేందుకు వేగంగా కసరత్తు
- ★ బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు గ్రీన్ సిగ్నల్‌తో ముందుకు సాగుతున్న ప్రక్రియ
- ★ అధికార కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలకు ప్రతిష్ఠాత్మకంగా మారిన ఎన్నికలు



హైదరాబాద్: తెలంగాణలో మరోసారి ఎన్నికల వాతావరణం వేడెక్కింది. సర్పంచ్, మున్సిపల్ ఎన్నికల తర్వాత ఇప్పుడు మండల, జిల్లా ప్రజాపరిషత్‌లకు ఎన్నికలు నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ) కసరత్తును వేగవంతం చేసింది. ఇందులో భాగంగా ఓటర్ల జాబితా తయారీకి మిగతా..2లో



2లో

## మహిళా బిల్లుపై ప్రధాని మోదీకి నిజాయతీ లేదు సీఎం రేవంత్ రెడ్డి

- మహిళా బిల్లు వీగిపోవడంతో ప్రతిపక్షాలపై అసత్య ప్రచారం చేస్తున్నారు
- మహిళల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ చాలా చేసింది
- "మహిళా బిల్లు వీగిపోవడం.. భాజపా విధానాల ఓటమిగా భావించాలి
- మహిళా రిజర్వేషన్ బిల్లు తీసుకువస్తే.. పార్లమెంట్‌లో అందరూ మద్దతు తెలిపేవారు



## బయ్యారంలో గ్రీన్ స్టీల్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయండి: సీఎం రేవంత్

- ఉక్కు కొరత తగ్గడంతోపాటు.. పర్యావరణానికి మేలు జరుగుతుంది
- తెలంగాణ రైజింగ్ 2047 విజన్‌లో భాగంగా రూపొందించిన పారిశ్రామిక ప్రతిపాదనలను సీఎం వివరించారు

దిల్లీ: కేంద్ర మంత్రులు కుమారస్వామి, శ్రీనివాసవర్మను సీఎం రేవంత్‌రెడ్డి కలిశారు. బయ్యారంలో గ్రీన్ స్టీల్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయాలని కుమారస్వామికి విజ్ఞప్తి చేశారు. దీని ద్వారా ఉక్కు కొరత తగ్గడంతోపాటు.. పర్యావరణానికి మేలు జరుగుతుందని తెలిపారు. తెలంగాణ రైజింగ్ 2047 విజన్‌లో భాగంగా రూపొందించిన పారిశ్రామిక ప్రతిపాదనలను సీఎం వివరించారు. పాత వాహనాల స్క్రాప్‌ను రీసైక్లింగ్ చేసే పరిశ్రమను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈవీ బ్యాటరీల తయారీ కేంద్రం ఏర్పాటు చేయాలని కోరారు. హైదరాబాద్‌ను కాలుష్యం లేని నగరంగా మార్చేందుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## రష్యా చమురుపై అమెరికా యూటర్న్.. మరో నెల రోజులు ఆంక్షలు ఎత్తివేసిన అగ్రరాజ్యం!



2లో

మే 16 వరకు కొనసాగనున్న ఆంక్షల మినహాయింపు

భారత రిఫైనరీలకు భారీ ఊరట..

దిగుమతులకు మార్గం సుగమం

అంతర్జాతీయంగా పెరుగుతున్న ధరల నియంత్రణకే ఈ నిర్ణయం



## లోక్ సభలో మహిళా రిజర్వేషన్ బిల్లుకు చుక్కెదురు...

## విపక్షాల తీరుపై చంద్రబాబు ఫైర్

- లోక్‌సభలో మహిళా రిజర్వేషన్ బిల్లుకు ఆమోదం లభించని వైనం
- అనుకూలంగా 298, వ్యతిరేకంగా 230 ఓట్లు
- మూడింట రెండొంతుల మెజారిటీ రాకపోవడంతో వీగిపోయిన బిల్లు
- కాంగ్రెస్ నేతృత్వంలోని విపక్షాలే కారణమన్న సీఎం చంద్రబాబు
- ఇది మహిళలకు చేసిన ద్రోహమని వ్యాఖ్య

2లో

అమరావతి: చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించే కీలక బిల్లును అడ్డుకోవడం

# మహిళలకు ద్రోహం చేయడం జాతి విద్రోహమే

నిడదవోలు: తూర్పు గోదావరి జిల్లా నిడదవోలులో ఎన్డీఏ భాగస్వామ్య పక్షాలు నిరసన ర్యాలీ చేపట్టాయి. ఈ ర్యాలీలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లును అడ్డుకోవడం ద్రోహమంటూ నేతలు ప్లకార్డులతో నిరసన తెలిపారు. ఈ ర్యాలీలో కూటమి నేతలు మాధవ్, కందుల







దుర్గేశ్, సోము వీర్రాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడారు. 'రిజర్వేషన్లు వస్తాయని మహిళలు ఆశపడ్డారు. పార్లమెంట్‌లో కాంగ్రెస్, మిత్ర పక్షాలు మహిళా బిల్లును అడ్డుకున్నాయి. మహిళలకు ద్రోహం చేయడం జాతి విద్రోహం. మహిళలను గౌరవించి.. అన్ని రంగాల్లో ఆదరించడం మన సంస్కృతి. సంస్కృతి, సంప్రదాయాలకు భిన్నంగా ద్రోహం చేశారు. ఇది ప్రారంభం మాత్రమే. మహిళా లోకమంతా ఏకమైంది" "చిన్న రాష్ట్రాలకు నష్టం జరుగుతుందని విపక్షాలు ఆరోపించాయి. దక్షిణాది, ఈశాన్య,



చిన్న రాష్ట్రాలకు అన్యాయం జరగదని కేంద్రం స్పష్టత ఇచ్చింది. మహిళల రిజర్వేషన్ల కోసం మూడు దశాబ్దాలుగా పోరాడుతున్నాం. పోరాడి సాధించుకునే సమయంలో అడ్డుకోవడం క్షమించరాని నేరం. విపక్ష పార్టీలు ఎన్నికల్లో ఏ ముఖం పెట్టుకుని ఓట్లు అడుగుతాయి" అని చంద్రబాబు ధ్వజమెత్తారు.

## ఎన్డీయేకు చీకటి రోజు..

# వారికి తొలి ఓటమి

### అప్పుడు తెలుస్తుంది.. మహిళా వ్యతిరేకులు ఎవరో"

ఇది డీలిమిటేషన్, మహిళల హక్కుల కోసం తీసుకొచ్చిన బిల్లు కాదు

విపక్షాలన్నీ ఏకతాటి పైకి వచ్చి ప్రభుత్వాన్ని ఓడించాయి

ఇది ప్రజాస్వామ్యానికి అతిపెద్ద విజయం

"బిల్లు ఆమోదం పొందినా.. పొందకపోయినా అది తమకు విజయమే



ఢిల్లీ: లోక్‌సభలో మహిళా రిజర్వేషన్ల కోసం తెచ్చిన రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోవడంపై కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకా గాంధీ స్పందించారు. మిగతా..2లో

## బుధవారమే డెడ్‌లైన్.. ఒప్పందం కుదరకుంటే మళ్లీ బాంబులు

- డీల్ కుదరకుంటే మళ్లీ బాంబుల దాడులు తప్పవని హెచ్చరిక
- ట్రంప్ వాదనలు పూర్తిగా అబద్ధమని కొట్టిపారేసిన ఇరాన్
- యురేనియం నిల్వలను తరలించే ప్రసక్తే లేదని స్పష్టీకరణ

ఢిల్లీ: అణు ఒప్పందం విషయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్,



ఇరాన్ మధ్య మాటల యుద్ధం తీవ్రస్థాయికి చేరింది. వచ్చే బుధవారం లోపు ఒప్పందం ఖరారు కాకపోతే ఇరాన్‌పై మళ్లీ బాంబు దాడులు ప్రారంభిస్తామని ట్రంప్ హెచ్చరికలు జారీ చేశారు. అయితే, ట్రంప్ వాదనలను ఇరాన్ ప్రభుత్వం తీవ్రంగా ఖండించింది. అవన్నీ అబద్ధాలని కొట్టిపారేసింది. మిగతా..2లో



2లో

## తెరిచినట్టా.. మూసినట్టా.. హర్మూజ్ వద్ద గందరగోళం..

- కదలని నౌకలు!
- ఇరాన్ తనిఖీలు, అమెరికా పహారాతో నెలకొన్న గందరగోళం
- మార్గంలో ముందుకు కదలని వందలాది చమురు ట్యాంకర్లు
- బీమా కంపెనీల వెనకడుగుతో షిప్పింగ్ సంస్థల ఆందోళన



2లో

## విపక్షాలు శిక్ష అనుభవించక తప్పదు ప్రధాని మోదీ

కోట్ల మంది మహిళలకు విపక్షాలు సమాధానం చెప్పాలి

రాబోయే రోజుల్లో ఆ పార్టీలు శిక్ష అనుభవించక తప్పదు"

పండుగ చేసుకుంటున్నారా?: కిరణ్ రిజిజు

డీలిమిటేషన్‌తో ఏ రాష్ట్రానికి ఎలాంటి నష్టం జరగదని.. మహిళా రిజర్వేషన్ల విషయంలో తాము చిత్తశుద్ధితోనే వ్యవహరించాం

## రష్యా చమురుపై అమెరికా యూటర్న్..
## మరో నెల రోజులు ఆంక్షలు ఎత్తివేసిన అగ్రరాజ్యం!

ఢిల్లీ: రష్యా నుంచి దిగుమతి చేసుకునే చమురుపై విధించిన ఆంక్షల విషయంలో అమెరికా ప్రభుత్వం అనూహ్యంగా తన నిర్ణయాన్ని మార్చుకుంది. ఆంక్షల నుంచి మినహాయింపును మరో నెల రోజుల పాటు పొడిగిస్తూ కీలక ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిర్ణయంతో భారత్ సహా పలు దేశాలకు భారీ ఊరట లభించింది. అంతర్జాతీయంగా పెరుగుతున్న ముడి చమురు ధరలను అదుపు చేసేందుకే ఈ చర్యలు తీసుకున్నట్లు తెలుస్తోంది. అమెరికా ట్రెజరీ డిపార్ట్‌మెంట్ శుక్రవారం రాత్రి ఈమేరకు కొత్త లైసెన్స్‌ను జారీ చేసింది. దీని ప్రకారం, రష్యా చమురు, పెట్రోలియం ఉత్పత్తుల కొనుగోలుకు 2026 మే 16 వరకు అనుమతి లభించింది. అయితే, కేవలం రెండు రోజుల క్రితమే అమెరికా ఆర్థిక మంత్రి స్కాట్ బెసెంట్ ఈ మినహాయింపును పొడిగించే ప్రసక్తే లేదని స్పష్టం చేయడం గమనార్హం. ప్రస్తుతం ట్రంప్ ప్రభుత్వం పూర్తి భిన్నమైన నిర్ణయం తీసుకుంది. ఈ పొడిగింపు వల్ల భారతీయ రిఫైనరీలకు భారీ ఊరట లభించినట్లయింది. ఏప్రిల్ 17 నాటికి సముద్ర మార్గంలో రవాణాలో ఉన్న (లోడ్ అయిన) రష్యా చమురును ఎలాంటి ఆంక్షల భయం లేకుండా భారత్ ఇకపై దిగుమతి చేసుకోవచ్చు. పశ్చిమాసియాలో యుద్ధ వాతావరణం, హర్మూజ్ జలసంధి వద్ద రవాణాకు అంతరాయాలు ఏర్పడటంతో అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరలు విపరీతంగా పెరిగాయి. ఈ ధరల ఒత్తిడిని తగ్గించి, మార్కెట్‌ను స్థిరీకరించేందుకే అమెరికా ఈ నిర్ణయం తీసుకున్నట్లు విశ్లేషకులు భావిస్తున్నారు.

## అమెరికాకు యురేనియం ఇచ్చేది లేదు..
## తేల్చి చెప్పిన ఇరాన్

ఇరాన్: తమ వద్ద ఉన్న శుద్ధిచేసిన యురేనియంను ఏ దేశానికీ బదిలీ చేసే ప్రసక్తే లేదని ఇరాన్ స్పష్టం చేసింది. ముఖ్యంగా అమెరికాకు యురేనియంను పంపే అంశం ఎన్నడూ తమ పరిశీలనలో కూడా లేదని తేల్చి చెప్పింది. ఇరాన్ విదేశాంగ శాఖ ప్రతినిధి ఇస్మాయిల్ బఘాయి ప్రభుత్వ టీవీ ఛానెల్‌లో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. ఇటీవల ఇరాన్ విదేశాంగ మంత్రి చేసిన వ్యాఖ్యలపై బఘాయి స్పష్టతనిచ్చారు. హర్మూజ్ జలసంధిలో వాణిజ్య నౌకలకు పూర్తిస్థాయిలో రాకపోకలు కొనసాగుతాయని చెప్పడం కొత్త దౌత్యపరమైన ఒప్పందంలో భాగం కాదని తెలిపారు. ఏప్రిల్ 8న అమెరికాతో కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందం మేరకే ఈ ప్రకటన చేశారని వివరించారు. ఈ ఒప్పందాన్ని లెబనాన్‌కు వర్తింపజేయడంలో అమెరికా విఫలమైందని ఇరాన్ ఆరోపించింది. హర్మూజ్ జలసంధిలో అమెరికా నావికా దళం దిగ్బంధనాన్ని కొనసాగిస్తే, తాము కూడా ప్రతిచర్యలు తీసుకుంటామని బఘాయి హెచ్చరించారు. ఇరాన్‌పై సంయుక్త దాడుల నేపథ్యంలో ఫిబ్రవరి 28 నుంచి ఇరాన్ ఈ జలసంధిలో ఇజ్రాయెల్, అమెరికా నౌకలపై ఆంక్షలు విధించింది. దీనికి ప్రతిగా ఇరాన్ ఓడరేవులకు వచ్చే నౌకలను అమెరికా అడ్డుకుంటోంది. ప్రస్తుతం పాకిస్థాన్ మధ్యవర్తిత్వంతో చర్చలు కొనసాగుతున్నాయని, ఇరాన్ ప్రయోజనాలను కాపాడటమే లక్ష్యంగా ఈ ప్రయత్నాలు సాగుతున్నాయని బఘాయి తెలిపారు.

## పాత నోట్ల మార్పిడికి మరో ఛాన్స్..?
## వైరల్ వార్తలపై క్లారిటీ ఇచ్చిన పీఐబీ

ఢిల్లీ: 2016లో రద్దయిన పాత ₹500, ₹1000 నోట్లను మార్చుకోవడానికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) మరో అవకాశం కల్పించిందంటూ సోషల్ మీడియాలో ఒక వార్త విస్తృతంగా ప్రచారమవుతోంది. అయితే, ఈ ప్రచారంలో ఎలాంటి నిజం లేదని కేంద్ర ప్రభుత్వ అధికారిక విభాగం ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో (పీఐబీ) స్పష్టం చేసింది. ఇది పూర్తిగా నకిలీ వార్త అని, ప్రజలు ఇలాంటి వదంతులను నమ్మవద్దని హెచ్చరించింది. పాత నోట్ల మార్పిడికి సంబంధించి ఆర్బీఐ ఎలాంటి కొత్త మార్గదర్శకాలను విడుదల చేయలేదని పీఐబీ ఫ్యాక్ట్-చెక్ టీమ్ తేల్చిచెప్పింది. సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్న సందేశాలు, స్క్రీన్‌షాట్‌లు పూర్తిగా నకిలీవని పేర్కొంది. కరెన్సీకి సంబంధించిన ఏ సమాచారం కోసమైనా ఆర్బీఐ అధికారిక వెబ్‌సైట్‌ను మాత్రమే విశ్వసించాలని ప్రజలకు సూచించింది. ఇదే సమయంలో, ప్రస్తుతం చలామణిలో ఉన్న కొత్త ₹500 నోట్లను కూడా రద్దు చేయబోతున్నారనే మరో వదంతిని కూడా ప్రభుత్వం ఖండించింది. ఈ నోట్లు యథాతథంగా చెల్లుబాటులో ఉంటాయని, వాటిని రద్దు చేసే ప్రతిపాదనేదీ లేదని స్పష్టం చేసింది. ఇలాంటి ధ్రువీకరించని, తప్పుడు సమాచారాన్ని ఇతరులకు ఫార్వార్డ్ చేయవద్దని పీఐబీ ప్రజలను కోరింది. వాస్తవానికి రద్దయిన పాత నోట్లకు ఇప్పుడు ఎలాంటి ఆర్థిక విలువ లేదు. వాటిని మార్చుకునే అవకాశం కూడా పూర్తిగా ముగిసిపోయింది.

## తెరిచినట్టా.. మూసినట్టా..
## హర్మూజ్ వద్ద గందరగోళం..

ఢిల్లీ: ప్రపంచ ఇంధన రవాణాకు జీవనాడిగా భావించే హర్మూజ్ జలసంధి వద్ద తీవ్ర ఉద్రిక్తత, గందరగోళం నెలకొన్నాయి. ఇజ్రాయెల్, లెబనాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదరడంతో హర్మూజ్ జలసంధిని తెరుస్తున్నట్లు ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చీ శుక్రవారం ప్రకటించారు. లెబనాన్ లో కాల్పుల విరమణ అమలులో ఉన్నంత కాలం హర్మూజ్ తెరిచే ఉంటుందని, అన్ని దేశాల నౌకలు రాకపోకలు సాగించవచ్చని చెప్పారు. అయితే, ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్స్ కోర్ (ఐఆర్ జీసీ) నిర్దేశించిన మార్గంలోనే నౌకలు రాకపోకలు సాగించాల్సి ఉంటుందని అరాఘ్చీ షరతు విధించారు. హర్మూజ్ తెరిచామంటూ ఇరాన్ మంత్రి చేసిన ప్రకటనను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్వాగతించారు. ఇందుకు ఇరాన్ కు ఆయన థ్యాంక్స్ కూడా చెప్పారు. అయితే, హర్మూజ్ జలసంధిపై అమెరికా నేవీ కొనసాగిస్తున్న బ్లాకేడ్ అలాగే ఉంటుందని చెప్పారు. నౌకల రాకపోకలపై తమ పర్యవేక్షణ కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఇదిలావుంచితే, హర్మూజ్ తెరిచామని ఇరాన్, అమెరికా ప్రకటించినా క్షేత్రస్థాయిలో పరిస్థితులు మాత్రం అందుకు భిన్నంగా ఉన్నాయి. కఠిన నిబంధనలు, ఇరు దేశాల మధ్య అపనమ్మకం కారణంగా వందలాది చమురు, సరకు రవాణా నౌకలు సముద్రంలోనే నిలిచిపోయాయి. కొన్ని రోజుల క్రితం ఇరాన్ ఈ జలసంధిని మూసివేయడంతో అంతర్జాతీయ ఒత్తిడి పెరిగింది. చర్చల అనంతరం మార్గాన్ని పునఃప్రారంభించేందుకు ఇరాన్ అంగీకరించింది. అయితే, ఈ మార్గంలో ప్రయాణించే ప్రతి నౌకను తమ రివల్యూషనరీ గార్డ్స్ (ఐఆర్ జీసీ) క్షుణ్ణంగా తనిఖీ చేస్తామని షరతు విధించింది. ఈ తనిఖీల పేరుతో జరుగుతున్న జాప్యం, కఠిన వైఖరి నౌకాయాన సంస్థలను ఆందోళనకు గురిచేస్తోంది. మరోవైపు, అమెరికా తన మిత్రదేశాల నౌకలకు రక్షణగా యుద్ధ నౌకలను రంగంలోకి దించింది. ఇరాన్ నిబంధనలను అమెరికా వ్యతిరేకిస్తుండటంతో ఇరు పక్షాల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది. దీనికి తోడు, ఈ మార్గంలో ప్రయాణించే నౌకలకు బీమా కవరేజీ ఇచ్చేందుకు కంపెనీలు వెనుకాడుతున్నాయి. కొన్ని సంస్థలు ప్రీమియంలను భారీగా పెంచడంతో ఓడల యజమానులు ముందుకు సాగేందుకు సాహసించడం లేదు. 'మార్గం తెరిచామని ఇరాన్ చెబుతున్నా, క్షేత్రస్థాయిలో యుద్ధ వాతావరణం ఉంది. చిన్న పొరపాటు జరిగినా పరిస్థితి చేయి దాటిపోతుంది' అని ఓ ప్రముఖ షిప్పింగ్ ఏజెంట్ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రపంచ చమురు రవాణాలో 20% వాటా ఉన్న ఈ జలసంధి వద్ద ప్రతిష్టంభన కొనసాగితే ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం పడే ప్రమాదం ఉంది.

## విపక్షాలు శిక్ష అనుభవించక
## తప్పదు ప్రధాని మోదీ

న్యూఢిల్లీ: 131వ రాజ్యాంగ సవరణ బిల్లు లోక్‌సభలో వీగిపోయిన నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ తొలిసారి స్పందించారు. మహిళా బిల్లును వ్యతిరేకించి విపక్షాలు పెద్ద తప్పు చేశాయని అన్నారు. కేంద్ర కేబినెట్ సమావేశంలో దేశ ప్రధాని నరేంద్ర మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. "మహిళా బిల్లును వ్యతిరేకించి విపక్షాలు పెద్ద తప్పు చేశాయి. కోట్ల మంది మహిళలకు విపక్షాలు సమాధానం చెప్పాలి. రాబోయే రోజుల్లో ఆ పార్టీలు శిక్ష అనుభవించక తప్పదు" అని అన్నారు.

పండుగ చేసుకుంటున్నారా?: కిరణ్ రిజిజు

మహిళా రిజర్వేషన్ల బిల్లును అడ్డుకోవడం ఘోరమని కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు అన్నారు. కాంగ్రెస్‌తో పలుమార్లు సంప్రదింపులు జరిపాం. అయినా అడ్డుకున్నారు. మహిళా బిల్లును అడ్డుకుని పండుగ చేసుకోవడం దుర్మార్గం. ఈ బిల్లు ఎలా అప్రజాస్వామికమో రాహుల్ గాంధీ చెప్పాలి అని కిరణ్ రిజిజు డిమాండ్ చేశారు. మూడు రోజులపాటు పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు నిర్వహించిన కేంద్రం.. మహిళా రిజర్వేషన్లతో పాటు డీలిమిటేషన్ సంబంధిత మొత్తం మూడు బిల్లులను ప్రవేశపెట్టింది. అయితే శుక్రవారం సాయంత్రం రాజ్యాంగ సవరణ-131పై లోక్‌సభలో ఓటింగ్ జరగ్గా మెజారిటీ చేరుకోలేక ఆ బిల్లు వీగిపోయిన సంగతి తెలిసిందే. మహిళా రిజర్వేషన్లకు తాము ఏమాత్రం వ్యతిరేకం కాదని.. ఎన్డీయే ప్రభుత్వం రాజకీయానికి దిగిందని.. డీలిమిటేషన్ అంశాన్ని ఈ రిజర్వేషన్లతో ముడిపెట్టడంతోనే ఓడించామని విపక్షాలు చెబుతున్నాయి. అయితే డీలిమిటేషన్‌తో ఏ రాష్ట్రానికి ఎలాంటి నష్టం జరగదని.. మహిళా రిజర్వేషన్ల విషయంలో తాము చిత్తశుద్ధితోనే వ్యవహరించామని ఇటు కేంద్రం అంటోంది.

## లోక్ సభలో మహిళా రిజర్వేషన్ బిల్లుకు చుక్కెదురు...
## విపక్షాల తీరుపై చంద్రబాబు ఫైర్

అమరావతి: చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించే కీలక బిల్లును అడ్డుకోవడం ద్వారా కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రతిపక్షాలు చారిత్రక తప్పిదానికి పాల్పడ్డాయని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రంగా విమర్శించారు. ఇది కేవలం రాజకీయ దురుద్దేశం మాత్రమే కాదని, పార్లమెంటులో సమాన ప్రాతినిధ్యం ఆశిస్తున్న లక్షలాది మంది మహిళలకు చేసిన ద్రోహమని ఆయన అన్నారు. ఈ విషయాన్ని దేశం గుర్తుంచుకుంటుందని హెచ్చరించారు. వివరాల్లోకి వెళితే, చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ఉద్దేశించిన 131 రాజ్యాంగ సవరణ బిల్లు లోక్‌సభలో వీగిపోయింది. శుక్రవారం జరిగిన ఓటింగ్‌లో ఈ బిల్లుకు అనుకూలంగా 298 ఓట్లు, వ్యతిరేకంగా 230 ఓట్లు వచ్చాయి. అయితే, రాజ్యాంగ సవరణ బిల్లు ఆమోదం పొందాలంటే మూడింట రెండొంతుల ప్రత్యేక మెజారిటీ అవసరం కాగా, ఆ మార్కును అందుకోకపోవడంతో బిల్లు వీగిపోయింది. 2029 ఎన్నికల నుంచే ఈ రిజర్వేషన్లను అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ పరిణామంపై ఏపీ సీఎం చంద్రబాబు సోషల్ మీడియా వేదికగా స్పందించారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేసిన ట్వీట్‌ను రీపోస్ట్ చేస్తూ, మహిళా సాధికారతకు అడ్డుపడిన ప్రతిపక్షాల వైఖరిని ఆయన తప్పుబట్టారు. వారి చర్యల వల్ల దేశం ఒక చారిత్రక అవకాశాన్ని కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.

## మహిళా బిల్లుపై ప్రధాని మోదీకి నిజాయతీ లేదు

ఢిల్లీ: మహిళా బిల్లు పేరుతో డీలిమిటేషన్ బిల్లు తీసుకువచ్చారని కేంద్ర ప్రభుత్వంపై తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి విమర్శలు గుప్పించారు. మహిళా బిల్లు వీగిపోవడంతో ప్రతిపక్షాలపై అసత్య ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. దిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడారు. మహిళల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ చాలా చేసిందని పేర్కొన్నారు. "మహిళా బిల్లు వీగిపోవడం.. భాజపా విధానాల ఓటమిగా భావించాలి. ఈ బిల్లుపై ప్రధాని మోదీకి నిజాయతీ లేదు. నిజాయతీగా మహిళా రిజర్వేషన్ బిల్లు తీసుకువస్తే.. పార్లమెంట్‌లో అందరూ మద్దతు తెలిపేవారు. మహిళా బిల్లు పేరుతో డీలిమిటేషన్ బిల్లు తీసుకువచ్చి దక్షిణాదికి అన్యాయం చేయాలని చూశారు. ప్రధాని మోదీ.. ఉత్తర, దక్షిణ భారత్ మధ్య అంతరాలు సృష్టించే విధానాన్ని విరమించుకోవాలి" "మహిళా రిజర్వేషన్ల బిల్లుపై మాకు చిత్తశుద్ధి ఉంది. 2023 నాటి మహిళా బిల్లును పార్లమెంట్‌లో పెట్టాలి. ఆ బిల్లు పెడితే మద్దతు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నాం. ఇందులోనూ ఎస్సీ, ఎస్టీ ఓబీసీ రిజర్వేషన్లు అమలు చేయాలి. మహిళా రిజర్వేషన్ల బిల్లు విషయంలో రాజకీయం చేయాల్సిన అవసరం లేదు" అని సీఎం రేవంత్ అన్నారు.

## తెలంగాణలో జడ్పీటీసీ, ఎంపీటీసీ
## ఎన్నికలకు ఈసీ కసరత్తు..

మొదటి పేజి తరువాయి




ఇందులో భాగంగా ఓటర్ల జాబితా తయారీకి కీలక ఆదేశాలు జారీ చేసింది. పరిస్థితులు అనుకూలిస్తే మే నెలలోనే జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల పోలింగ్ జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ మేరకు హైదరాబాద్, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలు మినహా మిగిలిన అన్ని జిల్లాల కలెక్టర్లకు ఎన్నికల నిర్వహణపై ఎస్ఈసీ దిశానిర్దేశం చేసింది. కేంద్ర ఎన్నికల సంఘం 2025 జులై 10 నుంచి 2026 ఫిబ్రవరి 5 వరకు సవరించిన ఓటర్ల జాబితా ఆధారంగా ఈ ప్రక్రియను చేపట్టనున్నారు. నియోజకవర్గాల వారీగా అదనపు ఓటర్లను గుర్తించి, వారిని సంబంధిత గ్రామ పంచాయతీలు, పోలింగ్ కేంద్రాలకు అనుగుణంగా వర్గీకరించాలని అధికారులను ఆదేశించారు. ఈ డేటాలో ఏవైనా లోపాలుంటే ఈ నెల 23వ తేదీలోగా నివేదించాలని, ఆ తర్వాత ముసాయిదా జాబితా విడుదల చేసి అభ్యంతరాలను స్వీకరిస్తామని ఎస్ఈసీ స్పష్టం చేసింది. అభ్యంతరాల స్వీకరణ అనంతరం తుది ఓటర్ల జాబితాను ప్రకటించనున్నారు. గతంలో 2019 మే నెలలో ఈ ఎన్నికలు మూడు దశల్లో జరిగాయి. ప్రజాప్రతినిధుల పదవీకాలం గతేడాది జూన్‌తో ముగియడంతో ప్రభుత్వం ప్రత్యేకాధికారులను నియమించింది. వాస్తవానికి గతేడాది సెప్టెంబరులోనే ఎన్నికల ప్రక్రియ ప్రారంభం కావాల్సి ఉన్నా, బీసీ రిజర్వేషన్లపై హైకోర్టులో నెలకొన్న న్యాయపరమైన చిక్కులతో నిలిచిపోయింది. ఇటీవల హైకోర్టు అనుమతి ఇవ్వడంతో రిజర్వేషన్ల ఖరారు పూర్తి చేసి, ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తోంది. అయితే, రాష్ట్రంలో పెరిగిన పట్టణీకరణ కారణంగా గతంతో పోలిస్తే స్థానాల సంఖ్యలో మార్పులు చోటుచేసుకున్నాయి. పలు గ్రామ పంచాయతీలు సమీప పురపాలికల్లో విలీనం కావడంతో ఈసారి 44 ఎంపీటీసీ, 4 జడ్పీటీసీ స్థానాలు తగ్గాయి. ప్రస్తుతం రాష్ట్రంలో 566 జడ్పీటీసీ, 5,773 ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయని పంచాయతీరాజ్ శాఖ నివేదిక వెల్లడించింది. ఈ ఎన్నికలు రాష్ట్రంలోని ప్రధాన రాజకీయ పార్టీలకు అత్యంత ప్రతిష్ఠాత్మకంగా మారాయి. ఇటీవల జరిగిన సర్పంచ్, మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించిన అధికార కాంగ్రెస్ పార్టీ.. ఇదే ఊపును కొనసాగించాలని భావిస్తోంది. మరోవైపు తమ బలాన్ని నిరూపించుకోవాలని బీఆర్ఎస్, బీజేపీలు సైతం వ్యూహాలకు పదును పెడుతున్నాయి. ఓటర్ల జాబితా ఖరారైన వెంటనే బ్యాలెట్ బాక్సుల తయారీ, పోలింగ్ కేంద్రాల ఏర్పాటు వంటి పనులు ప్రారంభం కానున్నాయి.

## ఎన్డీయేకు చీకటి రోజు.. వారికి తొలి ఓటమి

మొదటి పేజి తరువాయి

ఇది డీలిమిటేషన్, మహిళల హక్కుల కోసం తీసుకొచ్చిన బిల్లు కాదన్నారు. విపక్షాలన్నీ ఏకతాటి పైకి వచ్చి ప్రభుత్వాన్ని ఓడించాయని తెలిపారు. ఇది ప్రజాస్వామ్యానికి అతిపెద్ద విజయమని పేర్కొన్నారు. ఎన్డీయేకు ఇది చీకటి రోజు అని, వారు తీసుకొచ్చిన బిల్లు తొలిసారిగా లోక్‌సభలో ఓడిపోయిందని విమర్శించారు. లోక్‌సభలో ప్రవేశపెట్టిన బిల్లుల విషయంలో ఫలితంతో సంబంధం లేకుండా తమకే ఘనత దక్కేలా అధికారపక్షం ఎత్తుగడ వేసిందని దుయ్యబట్టారు. "బిల్లు ఆమోదం పొందినా.. పొందకపోయినా అది తమకు విజయమేనని వారు విశ్వసించారు. మహిళల హక్కుల కోసం పోరాడేది తామేనని నమ్మించాలనుకున్నారు. కానీ అది అంత సులభం కాదు" అని ప్రియాంక అన్నారు. డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్ బిల్లుతో ముడిపెట్టడాన్ని ఆమె ప్రశ్నించారు. పార్లమెంట్, రాష్ట్ర శాసనసభల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించడం పేరిట వ్యవస్థలపై ఏమాత్రం గౌరవం లేకుండా అధికారపక్షం వ్యవహరించిన తీరును ప్రతిపక్షాలు అడ్డుకున్నాయన్నారు. "ఇది ప్రభుత్వానికి ఎదురుదెబ్బ. ఆ కూటమి కుదుపునకు లోనయింది" అని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా కేంద్రానికి సవాలు విసిరారు. "2023లో ఇప్పటికే ఆమోదం పొందిన మహిళా రిజర్వేషన్ల బిల్లును తీసుకురండి. అందుకోసం సోమవారం పార్లమెంట్ సమావేశాలు నిర్వహించండి. దానికి మా పూర్తి మద్దతు తప్పకుండా ఉంటుంది. అప్పుడు తెలుస్తుంది.. మహిళా వ్యతిరేకులు ఎవరో" అని ప్రియాంక పేర్కొన్నారు.

## బుధవారమే డెడ్‌లైన్.. ఒప్పందం
## కుదరకుంటే మళ్లీ బాంబుల

మొదటి పేజి తరువాయి

హమాస్, హిజ్బుల్లా వంటి సంస్థలకు నిధులు ఆపడానికి, అణు కార్యక్రమాన్ని నిరవధికంగా నిలిపివేయడానికి ఇరాన్ అంగీకరించిందని ట్రంప్ తెలిపారు. ఇరాన్‌లోని శుద్ధిచేసిన యురేనియం నిల్వలను కూడా అమెరికాకు తరలించడానికి ఒప్పుకుందని ఆయన ప్రకటించారు. ఒప్పందం పూర్తయ్యే వరకు ఇరాన్‌పై నావికాదళ దిగ్బంధనం కొనసాగుతుందని ట్రంప్ తన ట్రూత్ సోషల్ ఖాతాలో పోస్ట్ చేశారు. ట్రంప్ వ్యాఖ్యలపై ఇరాన్ ఘాటుగా స్పందించింది. అమెరికా అధ్యక్షుడు చెప్పిన ఏడు విషయాలూ అబద్ధాలేనని ఇరాన్ ప్రధాన రాయబారి మొహమ్మద్ ఘాలిబాఫ్ పేర్కొన్నారు. "శుద్ధిచేసిన యురేనియం మాకు ఇరాన్ గడ్డతో సమానం. దాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ అమెరికాకు తరలించే ప్రసక్తే లేదు" అని ఇరాన్ విదేశాంగ శాఖ ప్రతినిధి స్పష్టం చేశారు. ప్రస్తుతం అమల్లో ఉన్న తాత్కాలిక కాల్పుల విరమణ మంగళవారంతో ముగియనుండగా, ట్రంప్ విధించిన బుధవారం గడువుతో ఇరు దేశాల మధ్య తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. తదుపరి చర్చలు పాకిస్థాన్‌లోని ఇస్లామాబాద్‌లో జరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

## "మన భూమి, మన పంట,
## మన వంటకు చేయూత ఇవ్వండి

అమరావతి: "మన భూమి, మన పంట, మన వంటకు చేయూత ఇవ్వండి. రైతు సొసైటీలకు జాతీయ రహదారుల వెంట ఐదెకరాలు లీజుపై కేటాయించండి. అక్కడ 'తెలుగుదనం' పేరుతో 600 రకాల ఆంధ్ర వంటకాలను పరిచయం చేస్తాం. అమ్మమ్మ, నానమ్మల చేతివంట రుచి చూపిస్తాం' అని సేవ్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు విజయ్‌రామ్ పేర్కొన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో రైతుబజార్, శిల్పారామాల ఏర్పాటుతో మన వ్యవసాయం, మన సంస్కృతికి చంద్రబాబు ఎంతో చేయూత అందించారని, అదే తరహాలో 'తెలుగుదనం' వేదికల ఏర్పాటుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. సుభాష్ పాలేకర్ వ్యవసాయ విధానాల్ని అందిపుచ్చుకోవాలని తొలిసారి సూచించింది చంద్రబాబే అని పేర్కొన్నారు. చిత్తూరుకు చెందిన ప్రవాసాంధ్రురాలు ఝాన్సీలక్ష్మీబాయి, విజయ్‌రామ్ గురువారం సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి తమ ప్రతిపాదనలు వివరించారు. తెలుగుదనం వేదికలతో ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల విక్రయానికి అవకాశం కల్పిస్తే రైతులకు మేలు జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా మచిలీపట్నం సమీపంలోని తరకటూరు వ్యవసాయ క్షేత్రంలో పండించిన 35 రకాల ఉత్పత్తుల్ని చంద్రబాబుకు అందజేశారు. ఈ క్షేత్రాన్ని సందర్శిస్తానని సీఎం హామీ ఇచ్చారని విజయ్‌రామ్ తెలిపారు.

విశాఖలో మన వంటకు విశేష ఆదరణ

"విశాఖపట్నంలో రెండేళ్లపాటు 'భోజన పండగ' నిర్వహించి వివిధ రకాల వంటకాలను పరిచయం చేశాం. దీనికి విశేష స్పందన వచ్చింది. ఏప్రిల్ 1 నుంచి 5 వరకు 'సబల' పేరుతో నిర్వహించిన కార్యక్రమానికి 50వేల మంది వచ్చారు. మన వంటల్ని ప్రజలు కోరుకుంటున్నారనేందుకు ఇదే నిదర్శనం" అని విజయ్‌రామ్ తెలిపారు. 'తెలుగుదనం' వేదికల ప్రణాళికలను వివరిస్తూ.. తెలుగువారికే ప్రత్యేకమైన సుమారు 600 వంటకాల తయారీని ఆ వేదికలపై నేర్పిస్తామన్నారు. 'ఏ కాలంలో ఏం తినాలో తెలియజేస్తాం. మిఠాయిలు, పచ్చళ్లు, ఎద్దు గానుగ నూనెల తయారీ, మట్టి బొమ్మలు, కుండలు చేయడం, బుట్టలు, తాటి మంచాల అల్లికపై శిక్షణ ఇస్తాం. జానపదాలు, తెలుగు పద్యాలు, మహనీయుల వీరగాథలు తెలుసుకునేలా వేదికలు తీర్చిదిద్దుతాం. గో ఆధారిత వ్యవసాయంపై నిరంతర శిక్షణ, వాన నీటి సంరక్షణ, దేశీయ విత్తన నిధి, దేశవాళీ ఆవుల పెంపకం, పాడి పరిశ్రమ నమూనాల్ని తెలియజేస్తాం' అని తెలిపారు.

ముఖ్య కార్యక్రమాలన్నీ అక్కడే

'జిల్లా పరిధిలో నిర్వహించే ముఖ్య కార్యక్రమాల్ని ఆ వేదికలపైనే చేసుకునేలా ఏర్పాట్లు చేస్తాం. పెళ్లి చూపులు, పర్యావరణహిత వివాహాలు, సీమంతాలు, ఉయ్యాల పండగలు, పుట్టినరోజు వేడుకలు, పదవీ విరమణ వేడుకలూ చేసుకోవచ్చు. ప్రతి జిల్లాలో వేదికను ఐఏఎస్ అధికారి పర్యవేక్షించేలా చూడాలి' అని విజయ్‌రామ్ వివరించారు.

## భారతదేశ చరిత్రలో మరపురాని దినం

హైదరాబాద్: లోక్‌సభలో రాజ్యాంగ సవరణ నల్ల బిల్లును ఓడించడానికి రాహుల్‌గాంధీ, మల్లికార్జున ఖర్గే నాయకత్వంలో ప్రతిపక్ష నాయకులంతా ఏకమై జాతీయ విపత్తును నివారించిన ఈ రోజు(శుక్రవారం).. భారతదేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయే మరపురాని దినమని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. పార్లమెంటులో ఏకమైన ప్రజాస్వామ్య శక్తులకు, వివిధ పార్టీల నాయకులకు ఎక్స్‌లో ధన్యవాదాలు తెలిపారు. స్టాలిన్, మమతాబెనర్జీ, అఖిలేష్‌యాదవ్, శరద్‌పవార్, ఉద్ధవ్‌ఠాక్రే, లాలూప్రసాద్‌యాదవ్, హేమంత్‌సోరెన్, ఫరూఖ్‌అబ్దుల్లా, నవీన్‌పట్నాయక్, అరవింద్ కేజ్రీవాల్, కమ్యూనిస్టు పార్టీల నాయకులు ఈ పోరాటంలో ఐకమత్యంతో, సాహసంతో నిలిచారని ఆయన వివరించారు.

దక్షిణాదికి నష్టమని గొంతెత్తి...

నియోజకవర్గాల పునర్విభజన బిల్లులో చేసిన ప్రతిపాదనలు ఆమోదయోగ్యం కాదని ఆది నుంచి భాజపా వైఖరిని రేవంత్‌రెడ్డి తప్పుపట్టిన సంగతి తెలిసిందే. లోక్‌సభ సీట్లను పెంచే పద్ధతి దక్షిణాది రాష్ట్రాలకు నష్టం చేస్తుందని, దీనికి వ్యతిరేకంగా నిలబడాలని తమిళనాడు, కర్ణాటక, ఏపీ ముఖ్యమంత్రులు ఎం.కె. స్టాలిన్, సిద్ధరామయ్య, చంద్రబాబుకు ముందే ఆయన లేఖలు రాశారు. మహిళో రిజర్వేషన్లు, డీలిమిటేషన్, లోక్‌సభ సీట్ల పెంపు అనే మూడు వేర్వేరు అంశాలను కలిపి ప్రజల్లో గందరగోళం సృష్టిస్తున్నారని ఆ లేఖలలో వివరించారు. దేశ అభివృద్ధిలో భాగస్వామ్యం పంచుకునే రాష్ట్రాలు నష్టపోతూ, జనాభా ఎక్కువగా ఉన్న రాష్ట్రాలు లాభపడే పరిస్థితి వస్తుందని సీఎం చేసిన వాదన జాతీయ స్థాయిలో చర్చనీయాంశమైంది. అన్ని రాష్ట్రాలకు న్యాయం జరిగేలా హైబ్రిడ్ మోడల్‌ను పరిశీలించాలని, ఈ అంశంపై రాష్ట్రాలు ఐక్యంగా ముందుకు రావాలని కోరారు.

అప్పుడే ప్రధాని మోదీకీ లేఖ...

నియోజకవర్గాల పెంపు విషయంలో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగకుండా జాతీయ స్థాయిలో విస్తృత చర్చలు జరపాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి కూడా రేవంత్‌రెడ్డి ముందే లేఖ రాశారు. అన్ని రాజకీయ పార్టీలతో అఖిల పక్ష సమావేశం ఏర్పాటు చేయాలని అందులో కోరారు. అన్ని రాష్ట్రాలు, రాజకీయ పార్టీల అభిప్రాయాలు, ఏకాభిప్రాయ సాధన ద్వారానే ఇలాంటి కీలక నిర్ణయాలు తీసుకోవాలని ప్రధానికి విజ్ఞప్తి చేశారు. దేశ ప్రజాస్వామ్య భవిష్యత్తుపై ప్రభావం కలిగించే అంశమైనందున బాధ్యతతో అత్యవసరంగా ఈ లేఖ రాసినట్లు అప్పుడే తెలిపారు.

మహిళా రిజర్వేషన్లు ప్రజాస్వామ్యానికి నైతిక అవసరం

మహిళా రిజర్వేషన్ బిల్లుకు కాంగ్రెస్ పార్టీ పూర్తిగా మద్దతు ఇస్తుందని బిల్లులను ప్రవేశపెట్టడానికి ముందే సీఎం రేవంత్ తెలిపారు. ప్రస్తుతం ఉన్న 543 లోక్‌సభ సీట్లలో, అసెంబ్లీల్లో 33 శాతం మహిళా రిజర్వేషన్‌ను వెంటనే అమలు చేయాలని కోరారు. మహిళల రాజకీయ సాధికారత కేవలం చట్టపరమైన మార్పు మాత్రమే కాదని, అది ప్రజాస్వామ్యానికి ఒక నైతిక అవసరమని చెప్పారు. జనాభా లేదా ప్రోరేటా పద్ధతిలో లోక్‌సభ సీట్ల పెంపు ప్రతిపాదనను దక్షిణాది రాష్ట్రాలు అంగీకరించబోవని ఆయన స్పష్టం చేశారు.

అభివృద్ధిలో పాలుపంచుకున్న రాష్ట్రాలకు శిక్ష కాకూడదని...

1970ల నుంచి రాష్ట్రాల వారీగా జనాభా నియంత్రణ అమలు జరిగిన తీరు భిన్నంగా ఉందని, రాష్ట్రాలకు ఆర్థిక సహకారం, సామాజిక, మానవ అభివృద్ధి అంశాలను పరిగణనలోకి తీసుకోకుండా ప్రోరేటా పద్ధతిలో సీట్లు పెంచితే దేశ సమాఖ్య వ్యవస్థలో సమతౌల్యం దెబ్బతింటుందని సీఎం రేవంత్ వాదించారు. తెలంగాణతో పాటు తమిళనాడు, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, పుదుచ్చేరి, కేరళ రాష్ట్రాలు దశాబ్దాలుగా జనాభా స్థిరీకరణ, ఆరోగ్యం, మానవ అభివృద్ధి రంగాల్లో కృషి చేశాయని.. కానీ బిహార్, ఉత్తర్‌ప్రదేశ్ వంటి రాష్ట్రాలు ఎక్కువ నిధులు పొందుతుంటే, తెలంగాణకు తక్కువ నిధులు వస్తున్నాయని, ఇది దక్షిణాది-ఉత్తరాది అసమానతకు సంకేతమని వివరించారు. నిధుల వివక్షకు అదనంగా ఇప్పుడు సీట్ల పెంపు కారణంగా రాజకీయంగా అన్యాయం జరుగుతుందని బిల్లులను వ్యతిరేకిస్తున్నట్లు ఆయన అప్పుడే తెలిపారు. దక్షిణాది రాష్ట్రాలు దేశ ఆర్థిక వ్యవస్థకు గణనీయంగా సహకరించినప్పటికీ, పార్లమెంట్‌లో వారి ప్రాధాన్యం తగ్గిపోతుందని, జనాభా పెరుగుదల ఎక్కువగా ఉన్న ఉత్తరాది, మధ్య ప్రాంత రాష్ట్రాలు లాభపడతాయని తెలిపారు. అభివృద్ధిలో పాలుపంచుకున్న రాష్ట్రాలకు శిక్ష పడుతుందని, జనాభా పెరిగిన రాష్ట్రాలకు ప్రోత్సాహకంగా ఉంటుందని ఇది అంకెల విషయం కాదని, దేశ సమగ్రత, సమానత్వం, న్యాయానికి సంబంధించిన ప్రాథమిక అంశమని ఆయన నొక్కిచెప్పారు.

## 'ఇంతకు తెగిస్తారా?'.. నిర్మలపై మమత ఫైర్

కోల్‌కతా: పశ్చిమ బెంగాల్ ఎన్నికల సంగ్రామం అనూహ్య మలుపులు తిరుగుతూ మరింత వేడెక్కింది. ఓటర్లను తమవైపు తిప్పుకునేందుకు రాజకీయ పార్టీలు వేస్తున్న ఎత్తుగడలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. సాక్షాత్తూ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఎన్నికల ప్రవర్తనా నియమావళిని (ఎంసీసీ) ఉల్లంఘించి, మహిళల బ్యాంకు ఖాతాల్లో నేరుగా నగదు జమ చేసేలా వ్యవహరిస్తున్నారని తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ సంచలన ఆరోపణలు చేశారు. ఈ వ్యవహారంపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని కేంద్ర ఎన్నికల సంఘాన్ని (ఈసీఐ)డిమాండ్ చేయడం ఆసక్తికరంగా మారింది.

తాజాగా బీజేపీ నేతలు పంపిణీ చేసిన 'మాతృశక్తి గ్యారెంటీ కార్డుల' చుట్టూనే ఇప్పుడు కొత్త రాజకీయ వివాదం నడుస్తోంది. ఈ కార్డుల ద్వారా మహిళా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో నేరుగా రూ.3,000 జమ చేస్తామని బీజేపీ పరోక్షంగా హామీ ఇస్తోంది. ఎన్నికల సమయంలో ఇలాంటి ఆర్థిక ప్రయోజనాలను ప్రకటించడాన్ని మమతా బెనర్జీ తప్పుబట్టారు. ఇది ప్రజాస్వామ్య నిబంధనలను అపహాస్యం చేస్తూ, ఓటర్లకు బహిరంగంగా లంచం ఇవ్వడమేనని ఆమె మండిపడ్డారు. పోలింగ్‌కు ముందే ఆదరాబాదరాగా కొత్త ఖాతాలు ఎందుకు తెరుస్తున్నారని, ఇదంతా మహిళా ఓటర్లను ప్రలోభపెట్టే ఓటు బ్యాంకు జిమ్మిక్కు మాత్రమేనని ఆమె ఆరోపించారు.


ఈసీ నిష్పాక్షికతపై దీదీ ప్రశ్నల వర్షం

ఈ వ్యవహారంలో కేంద్ర ఎన్నికల సంఘం వ్యవహరిస్తున్న తీరును కూడా ముఖ్యమంత్రి తప్పుబట్టారు. ఈసీ కేవలం ప్రతిపక్షాలపై మాత్రమే ఉక్కుపాదం మోపుతోందని, అధికార బీజేపీ నేతలు నిబంధనలు ఉల్లంఘిస్తే ఎందుకు చూసీచూడనట్లు వ్యవహరిస్తోందని ఆమె ప్రశ్నించారు. అందరికీ చట్టం సమానమే అయినప్పుడు, బీజేపీ నేతలపై వచ్చిన ఫిర్యాదులను ఎందుకు పట్టించుకోవడం లేదని నిలదీశారు. ప్రధాని పదవిపై తనకు అపార గౌరవం ఉందని, అయితే ప్రజలను ఇలా బహిరంగంగా తప్పుదోవ పట్టిస్తుంటే తాను మౌనంగా ప్రేక్షకపాత్ర పోషించలేనని మమత అన్నారు. ఆర్థిక మంత్రిపై వెంటనే విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు.

ఉత్కంఠ రేపుతోన్న బెంగాల్ పోరు

రాష్ట్ర ముఖ్యమంత్రి స్వయంగా ఒక కేంద్ర మంత్రిపై ఆరోపణలు చేయడంతో ఈ వివాదం జాతీయ స్థాయిలో తీవ్ర చర్చనీయాంశమైంది. అయితే తమవి కేవలం మహిళా సాధికారతకు సంబంధించిన పరిపాలనా పరమైన హామీలే తప్ప, ఎలాంటి ఎన్నికల ప్రలోభాలు కావని బీజేపీ వర్గాలు చెబుతున్నాయి. బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో ఈ సరికొత్త వివాదం ఓటర్ల మనోభావాలను ఏ విధంగా ప్రభావితం చేస్తుందనేది ఆసక్తికరంగా మారింది. ఈ రాజకీయ పోరులో అందరి దృష్టి ఎన్నికల సంఘం తీసుకునే నిర్ణయం మీదే నిలిచింది.

## రూ.16 కోట్ల ఇంజెక్షన్ తో పునర్జన్మ...
## చిన్నారి పునర్విక ప్రాణాలు కాపాడిన మంత్రి నారా లోకేష్



అరుదైన స్పైనల్ మస్క్యులర్ అట్రోఫీ (SMA టైప్-1) వ్యాధితో ప్రాణాలతో పోరాడుతున్న ఏడాది చిన్నారి పునర్వికకు మంత్రి నారా లోకేష్ రూపంలో అందిన ఆపన్నహస్తం, పునర్జన్మను ప్రసాదించింది. మాటలతో చెప్పలేని ఆవేదన నుంచి ఆనందభాష్పాలు రాల్చే క్షణాలకు ఈ కథ నిలువుటద్దం. అన్నగా అండగా నిలుస్తానని ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ, రూ.16 కోట్ల విలువైన జీవన సంజీవనిని అందించి, ఆ చిట్టి చెల్లెలి చిరునవ్వును కాపాడారు లోకేష్. హైదరాబాద్‌లోని రెయిన్‌బో ఆసుపత్రిలో మంత్రి లోకేష్ సమక్షంలోనే వైద్యులు శనివారం ఉదయం ఆ ఇంజెక్షన్ ను పునర్వికకు అందించారు. ఈ ఘట్టంతో కొన్ని నెలలుగా సాగిన "సేవ్ పునర్విక" ఉద్యమం విజయవంతంగా ఫలించింది. కర్నూలు జిల్లా వెల్దుర్తికి చెందిన జంపాల మంగళ సురేష్ కుమార్, పుష్పావతి దంపతుల కుమార్తె పునర్విక. క్షవరం వృత్తి చేసుకుని జీవనం సాగించే సురేష్ కుమార్ కుటుంబానికి, తమ కుమార్తెకు ప్రాణాంతక వ్యాధి సోకిందని తెలియడంతో మిన్ను విరిగి మీద పడ్డట్టయింది. పుట్టిన ఆరు నెలలైనా చిన్నారిలో కదలికలు లేకపోవడంతో ఆందోళన చెందిన తల్లిదండ్రులు, హైదరాబాద్ రెయిన్‌బో ఆసుపత్రిని ఆశ్రయించారు. అక్కడ వైద్యులు పునర్వికకు స్పైనల్ మస్క్యులర్ అట్రోఫీ సోకినట్టు నిర్ధారించారు. ఈ వ్యాధికి అమెరికా నుంచి తెప్పించే రూ.16 కోట్ల విలువైన ఇంజెక్షన్ ఒక్కటే మార్గమని తేల్చిచెప్పారు. దీంతో కన్నీరుమున్నీరైన ఆ తల్లిదండ్రులు, తమ కుమార్తెను కాపాడుకోవడానికి దాతల సహాయం కోరుతూ ఈ ఏడాది జనవరిలో సోషల్ మీడియా వేదికగా అభ్యర్థించారు. "సేవ్ పునర్విక" పేరుతో సాగిన ఈ ప్రచారానికి లక్షలాది హృదయాలు స్పందించాయి. ఫిబ్రవరి నాటికి సుమారు రూ.10 కోట్ల విరాళాలు సమకూరాయి. అయినా, ఇంకా భారీ మొత్తంలో డబ్బు అవసరం కావడంతో, తల్లిదండ్రులు ఎక్స్ ద్వారా మంత్రి నారా లోకేష్‌ను సాయం కోరారు. వారి విజ్ఞప్తికి తక్షణమే స్పందించిన మంత్రి లోకేష్, చిన్నారి బాధ్యతను తాను తీసుకుంటానని, చికిత్సకు అవసరమైన పూర్తి సాయం అందిస్తానని భరోసా ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం, కేవలం ఆర్థిక సహాయం ప్రకటించడమే కాకుండా, చికిత్స ప్రక్రియను మొదటి నుంచి చివరి వరకు అన్నీతానై పర్యవేక్షించారు. రూ.16 కోట్ల ఇంజెక్షన్‌ను అమెరికా నుంచి హైదరాబాద్‌కు వేగంగా రప్పించేందుకు తన సిబ్బంది ద్వారా నిరంతరం సమన్వయం చేశారు. ఔషధ తయారీ సంస్థ నోవార్టిస్, రెయిన్‌బో ఆసుపత్రి యాజమాన్యం, వైద్యులతో మాట్లాడి ప్రక్రియను వేగవంతం చేశారు. ప్రభుత్వ ధృవపత్రాలు, చెల్లింపులు, రవాణా వంటి అన్ని అడ్డంకులను తొలగించి, ఇంజెక్షన్ సకాలంలో అందేలా చూశారు. చిన్నారికి ఇంజెక్షన్ ఇస్తున్న సమయంలో ఆసుపత్రిలోనే ఉన్న లోకేష్, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఏడుస్తున్న పునర్వికను ఎత్తుకుని లాలించారు. అనంతరం వైద్యులతో మాట్లాడి చికిత్స వివరాలు తెలుసుకున్నారు. తమ కుమార్తెకు జన్మనిచ్చింది తామైతే, పునర్జన్మ ప్రసాదించింది మంత్రి లోకేష్, దాతలని పునర్విక తల్లిదండ్రులు భావోద్వేగంతో కృతజ్ఞతలు తెలిపారు. లోకేష్ చేసిన సహాయాన్ని జీవితాంతం మరువలేమని, భవిష్యత్తులోనూ అండగా ఉంటానని ఆయన భరోసా ఇచ్చారని సంతోషం వ్యక్తం చేశారు. వైద్యులు, దాతలు, ప్రార్థించిన ప్రతి ఒక్కరికీ వారు శిరస్సు వంచి నమస్కారాలు తెలియజేశారు.

# మరణించి వెలుగునిచ్చిన పున్నమ్మ..



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .ఏప్రిల్ 18 . (లోకల్ గైడ్)దామరచర్ల మండలం కొండ్రపోల్ గ్రామానికి చెందిన ఎర్రబెల్లి పున్నమ్మ అనారోగ్య కారణంగా మరణించడంతో విషాదకరమైన సందర్భంలోను విశాలమైన హృదయాన్ని చాటుకున్నారు కుటుంబసభ్యులు. తమ అమ్మ కంటి చూపు సజీవంగా ఉండాలని.. చూపు లేక ఎంతోమంది ఇబ్బందిపడుతున్న వారిలో ఒక్కరికైనా వెలుగుని ఇవ్వాలనే ఉద్దేశంతో ఉన్నతంగా ఆలోచించి తమ అమ్మ నేత్రాలు మట్టిలో కలవకుండా వెలుగును ప్రసాదించాలనే ఆలోచనను అందరూ హర్షిస్తున్నారు.

# విద్యానగర్ బస్తి హిందూ సమ్మేళనం బ్రోచర్ ఆవిష్కరణ.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .ఏప్రిల్ 18. (లోకల్ గైడ్) ఆర్ఎస్ఎస్ స్థాపించి 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా హిందూ ధర్మాన్ని హిందువుల ఐక్యతను చాటి చెప్పేందుకు హిందువుల భాగస్వామాన్ని కోరుకుంటూ వాడ వాడలా హిందూ సమ్మేళనం నిర్వహిస్తున్నారు.అందులో భాగంగానే ఈ నెల 23న విద్యానగర్ బస్తీ హిందూ సమ్మేళనాన్ని ఆర్య సమాజ్ పక్కన ఉన్నఅక్షర గ్రూప్ ఆఫ్ స్కూల్ లో నిర్వహించే హిందూ సమ్మేళనం సంబంధించిన బ్రోచర్ను శుక్రవారం స్థానిక రామాలయంలో సమ్మేళనం కమిటీ సభ్యులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు కమిటీ సభ్యులు మాట్లాడుతూ, ఈ సమ్మేళనంలో విద్యానగర్ బోయవాడ ఆర్టీసీ కాలనీ సతీష్ నగర్ నేతాజీ నగర్ ఆండాల్ విధి శ్రీనివాస్ నగర్ కాలనీ పద్మావతి కాలనీ చెందిన హిందూ సోదరులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. భారతదేశానికి ఆత్మ ప్రాణం హిందూ ధర్మం అని హిందూ సంస్కృతి సంప్రదాయాలను పరిరక్షించడం దేశాన్ని ప్రతిష్ట పరచడమే హిందూ సమ్మేళనం ముఖ్య ఉద్దేశం అన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు నేతి రఘుపతి, నన్నూరి రామిరెడ్డి ప్రదీప్, మురారి శెట్టి శంకర్ నందిని,గోపికృష్ణ, మాధవి, శ్రీలత,హేమ, సౌమ్య,లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం నగరంలోని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు క్యాంప్ కార్యాలయంలో కళ్యాణలక్ష్మిషాదీ ముబారక్ పథకం చెక్కుల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది.



ఖమ్మం :లోకల్ గైడ్ :ఖమ్మం నగర లో మేయర్ పునుకొల్లు నీరజ 17, 30, 31, 32, 33, 34, 47 డివిజన్‌లకు చెందిన లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద కుటుంబాల ఆడపిల్లల వివాహాలకు ఆర్థిక భరోసాగా కళ్యాణలక్ష్మి పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తోందని తెలిపారు. అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు డోన్ వన్ సరస్వతి, తోట ఉమారాణి, రుద్రగాని శ్రీదేవి, దుద్దుకూరి వెంకటేశ్వరరావు,ఎంఆర్వో కార్యాలయ అధికారులు లావన్ కుమార్, జమాల్, హైమత్ తదితరులు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ డివిజన్ల నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.

# సత్తుపల్లి పట్టణంపెనుబల్లి మండలం, అడివి మల్లెల గ్రామం లో .

రాగమయి దయానంద్ పర్యటన




సత్తుపల్లి :లోకల్ గైడ్ :పట్టణం లో సత్తుపల్లి పురపాలక సంఘం ఆధ్వర్యంలో సత్తుపల్లి పాత సెంటర్ లో బస్ స్టాండ్ రింగ్ సెంటర్ వద్ద మరియు సత్తుపల్లి ప్రభుత్వ ఆసుపత్రి ముందు " చలివేంద్రం " ను ప్రారంభించిన ...సత్తుపల్లి నియోజకవర్గం శ్రీమతి డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ .. పెనుబల్లి మండలం, అడివి మల్లెల గ్రామం లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి ద్వారా " మధర్ యూనిట్ ద్వారా మహిళలకు " పెరటి కోళ్లు " పంపిణీ చేసిన, రాగమయి దయానంద్ 3 లక్షలు రూపాయలు యూనిట్ కాస్ట్ తో పెరటి కోళ్లు పొందిన డ్వాక్రా గ్రూపులకు శుభాకాంక్షలు తెలియజేసారు... ముఖ్య మంత్రి శ్రీ రేవంత్ రెడ్డి మహిళలను కోటీశ్వరాలను చెయ్యటం కోసం ఇందిరా మహిళా శక్తి ద్వారా డ్వాక్రా మహిళలకు అన్నా ల తోడు గా ఉంటున్నందుకు మన అందరి తరుపున ధన్యవాదములు తెలియజేసిన. రాగమయి దయానంద్ ఈ కార్యక్రమం లో సత్తుపల్లి మున్సిపల్ కమీషనర్ నరసింహ, సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ రిహన బేగం కమల్ పాషా, వైస్ చైర్మన్ బొంతు సుమలత, సత్తుపల్లి చైర్మన్ దోమ ఆనంద్, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, సీనియర్ నాయకులు చల్లగుళ్ల నరసింహ రావు,కౌన్సిలర్స్ ప్రభాకర్ రెడ్డి, గ్రాండ్ మౌలాలి, హకీమ్, దేవి శ్రీను,జగన్నాధం శ్రీను,విరివాడ అపర్ణ భూషణం,దూదిపాల రాంబాబు, కర్నాటి విజయ లక్ష్మి, నసీమ షరీఫ్,పర్స మానస రాము, సత్తుపల్లి పట్టణం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా, యూత్, నాయకులు, ప్రజలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.... మరియు పెనుబల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంది వెంకటేశ్వర రావు,పెనుబల్లి ఇ్రావీ, డీపీఎం, ప్రెసిడెంట్ లీలావతి, శేఖర్, కొల్లి రాజా, రమేష్ మరియు గ్రామస్తులు, డ్వాక్రా గ్రూప్ సభ్యులు, మహిళలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వంగూరి వాచకం -నవరత్నాలు



1. మానసిక బలం
మాంచి బలమిచ్చే టానిక్
బలహీనుడు సైతం
బాహుబలి అయ్యే టెక్నిక్.

2.రంగు చూస్తే
కంటికి ఇంపు
రంగు పడితే
కంటగింపు.

3.పాపాయి నవ్వితే
కన్నుల పండుగ
రూపాయి పెరిగితే
కడుపుకు పండుగ.

4.అహం ఆవేశాలతో
పెరుగునా పరువు ప్రతిష్ట
అలల ఎగిసిపోటుతో
మారునా సముద్రమట్టం.

5.చెలిమి
ఓ తరగని సిరి
తెలివి
ఓ అనంతగిరి.

6.పాత్రలే ఇష్టాయిష్టాల
మహత్తర మనో నిర్ణేతలు
అత్తగా ఉంటే కోడలు నచ్చదు
కోడలుగా ఉంటే అత్త మెచ్చదు.

7.ఇచ్ఛా ద్వేష చేష్టలే
మనిషి పాలిట శాపాలు
ద్వేష పూరిత భాషణాలే
శిశుపాలుని వధకు నెపాలు.

8.పేరు పెడితే వీరుడు
అయి తీరునా
పాత్ర మారితే పాయసం
రుచి మారునా.

9.చేసిన దోషము
చెరిపేయ తరమా
మంట ఆరినా
మసి అంటదా.

వంగూరి గంగిరెడ్డి
9652286270
షాద్ నగర్

# వేసవి ఏర్పాట్లు, మౌలిక సదుపాయాలు, ఆదాయ వృద్ధి, ప్రజా ఫిర్యాదుల పరిష్కారంపై కమిషనర్ సమీక్ష సమావేశం.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. ఏప్రిల్ 18 .(లోకల్ గైడ్)నల్గొండ మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఆధ్వర్యంలో అన్ని శాఖల అధికారులు, ఇంజినీరింగ్, రెవెన్యూ, శానిటేషన్ సిబ్బంది, వార్డు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించబడింది.పట్టణంలో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన, వేసవి నేపథ్యంలో తీసుకోవాల్సిన చర్యలు, ఆదాయ వృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారంపై కమిషనర్ పలు కీలక ఆదేశాలు జారీ చేశారు.కమిషనర్ మాట్లాడుతూ ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద ప్రజలకు ఉపశమనం కల్పించేందుకు షేడ్ నెట్ ఏర్పాటు చేయుటకు అనువైన ప్రదేశాలను గుర్తించి వెంటనే పనులు ప్రారంభించి సోమవారంలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. అదేవిధంగా పట్టణంలోని ప్రధాన ప్రదేశాల్లో సమ్మర్ వాటర్ పాయింట్లు (చలివేంద్రాలు) వెంటనే ఏర్పాటు చేసి శనివారం నుంచే ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు.పట్టణంలోని అన్ని శ్మశాన వాటికలలో పారిశుధ్యం, తాగునీరు, వీధి దీపాలు తదితర మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. అలాగే పట్టణంలోని ఓపెన్ జిమ్‌లను గుర్తించి మరమ్మతులు, ఆయిలింగ్, గ్రీసింగ్, బోల్ట్ ఫిట్టింగ్ తదితర పనులు చేపట్టి వారం రోజుల్లో ప్రజల వినియోగానికి సిద్ధం చేయాలని సూచించారు.రెవెన్యూ వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించిన కమిషనర్, ఆస్తిపన్నుపై 5 శాతం రిబేట్ పై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించి, ఈ అవకాశాన్ని వినియోగించుకునేలా వార్డు అధికారులు ప్రజలను ప్రోత్సహించాలని ఆదేశించారు. అలాగే అండర్ అసెస్‌మెంట్ మరియు అన్ అసెస్‌మెంట్ ఆస్తులను గుర్తించి సైట్ రివిజన్ నిర్వహించి పన్ను పరిధిలోకి తీసుకురావాలని, డోర్ నంబర్లు లేని ఇళ్లను గుర్తించి వెంటనే డోర్ నంబర్లు కేటాయించి పన్ను వసూళ్లు చేపట్టాలని సూచించారు. అదేవిధంగా ట్రేడ్ లైసెన్సులు, నీటి పన్ను వసూళ్లు, పెన్షన్ దరఖాస్తులు సహా సంబంధిత వార్డుకు సంబంధించిన అన్ని పనులు సమర్థవంతంగా నిర్వహించాలని, ప్రజా ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కమిషనర్ స్పష్టం చేశారు. నల్గొండ మునిసిపల్ కార్పొరేషన్ ఆదాయ వృద్ధికి అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి రెవెన్యూ పెంపు దిశగా కృషి చేయాలని, అదే సమయంలో ప్రజా సమస్యల పరిష్కారంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కమిషనర్ సూచించారు. అవసరమైన చోట శాఖల మధ్య సమన్వయం పెంచి పనులు వేగవంతం చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి. రాములు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు పి. అశోక్, కార్తీక్, అసిస్టెంట్ ఇంజనీర్లు దిలీప్, అసీం బాబా, ప్రవీణ్, శానిటరీ సూపర్వైజర్ జి. శ్రీనివాస్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ప్రదీప్ రెడ్డి, రెవెన్యూ అధికారి శివరాం రెడ్డి, టీఎంసీ శ్రీనివాస్, వార్డు అధికారులు పాల్గొన్నారు.

# ఆచార్య వినోబా భావే , వెదిరే రామ్ చంద్రారెడ్డి ల కాంస్య విగ్రహాల ఆవిష్కరణ.





నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. ఏప్రిల్ 18 (లోకల్ గైడ్)భూదానోద్యమం 75వ వజ్రోత్సవాల సందర్భంగా పోచంపల్లి పట్టణంలో ఆచార్య వినోబా భావే గారి శిష్యులు, బాయి సాబ్ వెదిరే రామచంద్రారెడ్డి గారి కాంస్య విగ్రహన్ని తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి , టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ , భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ లు ఆవిష్కరించారు.అనంతరం పోచంపల్లి పట్టణంలో ఆచార్య వినోద బవే ఆశ్రమాన్ని ప్రారంభోత్సవం చేశారు.

# కాంగ్రెస్ పార్టీ మహిళా రిజర్వేషన్లను అడ్డుకోవడం అత్యంత దూర్మార్గం

బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు......వెల్లడి



ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రతినిధి,ఏప్రిల్(లోకల్ గైడ్ న్యూస్):దేశ చరిత్రలో మహిళా సాధికారత కోసం కేంద్రం లోని నరేంద్ర మోదీ ప్రభుత్వం తీసుకువచ్చిన 131వ రాజ్యాంగ సవరణ బిల్లును లోక్‌సభలో కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకించడం ఆ పార్టీ మహిళా వ్యతిరేక ధోరణికి పరాకాష్ట అని అన్నారు. దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న మహిళా రిజర్వేషన్లకు మోక్షం లభిస్తున్న తరుణంలో, కేవలం రాజకీయ లబ్ధి కోసం కాంగ్రెస్ అడ్డుతగలడం దేశంలోని కోట్లాది మంది మహిళల ఆకాంక్షలను అవమానించడమేనని పేర్కొన్నారు. నియోజకవర్గాల పునర్విభజన ద్వారా చట్టసభలో మహిళల ప్రాతినిధ్యాన్ని పెంచే చారిత్రక అవకాశాన్ని కాంగ్రెస్ కాలరాసిందని తెలిపారు, బయట మహిళా హక్కుల గురించి మాట్లాడుతూ పార్లమెంటులో బిల్లును అడ్డుకోవడం వారి ద్వంద్వ నీతికి నిదర్శనమని ధ్వజమెత్తారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు దక్కకుండా చేస్తూ దేశ పరిపాలనలో వారి భాగస్వామ్యాన్ని అడ్డుకున్న కాంగ్రెస్ పార్టీకి రాబోయే రోజుల్లో మహిళా లోకం తగిన బుద్ధి చెబుతుందని డాక్టర్ కాళీ ప్రసాద్ రావు హెచ్చరించారు. ఎన్ని అడ్డంకులు ఎదురైనా కేంద్ర ప్రభుత్వం మహిళా పక్షపాతంగా తన పోరాటాన్ని కొనసాగిస్తూ, మహిళా రిజర్వేషన్ల సాధనే లక్ష్యంగా ముందుకు సాగుతామని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు.

# అర్హత కలిగిన ప్రతి విలేకరి దరఖాస్తును పరిశీలించి అక్రిడేషన్ కార్డు జారీ చేయాలి

ట్రైబల్ జర్నలిస్ట్స్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు..బాలాజీ నాయక్, భీముడు నాయక్



వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి,ఏప్రిల్(లోకల్ గైడ్ న్యూస్):అక్రిడేషన్‌కు దరఖాస్తు చేసుకున్న ప్రతి గిరిజన విలేకరికి కార్డు ఇవ్వాలి,ప్రెస్ అకాడమీ చైర్మన్ ను కలిసిన ట్రైబల్ జర్నలిస్ట్స్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు..బాలాజీ నాయక్, భీముడు నాయక్ గిరిజన విలేకరులకు ప్రత్యేక సదుపాయాలు ప్రభుత్వం నుండి కల్పించాలి.అక్రిడేషన్ కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి గిరిజన విలేకరికి గుర్తింపు కార్డు మంజూరు చేయాలని ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష,ప్రధాన కార్యదర్శి బాదావత్ బాలాజీ నాయక్ తేజావత్ భీముడు నాయక్ లు ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస రెడ్డిని కోరారు.రాష్ట్ర పత్రికా అకాడమీ చైర్మన్ ను కలిసిన సంఘం నాయకులు ఈ మేరకు వినతి పత్రం అందజేశారు. గిరిజన ప్రాంతాల నుంచి పనిచేస్తున్న విలేకరులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, వారికి అక్రిడేషన్ కార్డు లేకపోవడంతో వార్తా సేకరణలో, ప్రభుత్వ కార్యక్రమాల కవరేజీలో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.అర్హత కలిగిన ప్రతి గిరిజన విలేకరి దరఖాస్తును సానుకూలంగా పరిశీలించి వెంటనే అక్రిడేషన్ కార్డులు జారీ చేయాలని కోరారు. అదేవిధంగా గిరిజన విలేకరులకు ప్రభుత్వం నుంచి ప్రత్యేక సదుపాయాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు.గిరిజన ప్రాంతాల్లో మౌలిక వసతుల కొరత, రవాణా ఇబ్బందులు, సమాచార లోపం మధ్య విధులు నిర్వహిస్తున్న విలేకరులకు శిక్షణా కార్యక్రమాలు, ఆరోగ్య బీమా, గృహ వసతి, పరికరాల కొనుగోలుకు ఆర్థిక సాయం వంటి సదుపాయాలు కల్పించాలని కోరారు.వినతిపై పత్రికా అకాడమీ అధ్యక్షులు సానుకూలంగా స్పందించారని, ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారని సంఘం నాయకులు తెలిపారు.ఈకార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

# దళిత క్రిస్టియన్స్ పై సుప్రీంకోర్టు తీర్పును వెంటనే అమలు చేయాలి

కుల గణన ఒక అబద్దాల పుట్ట,రేవంత్ రెడ్డిని సీఎం పదవి నుంచి తొలగించాలి....?




హనుమకొండ టౌన్,ఏప్రిల్ 18(లోకల్ గైడ్ న్యూస్): హనుమకొండ,దళిత క్రిస్టియన్స్ కు ఎస్సీ హోదా వర్తించదని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై సీఎం రేవంత్ రెడ్డి స్పందన తెలిపాలనీ, కోర్టు తీర్పును వెంటనే అమలు చేయాలని మాల సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. శనివారం గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాల సంఘాల జాక్ గౌరవ సలహాదారుడు, రిటైర్డు డీఎస్పీ దామెర నర్సయ్య మాట్లాడుతూ ఆగస్టు ఒకటిన ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు గైడ్ లైన్స్ పూర్తి స్థాయిలో వెలువడక ముందే సీఎం రేవంత్ రెడ్డి అత్యుత్సాహంతో నిండు శాసన సభలో ప్రకటించి, సుప్రీంకోర్టు సూచనలకు వ్యతిరేకంగా,అశాస్త్రీయమైన ఎస్సీ వర్గీకరణ చేశారని గుర్తు చేశారు. దళిత క్రిస్టియన్స్ ఎస్సీ హోదా రద్దు చేస్తూ సుప్రీంకోర్టు తీర్పు స్పష్టంగా ఇచ్చి, 20 రోజులు గడిచిన సీఎం నిర్ణయం తీసుకోకపోవడం, మౌనం వెనుక ఉన్న ఆంతర్యం ఏమిటని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డికి బహుశా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు, గైడ్ లైన్స్ కు తేడా తెలియడం లేదామో!?అని అనుమానం వ్యక్తం చేశారు. ముందుగా మత ప్రతి పాదికగ లెక్కలు తీయాలని డిమాండ్ చేశారు.ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి వరంగల్ ఉమ్మడి జిల్లా చైర్మన్ బండి అశోక్ మాట్లాడుతూ మాదిగలు, రెడ్లు ఒకటేనని చెప్పుకున్న రేవంత్ రెడ్డి మాదిగల పక్షపాతిగా వ్యవహరిస్తూ మాలలపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నాడని ఆరోపించారు. ఇటీవల 2026లో ప్రకటించిన జనాభా లెక్కల్లో మాదిగలు 36 లక్షలు చూపించారు, అదేవిధంగా మాలలు 14 లక్షలు ఉన్నట్లుగా చూపించాడు. అంటే మాదిగల జనాభా పెరిగిందనీ చూపిన రేవంత్ రెడ్డి, మాలల జనాభాను 2011 కంటే మూడు లక్షలు తక్కువ చేసి చూపించడం ఇది మాలలపై కక్ష సాధింపు చర్యలకు నిదర్శనమని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో పెద్ద మాదిగనని చెప్పుకున్న దళిత ద్రోహి నారాచంద్రబాబు నాయుడు వారసత్వాన్ని రేవంత్ రెడ్డి కొనసాగిస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీలో ఎక్కువ రోజులు కొనసాగలేనని గ్రహించిన రేవంత్ రెడ్డి ముందస్తుగా మాదిగల ఓటు బ్యాంకు కోసం వెన్నుపోటు రాజకీయాలకు పాల్పడుతున్నాడని ఆరోపించారు. రేవంత్ రెడ్డి ఏ పార్టీలో ఉన్న మాలల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. ఈ సమావేశంలో మాల సంఘాల జాక్ ఉమ్మడి వరంగల్ జిల్లా కోకన్వీనర్లు శేషాద్రి నాగులు, వంగేటి రాజమౌళి, దండ్రే శ్రీనివాస్, పోతుల కొమ్మలు, సాదు కుమారస్వామి, అశోక్,కట్ట బాబు, తదితరులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో మరణించిన హెడ్ కానిస్టేబుల్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేతజిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .ఏప్రిల్ 18 (లోకల్ గైడ్).నల్లగొండ జిల్లా మిర్యాలగూడ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తూ గుండెపోటుతో ఆకస్మికంగా మరణించిన పోలీస్ హెడ్ కానిస్టేబుల్ నజీరుద్దీన్ కుటుంబానికి తెలంగాణ పోలీస్ శాఖ తరఫున ఆర్థిక సహాయం అందజేయబడింది.తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్, హైదరాబాద్ గారి ఆదేశాల మేరకు, విధుల్లో ఉండగా మరణించిన పోలీస్ సిబ్బంది కుటుంబాల సంక్షేమం కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన తెలంగాణ పోలీస్ విధవ నిధి ద్వారా మొత్తం రూ.1,00,000 (ఒక లక్ష రూపాయలు) మంజూరు చేయబడింది.ఈ నిధి నుండి మంజూరైన చెక్కును, మిర్యాలగూడ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో పనిచేసిన హెడ్ కానిస్టేబుల్ నజీరుద్దీన్ సతీమణి షాహినా బేగం గమకి, నల్లగొండ జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, చేతుల మీదుగా అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ, పోలీస్ సిబ్బంది తమ విధుల్లో ప్రజల భద్రత కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని, అలాంటి సిబ్బంది సేవలను ప్రభుత్వం ఎల్లప్పుడూ గౌరవిస్తుందని తెలిపారు. విధుల్లో ఉండగా మరణించిన పోలీస్ సిబ్బంది కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలుస్తుందని, వారి సంక్షేమం కోసం పోలీస్ శాఖ నిరంతరం సహకారం అందిస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సూపరెంట్ షబ్బీర్,పోలీస్ అధికారులు, సిబ్బంది మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# చర్లలో ఫైర్ స్టేషన్ లేక ప్రజలు ఆందోళన

అగ్ని ప్రమాదాల నివారణకు తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్

: చర్ల బీఆర్ఎస్ కన్వీనర్ తాతారావు



చర్ల : లోకల్ గైడ్ : చర్ల మండలంలో తక్షణమే ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేయాలని బీఆర్ఎస్ పార్టీ కన్వీనర్ దొడ్డి తాతారావు డిమాండ్ చేశారు. 2023 ఎన్నికల సమయంలో ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు ఫైర్ స్టేషన్, డిగ్రీ కళాశాల, ఒద్దిపేట లిఫ్ట్ ఇరిగేషన్ వంటి పలు హామీలు ఇచ్చారని, అయితే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి మూడు సంవత్సరాలు గడిచినా వాటిని అమలు చేయలేదని ఆయన విమర్శించారు. ఏప్రిల్, మే నెలల్లో తీవ్రమైన ఎండల కారణంగా అగ్ని ప్రమాదాల అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని తెలిపారు. చర్లలో ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేయడం సాధ్యం కాకపోతే కనీసం ఒక ఫైర్ ఇంజన్ అయినా అందుబాటులో ఉంచాలని కోరారు. ప్రస్తుతం అగ్ని ప్రమాదం జరిగితే భద్రాచలం నుంచి ఫైర్ ఇంజన్ వచ్చేలోపు ఇళ్లు, ఆస్తులు పూర్తిగా దగ్ధమవుతున్నాయని, ప్రజలు తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్నారని అన్నారు. అగ్ని ప్రమాదాల్లో ఇళ్లు కోల్పోయిన వారికి ప్రభుత్వం తగిన సహాయం అందించడం లేదని, తక్కువ మొత్తంలో పరిహారం ఇచ్చి చేతులు దులుపుకుంటుందని విమర్శించారు. ఇల్లు కోల్పోయిన కుటుంబాలు మళ్లీ సాధారణ జీవితానికి రావడానికి సంవత్సరాలు పడుతున్నాయని తెలిపారు. ఇక కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఇతర హామీలపైనా ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. మహిళలను కోటీశ్వరులను చేస్తామని చెప్పినా, ఒంటరి మహిళలు, విధవలు పెన్షన్ల కోసం ఎదురుచూస్తున్నారని అన్నారు. ప్రతి ఇంటి మహిళకు రూ.2500 ఇస్తామని హామీ ఇచ్చినా అమలు కాలేదని పేర్కొన్నారు. నిరుద్యోగులకు భృతి, రుణాలు అందిస్తామని చెప్పినా, ఇప్పటికీ ఉద్యోగాలు లేక యువత ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసి, చర్ల మండలానికి ఫైర్ స్టేషన్ లేదా కనీసం ఫైర్ ఇంజన్ ఏర్పాటు చేసి ప్రజల ప్రాణ, ఆస్తులను రక్షించాలని దొడ్డి తాతారావు కోరారు.

# గులాబీ పూల తో ట్రాఫిక్ నిబంధనలపై కౌన్సిలింగ్

జీరో ఎన్ఫోర్స్మెంట్ డేతో వినూత్న అవగాహన



సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ తెలంగాణ)ఏప్రిల్ 18: సిద్దిపేట బస్టాండ్ ఏరియాలో మరియు బైపాస్ లో సిద్దిపేట ట్రాఫిక్ పోలీసులు 'అరైవ్ అలైవ్' రోడ్ సేఫ్టీ కార్యక్రమంలో భాగంగా "జీరో ఎన్ఫోర్స్మెంట్ డే" నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సిద్దిపేట పట్టణం మరియు రాజీవ్ రహదారిపై ప్రయాణిస్తున్న వాహనదారులకు ట్రాఫిక్ ఉల్లంఘనలపై ఎలాంటి జరిమానా విధించకుండా, వారు చేసిన తప్పులకు సాధారణంగా ఎంత ఫైన్ పడుతుందో వివరించారు.అదే సమయంలో ఆ ఉల్లంఘనల వల్ల కలిగే ప్రమాదాలు, నష్టాలను అవగాహన కల్పిస్తూ, భవిష్యత్తులో అలాంటి తప్పులు చేయకూడదని సూచించారు. కౌన్సిలింగ్ అనంతరం వాహనదారులకు గులాబీ పువ్వులు అందజేసి ట్రాఫిక్ నియమాల పట్ల చైతన్యం కలిగించారు.ఇక సిద్దిపేట పట్టణంలోని ప్రైవేట్ స్కూల్ బస్సులను తనిఖీ చేసి, అవసరమైన ధ్రువపత్రాలను పరిశీలించారు. డ్రైవర్లు మరియు విద్యార్థులకు బస్సులో ఎక్కేటప్పుడు, దిగేటప్పుడు పాటించాల్సిన భద్రతా చర్యలను వివరించారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ గోపాల్ రెడ్డి, ఉమేష్, ఏఎస్ఐ మల్లేశం తదితర ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

## అంగన్వాడీ టీచర్లకు మొబైల్ ఫోన్లు పంపిణీ చేసిన ఖానాపూర్ ఎమ్మెల్యే



నిర్మల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 18(లోకల్ గైడ్):ఖానాపూర్,పెంబి, కడెం,దస్తూరాబాద్ మండలాల అంగన్వాడీ టీచర్లకు 178 ఫోన్లు అందించిన వెడ్మ బొజ్జు పటేల్ :-ఆదివాసీ మంత్రి సీతక్క గారిపైన అవాస్తవ ఆరోపణలు చేస్తే సహించం :-ఖానాపూర్ మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 178 మొబైల్ ఫోన్లు పంపిణీ కార్యక్రమం. ఖానాపూర్ మరియు పలు మండలాల అంగన్వాడీ టీచర్లకు మొబైల్ ఫోన్లు పంపిణీ చేసిన ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ గారు . ఖానాపూర్ , పెంబి , కడెం, దస్తూరాబాద్ మండల అంగన్వాడీ టీచర్లకు 178 ఫోన్లు ప్రజా ప్రభుత్వం అందిస్తుందని, గ్రామాల్లో గర్భిణి స్త్రీలకు, బాల బాలికలకు పోష్టికరహారం అందించడం లో రాష్ట్ర మంత్రివర్యులు సీతక్క గారు ఎంతో కృషి చేస్తున్నారని, బిఆర్ఎస్ నాయకులు ఆదివాసీ మంత్రి సీతక్క గారి పైన అసత్య ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకోం అని , 10 సంవత్సరాలు రాష్ట్రాన్ని దోచుకున్నది కేసీఆర్,కేటీఆర్ ప్రభుత్వం అని అందరూ వారిలాగే ఉంటారనుకోవడం మూర్ఖత్వం అని ఎమ్మెల్యే గారు అన్నారు, మహిళా సంక్షేమం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు అనేక సంక్షేమ కార్యక్రమాలు , పతాకాలు తెస్తున్నారని. అంగన్వాడి టీచర్లు మరింత ఉత్సాహంతో సుపరిపాలన దిశగా డిజిటల్ సేవల ద్వారా అంగన్వాడీలు గ్రామాల్లో సేవలందించాలని ఉద్దేశంతో రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం మొబైల్ ఫోన్లు అందిస్తుంది అన్నారు .ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఖానాపూర్ ఎమ్మెల్యే




నిర్మల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 18 (లోకల్ గైడ్):ఖానాపూర్ మార్కెట్ యార్డ్‌లో ్రాజా ఆధ్వర్యంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభంఖానాపూర్ మార్కెట్ యార్డ్‌లో ్రాజా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని స్థానిక నిర్మల్ డీసీసీ , ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ గారు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులకు క్వింటాల్‌కు రూ. 2400/- మద్దతు ధర కల్పించబడుతున్నట్లు తెలిపారు.రైతులకు న్యాయమైన ధర అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల్లో భాగంగా ఈ కొనుగోలు కేంద్రం కీలకంగా ఉపయోగపడనుందని ఎమ్మెల్యే గారు పేర్కొన్నారు. రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని, మధ్యవర్తుల ఇబ్బందులు లేకుండా తమ పంటను నేరుగా విక్రయించి లాభపడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు ప్రతినిధులు, రైతులు మరియు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## రాయికల్ ప్రాథమిక పాఠశాలలో సిఐఎస్ఎఫ్ మాక్ డ్రిల్

విద్యార్థులకు గ్యాస్ సిలిండర్, అగ్ని ప్రమాదాలపై అవగాహన



( లోకల్ గైడ్ షాద్ నగర్)వాస్తవ విపత్తు సమయంలో భయాందోళనలకు గురికాకుండా, సురక్షితంగా బయటపడటానికి సిద్ధం చేయడమే మాక్ డ్రిల్ కార్యక్రమమని సిఐఎస్ఎఫ్ అధికారులు తెలిపారు.రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం రాయికల్ ప్రాథమిక పాఠశాలలో.. సిఐఎస్ఎఫ్ ఇన్స్పెక్టర్ దిలీప్ సోనావానే మరియు ఎస్ఐ వైబిబి రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులకు గ్యాస్ సిలిండర్ మరియు అగ్ని ప్రమాదం జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమంలో భాగంగా వారి సిబ్బందితో ఒక మార్క్ డ్రిల్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ శారద.. మరియు పాఠశాల సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు..

## అంబేద్కర్ ఆశయాలు మన జీవితాలకు దారిదీపం కావాలి

......జేఏసీ మాదిగ కురవి అధ్యక్షులు చెరుకుపెల్లి శీను



లోకల్ గైడ్ ప్రతినిధి:మహబూబాబాద్ జిల్లా స్టేషన్ గుండ్రాతిమడుగు గ్రామం లో అంబేద్కర్ ఆశయాలు మన జీవితాలకు దారిదీపం కావాలి అనేది భారతదేశ చరిత్రలో ఎంతో గొప్ప రోజు. ఈ రోజున జన్మదినాన్ని ఘనంగా జరుపుకుంటాం.. జేఏసీ మాదిగ కురవి అధ్యక్షులు చెరుకుపెల్లి శీను మాట్లాడుతూ ఆయన సమానత్వం, న్యాయం, విద్యపై చూపిన మార్గం మనందరికీ ప్రేరణఇక్కడ కొన్ని మంచి మాటలు ప్రేరణాత్మక మాటలులివిద్య పొందండి సంఘటితమవండి పోరాడండి" ఇదే అంబేద్కర్ గారి జీవన సూత్రం.సమాజంలో మార్పు రావాలంటే ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలి.స్వేచ్ఛ, సమానత్వం, సోదరత్వం ఇవే నిజమైన ప్రజాస్వామ్యం పునాదిజ్ఞానం మనిషిని నిజమైన స్వేచ్ఛ వైపు నడిపిస్తుంది"మన హక్కులను తెలుసుకోవడం, వాటిని సాధించడానికి ప్రయత్నించడంప్రతి ఒక్కరి కర్తవ్యమేజయంతి శుభాకాంక్షలుఅంబేద్కర్ ఆయన చూపిన మార్గంలో నడుస్తూ సమానత్వ సమాజాన్ని నిర్మిద్దాం."డా. బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలు మన జీవితాలకు దారిదీపం కావాలి"జ్ఞానం, న్యాయం సమానత్వం కోసం పోరాడిన మహానుభావుడికి వందనాలు!!! కురవి మండల స్టేషన్ గుండ్రాతిమడుగు గ్రామ ప్రజలు వివిధ పార్టీల రాజకీయ నాయకులు మేధావులు విద్యార్థులు పిల్లలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని అంబేద్కర్ ఆశయాలను అందరూ ఆచరించగలరుచెరుకుపల్లి శీను కురవి మండల జేఏసీ మాదిగ మండల అధ్యక్షులు

## సీఎం సహాయనిది చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

లబ్ధిదారులకు 49 చెక్కులు అందించిన వెడ్మ బొజ్జు పటేల



నిర్మల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 18 (లోకల్ గైడ్):ఖానాపూర్ : ఖానాపూర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 49 సీఎం సహాయనిది చెక్కులు పంపిణీ చేసిన నిర్మల్ డిసిసి అధ్యక్షులు , ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ గారు. నిరుపేదలకు అండగా ప్రజా ప్రభుత్వం నిలుస్తుంది అని , అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందిన కుటుంబాలకు పెద్దన్నగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు 20,000 నుండి 60,000 రూపాయల చెక్కులు అందిస్తూ అండగా నిలుస్తున్నారు అన్నారు. ఈ కార్యక్రమంలో లబ్దిదారులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సైబరాబాద్‌లో మహిళల భద్రతకు కట్టుదిట్టమైన చర్యలు

-షీ టీమ్స్ చర్యలతో 36 మంది పట్టివేత



సైబరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): సైబరాబాద్ పరిధిలో మహిళల భద్రతను మరింత బలోపేతం చేసే దిశగా షీ టీమ్స్ విస్తృతంగా చర్యలు చేపట్టాయి. గత వారం (ఏప్రిల్ 11 నుండి 17 వరకు) మొత్తం 116 డీకాయ్ ఆపరేషన్లు నిర్వహించి, ప్రజా ప్రదేశాలలో అసభ్యకరంగా ప్రవర్తిస్తున్న 36 మందిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఇందులో 34 కేసులలో పేటీ కేసులు నమోదు చేయగా, మిగిలిన వారిని కౌన్సెలింగ్ చేసి హెచ్చరించారు. అలాగే వివిధ మార్గాల ద్వారా మహిళల నుంచి మొత్తం 18 ఫిర్యాదులు అందాయి. ఇదే సమయంలో, సైబరాబాద్ యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ (ఏహెచ్ టియు) ఒక పిటా కేసులో ఒక బాధితురాలిని రక్షించి, ఒక నిందితుడిని అదుపులోకి తీసుకుంది. కుటుంబ సమస్యల పరిష్కారంలో భాగంగా ఫ్యామిలీ కౌన్సెలింగ్ సెంటర్లు, సిడిఈడబ్ల్యు సెంటర్ల ద్వారా భార్యాభర్తల మధ్య వివాదాలను పరిష్కరించి, మొత్తం 41 కుటుంబాలను తిరిగి కలిపే ప్రయత్నాలు విజయవంతంగా జరిగాయి. ప్రివెంటివ్ చర్యలలో భాగంగా, ఏఐటియు షీ టీమ్స్ సంయుక్తంగా వివిధ ప్రాంతాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాయి. ఈ కార్యక్రమాలలో సుమారు 1846 మంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా మానవ అక్రమ రవాణా, బాలల అక్రమ రవాణా, ఈవ్ టీజింగ్, సోషల్ మీడియా వేధింపులు, బాల్య వివాహాలు, బాలల హక్కులు, బాల కార్మికత్వం, స్టాకింగ్, భిక్షాటనం, సైబర్ బుల్లీయింగ్, సైబర్ మోసాలు వంటి అంశాలపై అవగాహన కల్పించారు. అలాగే మహిళల హెల్ప్‌లైన్ 181, చైల్డ్ హెల్ప్‌లైన్ 1098, డయల్ 100, క్రైమ్ 1930 వంటి అత్యవసర సేవల ప్రాముఖ్యతను వివరించారు. మహిళల భద్రతపై ప్రత్యేక కార్యక్రమాలు, అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా చేపట్టిన "గివ్ టు గెయిన్" కార్యక్రమంలో భాగంగా, సైబరాబాద్ షీ టీమ్స్, ఎస్సీ ఎస్సీ వుమెన్ సేఫ్టీ ఫోరమ్‌తో కలిసి మాధాపూర్ లోని సేల్స్‌ఫోర్స్ మరియు జెఎల్ఎల్ఎలక్ట్రానిక్ ఆర్ట్స్ సంస్థలలో మహిళల భద్రతపై అవగాహన సెషన్లు నిర్వహించాయి. ప్రతి సెషన్‌లో సుమారు 70, 80 మంది ఉద్యోగులు చురుకుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలకు ఇన్‌స్పెక్టర్ హనుమాన్, సబ్ ఇన్‌స్పెక్టర్, అంబికా, ఎస్సీ ఎస్సీ సిబ్బంది నేతృత్వం వహించారు. వారు వాస్తవ సంఘటనల ఆధారంగా భద్రతా చర్యలు, అత్యవసర పరిస్థితులలో ఫిర్యాదు చేసే విధానం వంటి అంశాలపై వివరించారు. ఈ అవగాహన కార్యక్రమాలు మహిళల్లో నమ్మకాన్ని పెంపొందించడంతో పాటు, భద్రతపై చైతన్యాన్ని పెంచడంలో కీలక పాత్ర పోషించాయి. సమయానికి ఫిర్యాదు చేయడం, సమాజ సహకారం ఎంత ముఖ్యమో ఈ కార్యక్రమాలు మరింతగా తెలియజేశాయి.

## నిర్మల్ పోలీస్...మీ పోలీస్

"అరైవ్ అలైవ్" కార్యక్రమంలో భాగంగా మైనర్లకు కౌన్సెలింగ్

నిర్వహించిన జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్



నిర్మల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 18 (లోకల్ గైడ్): రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న "అరైవ్ అలైవ్" రోడ్డు భద్రతా కార్యక్రమంలో భాగంగా ఈరోజు నిర్మల్ పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయం వద్ద ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తూ మైనర్ డ్రైవింగ్ చేస్తున్న వారికి జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, ఐపీఎస్ వారికి ప్రత్యేక కౌన్సెలింగ్ కార్యక్రమం నిర్వహించారు.

**ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, ఐపీఎస్ మాట్లాడుతూ...**

మైనర్లు వాహనాలు నడపడం చట్ట విరుద్ధమే కాకుండా ప్రాణాపాయం కలిగించే చర్య అని స్పష్టం చేశారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు వాహనాలు ఇవ్వకుండా బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. చిన్నపిల్లలు డ్రైవింగ్ చేయడం వల్ల జరిగే ప్రమాదాలు చాలా తీవ్రమైనవని, అలాంటి ఘటనల్లో ప్రాణ నష్టం, శాశ్వత గాయాలు కలగవచ్చని వివరించారు. అదేవిధంగా, వేగ పరిమితులు పాటించడం, హెల్మెట్ మరియు సీట్ బెల్ట్ వినియోగం, ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించడం వంటి ప్రాథమిక రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని, మైనర్ డ్రైవింగ్ కేసుల్లో తల్లితండ్రులదే బాధ్యత అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ తో పాటు టౌన్ ఇన్స్పెక్టర్ సమ్మయ్య,ఆర్.ఐ రామ్ నిరంజన్ రావ్,ఎస్.ఐ లు,ఆర్.ఎస్.ఐ లు, మైనర్ల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమమే ప్రభుత్వం లక్ష్యం

మార్కెట్ చైర్మన్ శివారెడ్డి



నారాయణపేట ఏప్రిల్ 18(లోకల్ గైడ్): :రైతుల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని నారాయణ పేట మార్కెట్ చైర్మన్ ఆర్ సదా శివారెడ్డి అన్నారు. శనివారం నారాయణపేట మండలంలోని లింగంపల్లి, కొల్లంపల్లి, బోయిన్ పల్లి గ్రామాలలో ఐ కే పి వరి కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంబించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యానికి గిట్టుబాటు ధరతో పాటు బోనస్ఇస్తుందన్నారు.రైతులు కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యం విక్రయించి లబ్ది పొందాలని కోరారు. యాసంగి రబి సీజన్ కు సంబంధించి ప్రభుత్వ మద్దతు ధర 2389, అదేవిధంగా సాధారణ రకం 2369 రూపాయలు ఇస్తున్నట్టు తెలిపారు, సన్న రకాలకు అదనంగా 500 రూపాయలు బోనస్ కూడా ప్రభుత్వం ఇస్తుందన్నారు, రైతులు దళారులను నమ్మి మోసపోకుండా మహిళల ద్వారా నిర్వహించే ఐకెపి కేంద్రాలలో వరి ధాన్యాన్ని అమ్మాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వ్యక్తిగత సహాయకులు మాధవ రెడ్డి , డైరెక్టర్ శరణప్ప, లింగంపల్లి సర్పంచ్ భాగ్య, కొల్లంపల్లి సర్పంచ్ ముక్కిడి మన్నెమ్మ, బోయిన్ పల్లి సర్పంచ్ వెంకటేష్, లక్ష్మీపూర్ సర్పంచ్ మమత, ఎ పి ఎం నారాయణ,సి సి లక్ష్మి, ఆయా గ్రామాల ఏ ఈ ఓలు అంజమ్మ, సుధాకర్, వి ఓ ఏలు సరిత, రేణుక,రమాదేవి, నాయకులు భీమ్ ప్రకాష్, కృష్ణా నాయక్, సురేష్ చారి, జగన్ గౌడ్, గౌసుద్దీన్, జనార్దన్ గౌడ్, రామ్ రెడ్డి, సుదర్శన్ గౌడ్ శేసి వెంకటయ్య, సాయి రెడ్డి, సాలె వెంకటయ్య, కుమ్మరి రాజు, మల్లేష్, ఆ ఆయా గ్రామైక్య సంఘాల ప్రతినిధులు కమిటీ మెంబర్లు పాల్గొన్నారు

## ఇసుక లభ్యత గల ప్రాంతాల నుంచి రవాణాకు అనుమ తులు ఇవ్వాలి

జిల్లాలో మరో పది ఇసుక రీచ్ ల ఏర్పాటు.

డీ ఎల్ ఎస్ సీ సమావేశంలో కలెక్టర్.



నారాయణపేట ఏప్రిల్ 18:(లోకల్ గైడ్): జిల్లాలో ప్రస్తుతం ఉన్న ఇసుక రీచ్ లతో పాటు అదనంగా ఇసుక లభ్యత గల మరో పది రీచ్ లను ఏర్పాటు చేసి మన ఇసుక మన వాహనం ద్వారా రవాణాకు ఆన్ లైన్ అనుమతులు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సూచించారు. శనివారం జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో కలెక్టర్ అధ్యక్షతన డి.ఎల్.ఎస్.సి( డిస్టిక్ లెవెల్ స్యాశీడ్ కమిటీ) సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ మన ఇసుక మన వాహనం ద్వారా ప్రస్తుతం జిల్లాలోని వర్కూరు పరిధిలోని నాలుగు రీచ్ లతో పాటు ఉట్కూర్ మండలంలోనీ నాగిరెడ్డి పల్లి రీచ్ ల నుంచి ఇసుకను తరలించేందుకు ఆన్ లైన్ అనుమతులు జారీ చేస్తున్నామని, ఇకపై జిల్లాలో గుర్తించిన మరో పది ఇసుక రీచ్ ల నుంచి కూడా రవాణాను ఆన్ లైన్ అనుమతులు ఇచ్చేందుకు ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ తెలిపారు. ఆయా రీచ్ లకు కే ఏం ఎల్ మ్యాపింగ్ చేసి రెవెన్యూ, మైనింగ్,భూగర్భ జల వనరుల శాఖ, నీటి పారుదల శాఖ అధికారులు సంయుక్తంగా పరిశీలన చేసి పది రోజుల్లో నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. అలాగే అమ్మి కుంట, నేరేడు గాం, సంగం బండ, మిశ్రిఫా, రాకొండ( చెక్ డ్యాం) పరిధిలోనూ ఇసుక లభ్యత, రవాణా పై అధికారులు క్షేత్ర సాయి పరిశీలన చేయాల న్నారు. గతంలో 21 రీచ్ లు ఉండగా, ఇప్పుడు నాలుగై దు రీచ్ లనే గుర్తించడం ఏమిటని, కనీసం 18 రీచ్ ల నుంచి మన ఇసుక మన వాహనం ద్వారా ఇసుక రవాణా కు అనుమతులు ఇవ్వాలని ఆయన స్పష్టం చేశారు. ఇప్పుడు గుర్తించిన పది రీచ్ లకు సంబంధించి ఆయా శాఖల అధికారుల నివేదికలు క్లియర్ గా ఉన్నా యా లేదా అని కలెక్టర్ ప్రశ్నించారు. మరోసారి ఆయా రీచ్ లను అధికా రులు జాయింట్ ఇన్స్ పెక్షన్ చేసి పూర్తి స్థాయి నివేదికను పది రోజులలో ఇవ్వాలన్నా రు. కాగా కర్ణాటక సరిహద్దు ప్రాంతాల్లో మన రాష్ట్ర పరిధి ముగింపు సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని సూచిం చారు. ఇదే నెలలో మరోసారి నిర్వహించే డీ ఎల్ ఎస్ సీ సమావేశంలో పది రీచ్ ల నుంచి ఇసుక రవాణాకు అనుమతులు ఇవ్వాలని కమిటీ నిర్ణయించింది. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను, జిల్లా పంచాయతీ అధికారి సుధాకర్ రెడ్డి, మైనింగ్ ఏ డీ గోవింద రాజు, భూగర్భ జల వనరుల శాఖ ఏ డీ రవి, నీటి పారుదల శాఖ ఈ.ఈ. బ్రహ్మానందరెడ్డి, ధన్వాడ, మరికల్, ఉట్కూర్, మక్తల్, మాగనూరు, కృష్ణా మండలాల తహసీల్దార్లు పాల్గొన్నారు.

## ప్రకాష్ రాజ్ వ్యాఖ్యలపై చర్లలో నిరసన దిష్టిబొమ్మ దహనం, అరెస్ట్ డిమాండ్



చర్ల : లోకల్ గైడ్ :హిందూ దేవతలపై సినీ నటుడు ప్రకాష్ రాజ్ చేసినట్లు ఆరోపిస్తున్న అనుచిత వ్యాఖ్యలపై చర్లలో హిందూ సంఘాలు తీవ్రంగా స్పందించాయి. ఈ నేపథ్యంలో శనివారం సాయంత్రం సనాతన హిందూ పరిరక్షణ కమిటీ, విశ్వ హిందూ పరిషత్, బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. నిరసనకారులు అంబేద్కర్ సెంటర్ వద్ద ప్రకాష్ రాజ్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ఆయన దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం ఆయనపై కేసు నమోదు చేసి వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ఇకపై హిందువులు ఆయన సినిమాలను బహిష్కరించాలని పిలుపునిచ్చారు. అలాగే నిర్మాతలు, దర్శకులు ప్రకాష్ రాజ్‌కు సినిమా అవకాశాలు ఇవ్వవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో హిందూ సంఘాల నాయకులు శివరాజు కిషోర్, జవ్వాది మురళీకృష్ణ, మైనేని పద్మజ, మీసాల శ్రీనివాస్, కీర్తి సురేష్, సన్యాసి నాయుడు, ఇరసవడ్ల రాము, సాయి, పామార్ బాలాజీ, వేములపల్లి ప్రవీణ్ బాబు, వీరాచారి, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## హఫీజ్‌పేటలో హిందూ సమ్మేళనం పోస్టర్ ఆవిష్కరణ

-మే 2న కార్యక్రమానికి ఆహ్వానం





శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ) హఫీజ్‌పేటలో మే 2వ తేదీన జరగబోయే హిందూ సమ్మేళనం కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను శనివారం ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని హిందూ ధర్మ సమ్మేళనం సభ్యులు నిర్వహించగా, హిందూ సమ్మేళనం ఉత్సవ సమితి సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హిందూ సభ కార్యక్రమానికి తొలి విరాళంగా రూ.25,000/-ను బిఎల్ వై చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బోయిని మహేష్ యాదవ్ అందజేసి, మొదటి రశీదు స్వీకరించారు. రానున్న మే 2న జరిగే హిందూ సమ్మేళనం కార్యక్రమానికి అధిక సంఖ్యలో హిందువులు హాజరై విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్‌కు చెందిన డాక్టర్ భూషణ్ జీ, కమిటీ అధ్యక్షులు ఆచారి, గౌరవ అధ్యక్షులు నరహరి పటేల్, ముఖ్య సలహాదారులు బాలింగ్ యాదగిరి గౌడ్, కృష్ణ యాదవ్, వెంకటేష్ గౌడ్, నరేందర్ గౌడ్, కుమ్మరి శ్రీశైలం, విక్రాంత్ రెడ్డి, సంజీవరెడ్డి, సుధాకర్, సంజు, సురేష్, సంతోష్ గౌడ్, సాయి, మన్నె వెంకటేష్, వాసు, మనోజ్ యాదవ్, నవీన్, పాండు, తదితరులు పాల్గొన్నారు.

## ఇండి కూటమి రంగు బయట పడింది బి ఏప్రిల్ 17 దేశ చరిత్రలో చీకటి రోజు

బిబిజేపీ ఉమ్మడి మండల అధ్యక్షులు నల్లె నర్సప్ప, జయానంద్ రెడ్డి



నారాయణపేట ఏప్రిల్ 18(లోకల్ గైడ్): : మహిళా రిజర్వేషన్ బిల్లు'ను వ్యతిరేకించడం ద్వారా తమ మహిళా వ్యతిరేక వైఖరిని కాంగ్రెస్ దాని కూటమి పార్టీలు మరోసారి బహిర్గతం చేసుకున్నాయనీ మాగనూర్ మండల బిజెపి అధ్యక్షుడు జయానంద్ రెడ్డి,కృష్ణ మండల అధ్యక్షుడు నల్ల నర్సప్ప శనివారం విలేకరులతో మాట్లాడుతూ అన్నారు.బయట మహి ళా సాధికారత గురించి గొప్పలు చెప్పే ఈ పార్టీలు, పార్లమెంట్ సాక్షిగా మహిళా హక్కులను కాలరాయడం వారి వక్ర నీచ హీన బుద్ధికి నిదర్శనం అన్నారు. నారీ మణుల ఎదుగుదలనే ఓర్వలేని వీరి అహంకారానికి మహిళాలోకం త్వరలోనే గట్టి బుద్ధి చెప్తుందని హెచ్చరించారు.ఏప్రిల్ 17 దేశానికి మహిళలకు చీకటి రోజు అని అన్నారు.మహిళా బిల్లును కాంగ్రెస్ పార్టీ అడ్డుకున్న తీరు దేశమంతా చూసిందని, మహిళా సాధికారతకు కాంగ్రెస్ పార్టీ దాని మిత్రపక్షాలు మోకాల డ్డు పెడుతున్నవని విమ ర్శించారు. చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ కేంద్ర ప్రభుత్వంవికసిత్ భారత్ లక్ష్యంలో మహిళల భాగస్వామ్యం కీలకమని గుర్తిస్తూ సదుద్దేశంతో ఈ బిల్లును తీసుకువచ్చిన నేపథ్యంలో బిల్లును వీగిపోయేలా చేయడం దుర దృష్టకరమని పేర్కొన్నారు. బిజెపి అధిష్టానం నిర్ణయం మేరకు మున్ముందు కార్యా చరణ ప్రకటిస్తామని అన్నా రు. కార్యక్రమం లో మాజీ మండల అధ్యక్షులు జి నారాయణ, జెగ్గీ ఉసెనప్ప, జి శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శులు అశోక్ గౌడ్, డి రాఘవేంద్ర, సచిన్ బాట్, కరిమని తిమ్మప్ప సీనియర్ నాయకులు నారాయణ బాట్ శంక్రప్ప డీకే కిష్టప్ప, బీజేవైఎం నాయకులు సుమంత్, నర్సింహారెడ్డి ఉన్నారు.

## ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఖమ్మం..




(లోకల్ గైడ్) ఖమ్మం'ఖమ్మం ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో శనివారం బాటా సెంటర్‌లో 'అరైవ్ అలైవ్ కార్యక్రమం సందర్భంగా రాంగ్ సైడ్ డ్రైవింగ్, అపోజిట్ డ్రైవింగ్ చేయడం, సెల్ ఫోన్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడ్ వంటి ట్రాఫిక్ నియమాలను పాటించని వాహనదారులకు కౌన్సెలింగ్ ఇవ్వడంతో పాటు, ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ ధరించడం గురించి అవగాహన కల్పించారు.మీ కుటుంబ యోగ క్షేమాలను దృష్టిలో పెట్టుకొని వాహనాలు నడపాలని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ అన్నారు. మద్యం సేవించి వాహనం నడపటం ప్రమాదకరమని,ఇలా మద్యం సేవించి వాహనం నడపటం ద్వారా జరిగే రోడ్డు ప్రమాదాల కారణంగా ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయన్నారు. అలాగే మైనర్లకు వాహనాలు అందజేయవద్దని, అలా చేస్తే వాహన యజమానిపై కేసు నమోదు బడుతుందని, వాహన దారులు తప్పక హెల్మెట్ ధరించడంతో పాటు లైసెన్స్, వాహన రిజిస్ట్రేషన్ పత్రాలు కలిగి వుండాలన్నారు. ముఖ్యంగా వాహనంపై ప్రయాణించే సమయం లో సెల్ ఫోన్ మాట్లాడవద్దని సూచించారు.

# వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు శ్రీకారం..

రూ.1100 లక్షలకు పైగా నిధులతో డ్రైనేజ్, కమ్యూనిటీ హాల్స్ నిర్మాణాలు ప్రారంభం..



హనుమకొండ జిల్లా ప్రతినిధి,ఏప్రిల్18(లోకల్ గైడ్ న్యూస్):వరంగల్,ప్రజా పాలన అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు శనివారం శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమానికి బల్దియా మేయర్ గుండు సుధారాణి, కలెక్టర్, కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ పాల్గొన్నారు.మొదటగా 29వ డివిజన్ పోతన నగర్ ప్రాంతంలో యు.ఐ.డి.ఎఫ్ అండ్ స్టాంప్ డ్యూటీ నిధులు రూ.825 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న స్ట్రాం వాటర్ డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అదేవిధంగా బల్దియా జనరల్ ఫండ్ ద్వారా రూ.187 లక్షల వ్యయంతో కుంటి భద్రయ్య గుడి సమీపంలో డా. బాబు జగ్జీవన్ రామ్ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి, అలాగే 11వ డివిజన్ పోతన రోడ్డులో రూ.99.50 లక్షలతో మరో కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ పనులను నిర్ణీత కాలంలో పూర్తి చేయడంతో పాటు నాణ్యత ప్రమాణాలు కచ్చితంగా పాటించాలని అధికారులకు సూచించారు. వర్షాకాలం నాటికి పనులు పూర్తి అయ్యేలా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసి వేగవంతంగా అమలు చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ దేవరకొండ విజయలక్ష్మి సురేందర్, భద్రకాళి ఆలయ ధర్మకర్త ఓరుగంటి పూర్ణ, మాజీ కౌన్సిలర్ బుద్ధ జగన్, డివిజన్ అధ్యక్షులు సంగీత్, సి.ఎం.హెచ్.ఓ డా. రాజారెడ్డి, సి.హెచ్.ఓ రమేష్, ఎం.హెచ్.ఓ డా. రాజేష్, హెచ్.ఓ లక్ష్మారెడ్డి, ఈఈ రవికుమార్, డీఈ శ్రీకాంత్, మొజామిల్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా లో పరీక్షా కేంద్రాల వద్ద 163 BNSS ఆంక్షలు కట్టుదిట్టమైన బందోబస్తు



సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ తెలంగాణ) ఏప్రిల్ 18:సిద్దిపేట జిల్లాలో జరగనున్న పదవ తరగతి మరియు ఇంటర్మీడియట్ (తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ) పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్, ఐపీఎస్ గారు భారతీయ నాగరిక్ సురక్షా సంహిత (దీమీూా 2023) సెక్షన్ 163 కింద ఆంక్షలు విధించారు.జిల్లాలోని మొత్తం 9 పరీక్షా కేంద్రాల పరిసరాల్లో 500 మీటర్ల పరిధిలో ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది గుమికూడటాన్ని నిషేధించారు. ఈ ఆంక్షలు ఏప్రిల్ 20 నుంచి 27 వరకు ప్రతిరోజూ ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 7 గంటల వరకు అమల్లో ఉంటాయి.పరీక్షా కేంద్రాల వద్ద కర్రలు, రాళ్లు, ఆయుధాలు వంటి ప్రమాదకర వస్తువులు తీసుకెళ్లడం నిషేధం. అలాగే పరీక్షలకు సంబంధించిన నిషేధిత పత్రాలు తీసుకెళ్లడం కూడా నేరంగా పరిగణిస్తారు. పరీక్షలు జరుగుతున్న సమయంలో కేంద్రాల సమీపంలోని జిరాక్స్ సెంటర్లను తప్పనిసరిగా మూసివేయాలని అధికారులు ఆదేశించారు.ఈ ఆంక్షల నుండి విధుల్లో ఉన్న పోలీస్ సిబ్బంది, సైనిక సిబ్బంది, విద్యాశాఖ ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు మరియు అంత్యక్రియల ఊరేగింపులకు మినహాయింపు ఉంటుంది.విద్యార్థులు ఎటువంటి ఆందోళన లేకుండా పరీక్షలు రాసేలా అన్ని పోలీస్ స్టేషన్లలో తగిన బందోబస్తు ఏర్పాటు చేయాలని కమిషనర్ ఆదేశించారు. ఉత్తర్వులను ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## పెద్ద చీకోడ్‌లో కరాటే గ్రేడింగ్ పరీక్షలు విద్యార్థులకు బెల్ట్స్, సర్టిఫికెట్లు ప్రదానం



సిద్దిపేట జిల్లా ప్రతినిధి లోకల్ గైడ్ తెలంగాణ)ఏప్రిల్ 18:సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం పెద్ద చీకోడ్ గ్రామంలో యువ స్పోర్ట్స్ కరాటే అకాడమీ తెలంగాణ ఆధ్వర్యంలో నిర్వహించిన కరాటే బెల్ట్ గ్రేడింగ్ పరీక్షలు విజయవంతంగా పూర్తయ్యాయి. ఈ సందర్భంగా విద్యార్థులు తమ ప్రతిభను చాటుకొని బెల్ట్స్ మరియు సర్టిఫికెట్లు సొంతం చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో అకాడమీ వ్యవస్థాపకులు కరాటే మాస్టర్ బురాని శ్రీకాంత్ మాట్లాడుతూ, నేటి సమాజంలో ముఖ్యంగా బాలికలకు ఆత్మరక్షణ కోసం కరాటే వంటి మార్షల్ ఆర్ట్స్ ఎంతో అవసరమని పేర్కొన్నారు.పరీక్షలకు కరాటే మాస్టర్లు బురాని శ్రీకాంత్, సుశాంక్ వర్ధన్, హర్షవర్ధన్, అలాగే పీటీఈ శ్రీనివాస్ గౌడ్ పరిశీలకులుగా వ్యవహరించారు. దుబ్బాక మండలం నుంచి సుమారు 50 మంది విద్యార్థులు పాల్గొనగా, అందులో 23 మంది విజేతలుగా నిలిచారు.యెల్లో బెల్ట్ విభాగంలో భార్గవి, మానస, సిరి, అనుదీప్తి, అన్వేష్, సాత్విక్, ఆదర్శ్, విష్ణుకాంత్, చార్విక్ విజేతలుగా నిలిచారు. ఆరెంజ్ బెల్ట్ విభాగంలో శ్రీమాన్, అపూర్వ, ప్రద్యుమ్న, హరిదీప్ సాయి, సాత్విక్, వర్షిత్ సాయి కృష్ణ, రూపేష్ విజయం సాధించారు. గ్రీన్ బెల్ట్ విభాగంలో వర్ష, శరణ్య, యగ్నేశ్, హన్విక ప్రియ, మనుభరద్వాజ్, బ్లూ బెల్ట్ విభాగంలో అశ్విన్ ప్రతిభ కనబరిచారు.విజేతలను కరాటే మాస్టర్ బురాని శ్రీకాంత్ అభినందిస్తూ, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత స్థాయిలను సాధించాలని ఆకాంక్షించారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే జలగం వెంకట్రావు జన్మదిన వేడుకలు

అమ్మ సేవా సదన్‌లో అన్నదాన కార్యక్రమం

పాల్గొన్న జలగం యువసేన నాయకులు



అశ్వారావుపేట, లోకల్ గైడ్ :సత్తుపల్లి, కొత్తగూడెం మాజీ ఎమ్మెల్యే జలగం వెంకట్రావు జన్మదినాన్ని పురస్కరించుకుని శనివారం అశ్వారావుపేటలో జలగం యువసేన ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. స్థానిక అమ్మ సేవా సదన్ వృద్ధాశ్రమంలో జలగం యువసేన నాయకులు చిక్కం గోపాలకృష్ణ ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి. ముందుగా వృద్ధాశ్రమ ఆవరణలో నాయకులు కేక్ కట్ చేసి జలగం వెంకట్రావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆశ్రమంలోని వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమం పలువురి ప్రశంసలు అందుకుంది. ఆశ్రమవాసులకు స్వయంగా భోజనాలు వడ్డించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జలగం వెంకట్రావు నిరంతరం ప్రజల సంక్షేమం కోసం పరితపించే నాయకుడని, ఆయన నిండు నూరేళ్లు ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. ఆయన అడుగుజాడల్లో నడుస్తూ మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని జలగం యువసేన సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులుకోటగిరి మోహన్ రావు,వేముల ప్రకాష్, కొటారు చలపతిరావు, ఆరేపల్లి వెంకటేశ్వరరావు, పల్లపు శ్రీరామ్మూర్తి, ఆరేపల్లి కిరణ్ కుమార్ గౌడ్, భూక్య శ్రీను, వేముల పండు, నారాయణ, ప్రసాదు, బండి రామకృష్ణ, నాయుడు శ్రీను మరియు జలగం యువసేన కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభుత్వం రూపొందించిన విధివిధానాల ప్రకారము ధాన్యం సేకరణ చేయాలి

రాష్ట్ర వ్యవసాయ రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ ఎన్ కోదండ రెడ్డి.

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .ఏప్రిల్ 18. (లోకల్ గైడ్) ప్రభుత్వం రూపొందించిన విధివిధానాల ప్రకారమే ధాన్యం సేకరణ చేయాలని రాష్ట్ర వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ ఎన్. కోదండ రెడ్డి అన్నారు. కొనుగోలు కేంద్రాలలో రైతులు ధాన్యం అమ్మిన తర్వాత మిల్లులకు వెళ్లాల్సిన అవసరం లేదని ,ఒకవేళ ఎవరైనా రైతులను రైస్ మిల్లులకు పంపిస్తే సంబంధిత అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని ఆయన హెచ్చరించారు.





శనివారంరైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలో ఉన్న ఆర్జాల బావి ,ఎస్ఎల్ బి సీ మార్కెట్ యార్డ్ లో ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను సంబంధిత అధికారులతో కలిసి తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రాలలోని ధాన్యపు రాశులు, తేమ, తాలు,తరుగు తదితర వివరాలను తెలుసుకోవడమే కాకుండా ధాన్యాన్ని ప్రత్యక్షంగా పరిశీలించారు.అనంతరం రెండుచోట్ల రైతులు, హమాలీలు, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులు, అధికారులతో సమావేశాలు నిర్వహించారు. ధాన్యం సేకరణ పాలసీకి విరుద్ధంగా ఎవరు సేకరణ చేయకూడదని, ధాన్యం కొనుగోలు విషయంలో రైతులను ఇబ్బంది పెడితే సహించేది లేదని, ఇందుకు సంబంధిత శాఖల అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ధాన్యం కొనుగోలులో మిల్లర్ల ప్రమేయం ఉండరాదని ,కొనుగోలు కేంద్రంలో రైతు, కొనుగోలు కేంద్రం నిర్వాహకులకు మాత్రమే సంబంధం ఉంటుందని, ధాన్యం అమ్మిన వెంటనే రైతుకు పక్కా రశీదు ఇవ్వాలని, అనంతరం రైతు బ్యాంక్ అకౌంట్లో డబ్బులు జమ చేయాలని చెప్పారు. కొనుగోలు కేంద్రం నుండి మిల్లులకు ధాన్యాన్ని పంపించిన తర్వాత మీల్లులకు వెళ్లాల్సిన బాధ్యత అధికారులదేనని, ధాన్యం విషయంలో రైస్ మిల్లర్ల పెత్తనం కుదరదని, గతంలో పద్ధతి చెల్లదని ఆయన స్పష్టం చేశారు. తాలు ,తరుగు ,తేమకు సంబంధించి ఏవైనా సమస్యలు ఉంటే రైతులు కొనుగోలు కేంద్రంలోనే పరిష్కారం చేసుకోవాలని, మిల్లర్లకు ఏదైనా సమస్య ఉంటే ప్రభుత్వంతో మాట్లాడి పరిష్కరించుకోవాలని ఆయన తెలిపారు.ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం క్వింటాలకు 45 రూపాయలు మాత్రమే హామాలి చార్జీ తీసుకోవాలని, అంతకుమించి ఎక్కువ వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ధాన్యం సేకరణలో ప్రజాప్రతినిధులు ,అధికారులు రైతులకు ప్రాధాన్యత ఇచ్చి పూర్తిగా సహకరించాలని ఆయన కోరారు. ఎఫ్ సి ఐ గైడ్ లైన్స్ ప్రకారం రబీ ధాన్యం కొనుగోలు కు సంబంధించి తేమ, తరుగు వంటివి కొనుగోలు కేంద్రం లోనే ముందే చూసుకోవాలని, రైతుల సొంత ఖర్చులతో కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకువస్తారని, తాలు, తరుగు పేరుతో వారిని ఇబ్బంది పెట్టడం భావ్యం కాదని, శాస్త్రీయంగా మద్దతు ధర వచ్చేలా చూడాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. కాంటా వేయకముందు తాలూ, తరుగు, తేమ హమాలీ పేరుతో కొనుగోలు కేంద్రాలలో అనేక ఇబ్బందులు పడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, ఇకపై ఇలాంటివన్నీ ఉండడానికి వీలులేదని, ధాన్యం సేకరణ విధానాల ప్రకారమే ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, ఎవరైనా తేమ,తరుగు, తాలు పేరుతో రైతులను ఇబ్బందులు పెడితే సహించేది లేదని అన్నారు. ఇకపై ఇలాంటి అన్ని ఆపివేయాలని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు పక్షపాత ప్రభుత్వం అని, దేశంలో ఎక్కడా లేనివిధంగా రైతుబంధు, రైతు రుణమాఫీ, ప్రభుత్వం ఇవ్వడం జరిగిందని తెలిపారు.కాగా పలువురు రైతులు మాట్లాడుతూ ధాన్యం కొనుగోలులో మిల్లర్లు తమను ఇబ్బందులకు గురి చేస్తున్నారని, తరుగు, తాలు, తూకం పేరిట అనవసరంగా మిల్లుల వద్ద లారీలను ఆపుతున్నారని, లారీకి 10 క్వింటాళ్ల చొప్పున తరుగు తీస్తున్నారని ,ప్రభుత్వం రైతుల గురించి ఆలోచించాలని కోరారు.రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న మాట్లాడారు.రైతు సంక్షేమ కమిషన్ మెంబెర్ సెక్రెటరీ గోపాల్, నల్గొండ మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్ ,రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి ,మార్కెటింగ్ ఎడి ఛాయాదేవి, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ రాంపతి నాయక్, డిఎస్ఓ, తహసిల్దార్ పరశురాం, మాజీ జెడ్పిటిసి గుమ్మలమోహన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి, ఆదర్శ రైతు రామిరెడ్డి, తదితరులు ఉన్నారు.

## ప్రజల నిర్ణయమే ఫైనల్, అమీన్పూర్ ఎస్టీపీపై ఎమ్మెల్యే జీఎంఆర్ స్పష్టం

-ఎస్టీపీ తరలింపు లేదా రద్దు, అవసరమైతే సీఎం దృష్టికి తీసుకెళ్తాం



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): అమీన్పూర్ పరిధిలో ప్రతిపాదిత ఎస్టీపీ ప్లాంట్ ఏర్పాటు విషయంలో ప్రజల అభిప్రాయమే తుది నిర్ణయమని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి స్పష్టం చేశారు. అమీన్పూర్ డివిజన్‌లోని 993 సర్వే నంబరులో ఎస్టీపీ ఏర్పాటు చేయనున్న స్థలంలో స్థానిక కాలనీల ప్రజలతో కలిసి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగా రెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..వేగంగా అభివృద్ధి చెందుతున్న అమీన్పూర్ ప్రాంతంలో మురుగు నీటిని శుద్ధి చేయడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో ఎస్టీపీ ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. అయితే, ఈ ప్లాంట్ వల్ల అనారోగ్య సమస్యలు తలెత్తుతాయన్న భయంతో స్థానిక ప్రజలు తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రజల అభిప్రాయం, స్థానిక మాజీ ప్రజాప్రతినిధుల సూచనల మేరకు ఎస్టీపీని ఇతర ప్రాంతానికి తరలించడం లేదా పూర్తిగా రద్దు చేసే అంశంపై ప్రభుత్వంతో చర్చిస్తామని వెల్లడించారు. అవసరమైతే ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ఎట్టి పరిస్థితులలోను ప్రజల అభిప్రాయానికి వ్యతిరేకంగా అమీన్పూర్‌లో ఎస్టీపీ ఏర్పాటు చేయబోమని స్పష్టం చేశారు. అత్యవసరమైతే ప్రత్యేక పైప్‌లైన్ ద్వారా మురుగు నీటిని నక్కవాగులోకి తరలించే ప్రత్యామ్నాయాన్ని పరిశీలిస్తామని చెప్పారు. ఇదిలా ఉండగా, ఎస్టీపీ పనులను వెంటనే నిలిపివేయాలని సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. ఈ అంశంపై రాజకీయాలు చేయకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పీటీసీ సుధాకర్ రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, అమీన్పూర్ డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్, జలమండలి సీజీఎం పద్మజ, జీఎం సుబ్బారాయుడు, ఇతర మాజీ ప్రజాప్రతినిధులు, స్థానిక కాలనీల ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



## జగద్గిరిగుట్ట రౌడీ షీటర్‌పై పీడీ యాక్ట్ అమలు

-హత్య అత్యాయత్నం కేసులలో నిందితుడు

-2023-2025 మధ్య నేరాలు, పగటిపూట దారుణ హత్య బయందోళనలో ప్రజలు

-ప్రజాశాంతి కోసం పిడి యాక్ట్ కింద నిర్బంధం



సైబరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం. రమేష్, జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో కార్యకలాపాలు నిర్వహిస్తున్న కీర్తిప్రతిష్ఠలు గల రౌడీ షీటర్ తానుగుండ్ల బాల షోరెడ్డి అలియాస్ బాద్‌షా పై ప్రివెంటివ్ డిటెన్షన్ (పిడి) చట్టాన్ని అమలు చేశారు. కేసు వివరాలు ఇలా ఉన్నాయి, బాల షోరెడ్డి గతంలో హత్య, హత్యాయత్న వంటి తీవ్రమైన నేరాలలో పాల్గొన్నాడు. స్థానిక ప్రజలను కత్తులతో బెదిరిస్తూ, చిన్న చిన్న విషయాలపై గొడవలు సృష్టిస్తూ తన ఆధిపత్యాన్ని ప్రదర్శించేవాడు. ఎదురు చెప్పిన వారిపై దాడులు చేసి కత్తులతో గాయపరచడం అతని అలవాటు. 2023 నుండి 2025 మధ్య కాలంలో రెండు హత్యాయత్నాలు, ఒక దారుణ హత్యకు పాల్పడ్డాడు. ప్రతి సారి పోలీసులు అరెస్ట్ చేసినప్పటికీ, బెయిల్‌పై విడుదలై మళ్లీ నేరాలకు పాల్పడటం కొనసాగించాడు. 2025 నవంబర్ 05 న సాయంత్రం 4.00 గంటల సమయంలో జగద్గిరిగుట్ట బస్ స్టాప్ వద్ద రోషన్ కుమార్ సింగ్ అనే వ్యక్తిపై తన అనుచరులతో కలిసి కత్తులతో దాడి చేసి హత్య చేశాడు. ఈ సంఘటన ప్రజలలో తీవ్ర భయాందోళనల కు దారితీసింది, ప్రాంతంలో శాంతి భద్రతలు భంగమయ్యాయి. నిందితుడు భవిష్యత్తులో మరిన్ని నేరాలకు పాల్పడకుండా నిరోధించేందుకు సైబరాబాద్ పోలీస్ కమిషనర్ పీడీ యాక్ట్ కింద జైలుకు పంపించారు. నిందితుడి వివరాలు ఇలా ఉన్నాయి తానుగుండ్ల బాల షోరెడ్డి అలియాస్ బాద్‌షా, తండ్రి మృతిచెందిన చిన్నప్ప రెడ్డి వయస్సు, 21 సంవత్సరాలు నివాసం: సోమయ్య నగర్, జగద్గిరిగుట్ట, మేడ్చల్- మల్కాజిగిరి జిల్లా, ప్రజా భద్రతకు భంగం కలిగించే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని సైబరాబాద్ పోలీసులు తెలిపారు.

## పార్లమెంట్‌లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ బిల్లును

-అడ్డుకోవడం దుర్మార్గం..బీజేపీ నేతల తీవ్ర ఆగ్రహం



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): శేరిలింగంపల్లి నియోజకవర్గంలో మహిళా సాధికారతకు కీలకమైన పార్లమెంట్‌లో 33 శాతం రిజర్వేషన్ కల్పించే బిల్లును ప్రతిపక్షాలు అడ్డుకోవడాన్ని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి రవి కుమార్ యాదవ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ అజిత్ సేనాపతి తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..దేశ మహిళల అభివృద్ధి, రాజకీయాలలో సమాన అవకాశాల కోసం తీసుకువచ్చిన ఈ చారిత్రాత్మక బిల్లును వ్యతిరేకించడం అంటే దేశంలోని మహిళల గౌరవాన్ని అవమానించడమేనని పేర్కొన్నారు. మహిళా సాధికారతను బలోపేతం చేసే ఇలాంటి కీలక నిర్ణయాలను అడ్డుకోవడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని వారు అభిప్రాయపడ్డారు. ప్రతిపక్షాల వైఖరిని నిరసిస్తూ, శేరిలింగంపల్లి అసెంబ్లీ నియోజకవర్గంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. చందానగర్ మెయిన్ రోడ్‌లో అంబేద్కర్ విగ్రహం సమీపంలో ప్రతిపక్షాల దిష్టిబొమ్మను దహనం చేసి తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో పోటీ చేసిన కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, సీనియర్ నాయకులు, పార్టీ కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. మహిళల హక్కులను కాపాడే దిశగా బీజేపీ ఎప్పుడూ కట్టుబడి ఉంటుందని నేతలు స్పష్టం చేశారు.

## తెలంగాణ ఆత్మగౌరవాన్ని అవమానించిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ నేతల తీవ్ర నిరసన



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్య పార్లమెంట్ లో చేసిన వ్యాఖ్యలు తెలంగాణ రాష్ట్ర ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా ఉన్నాయని కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్రంగా ఖండించారు. టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ జగదీశ్వర్ గౌడ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రం సాధారణంగా ఏర్పడినది కాదని, ఇది ప్రజల దీర్ఘకాల పోరాటం, అమరుల త్యాగాల ఫలితమని స్పష్టం చేశారు. తెలంగాణ చరిత్రను అవమానించేలా వ్యాఖ్యలు చేయడం అంటే రాష్ట్ర ప్రజల గౌరవాన్ని దెబ్బతీయడమేనని ఆయన అన్నారు. ఈ వ్యాఖ్యలకు నిరసనగా శేరిలింగంపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మియాపూర్ కాంగ్రెస్, యలమంచి ఉదయ్ కిరణ్ మాట్లాడుతూ..తెలంగాణ ఆత్మగౌరవంపై ఎవరైనా దాడి చేస్తే యువత ముందుండి ప్రతిస్పందిస్తుంది. రాష్ట్ర గౌరవాన్ని కాపాడటం మా బాధ్యత. ఇలాంటి వ్యాఖ్యలు చేసిన వారు ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలి” అని హెచ్చరించారు. అదేవిధంగా, తెలంగాణ సాధనలో కాంగ్రెస్ పార్టీ కీలక పాత్ర పోషించిందని గుర్తుచేస్తూ, రాష్ట్ర అభివృద్ధి దిశగా అదే పార్టీ ముందుకు తీసుకెళ్తుందని తెలిపారు. బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్య వెంటనే తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేకపోతే ప్రజాస్వామ్య పద్ధతులలో పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని కాంగ్రెస్ నాయకులు హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువజనులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ప్రధాని మోదీ కుట్రలను తిప్పికొడదాం! ఇందిరా పార్క్ వద్ద యూత్ కాంగ్రెస్ మహా ధర్నా

హాజరైన అశ్వారావుపేట నియోజకవర్గ నాయకులు



అశ్వారావుపేట, లోకల్ గైడ్ :కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ గర్జించింది. దేశ ప్రజల ఆవేదనను తెలియజేస్తూ శనివారం హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద భారీ మహా ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మరియు నియోజకవర్గ స్థాయి యూత్ కాంగ్రెస్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వివాదాస్పద ఇండో-యూఎస్ ట్రేడ్ డీల్ ఒప్పందాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ ఒప్పందం వల్ల భారత వ్యవసాయ మార్కెట్ కుప్పకూలుతుందని, విదేశీ సంస్థల ధాటికి స్థానిక పాడి పరిశ్రమ అస్తిత్వం కోల్పోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా చిన్న తరహా పరిశ్రమలు తీవ్ర ఒత్తిడికి లోనై మూతపడే పరిస్థితి వస్తుందని మండిపడ్డారు. ప్రధాని మోదీ, ట్రంప్‌తో కుమ్మక్కై సుమారు 50 లక్షల కోట్ల రూపాయల ఒప్పందంతో దేశ ప్రయోజనాలను పణంగా పెడుతున్నారన్నారు. 140 కోట్ల భారతీయుల వ్యక్తిగత సమాచారాన్ని విదేశీ సంస్థలకు అమ్మేయడం దారుణం. ఈ ఒప్పందాలన్నీ అదానీ, అంబానీ వంటి కార్పొరేట్ శక్తులకు మేలు చేయడానికే తప్ప, సామాన్య రైతులకు ఏమాత్రం ఉపయోగపడవు అని నాయకులు ధ్వజమెత్తారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంలో వైఫల్యం చెందిన బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దించాలని యూత్ కాంగ్రెస్ శ్రేణులు నినదించారు. రైతుల పక్షపాతి అయిన కాంగ్రెస్ పార్టీని కేంద్రంలో అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ మహా ధర్నాలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు చీకటి కార్తీక్, అశ్వారావుపేట నియోజకవర్గ వైస్ ప్రెసిడెంట్ పాలకుర్తి సుమిత్, దమ్మపేట అధ్యక్షులు కాక రమేష్, చంద్రుగొండ అధ్యక్షులు చిన్నంశెట్టి మహేష్, ములకలపల్లి అధ్యక్షులు కొడిమే వంశీ పాల్గొన్నారు. వీరితో పాటు వీరాజు, వెంకటేష్, జితేంద్ర, నాగ ప్రశాంత్, శివ, వెంకీ నాయుడు తదితరులు పాల్గొని ధర్నాను విజయవంతం చేశారు.



లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

జనరల్ న్యూస్

ఆదివారం -19-ఏప్రిల్-2026

## దీప్తిశ్రీ నగర్ కాలనీలో వాటర్ కూలర్ విరాళం..
## మిరియాల ప్రీతమ్ సేవలకు ప్రశంసలు




శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్: ప్రతినిధి ప్రతినిధి కృష్ణ): దీప్తిశ్రీ నగర్ కాలనీలో ప్రజలకు ఉపయుక్తమైన సేవా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మిరియాల రాఘవ చారిటబుల్ ట్రస్ట్ తరఫున మిరియాల ప్రీతమ్ కాలనీ పార్క్‌లో వాటర్ కూలర్‌ను విరాళంగా అందజేశారు. వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని కాలనీ ప్రజలకు శుద్ధమైన, చల్లని తాగునీరు అందుబాటులో ఉండాలనే లక్ష్యంతో ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టడం విశేషం. ఈ కార్యక్రమం కాలనీ వాసుల సమక్షంలో ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. కాలనీ అధ్యక్షుడు సీతారామయ్య వాటర్ కూలర్‌ను ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకు వచ్చారు. ముఖ్య అతిథిగా హాజరైన ప్రముఖ వ్యాపారవేత్త మిరియాల రాఘవరావు ఈ సేవా కార్యక్రమాన్ని అభినందిస్తూ, సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలు మరింత విస్తరించాలని ఆకాంక్షించారు. కార్యక్రమానికి మహిళలు, యువత, వృద్ధులు సహా కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో హాజరై పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు కాలనీవాసులు మాట్లాడుతూ.. వేసవి కాలంలో తాగునీటి అవసరం ఎక్కువగా ఉంటుందని, ఇలాంటి సేవా కార్యక్రమాలు ప్రజలకు ఎంతో మేలు చేస్తాయని తెలిపారు. మిరియాల ప్రీతమ్ చేపట్టిన ఈ కార్యక్రమం ఇతరులకు ఆదర్శంగా నిలుస్తుందని కొనియాడారు. మిరియాల ప్రీతమ్ మాట్లాడుతూ..ప్రజల అవసరాలను గుర్తించి సేవా కార్యక్రమాలు నిర్వహించడం తమ ట్రస్ట్ ప్రధాన లక్ష్యమని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఆరోగ్యం, విద్య, ప్రాథమిక అవసరాల రంగాలలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు ప్రకాష్ వర్మ, రీటా, సునీల్ రాజు, రాజు హనుమంతరావు, రవి, కవి రాజ్, సుమన్ రెడ్డి, సాయినాథ్ రెడ్డి, నారాయణ, సురేష్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సేవా కార్యక్రమానికి కాలనీ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ, మిరియాల ప్రీతమ్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఘనంగా నందు నామాజీ జన్మదిన వేడుకలు



నారాయణపేట ఏప్రిల్ 18(లోకల్ గైడ్:: కేంద్ర ప్రభుత్వ అదనపు న్యాయవాది,నారాయణపేట బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు,మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందు నామాజీ జన్మదిన వేడుకలను న్యాయవాదులు,బిజెపి నాయకులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు శాలువా లతో సన్మానించి మిఠాయిలు తినిపించి అభినందనలు తెలిపారు.అలాగే బిజెపి నాయకులు నందు నామాజీ నీ జన్మదిన సందర్భంగా ఆయన కార్యాలయంలో శాలువాలతో సన్మానించి మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ



కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు ఆపిరెడ్డిపల్లి రాము,లక్ష్మప్ప,బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి వడ్డే దత్తు,నాయకులు మొగుల ప్ప,ఉమాకాంత్ పాల్గొనగా బార్ అసోసియేషన్ కార్యా లయంలో జరిగిన కార్యక్ర మంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు దామోదర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి చెన్నారెడ్డి, న్యాయవాదులు అమెరొద్దీ న్ ,భీమిరెడ్డి,కూర్మన్న గౌడ్, లక్ష్మీపతి గౌడ్,క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నెరవేరిన విఠలాపూర్ రైతుల కల



నారాయణపేట ఏప్రిల్ 18(లోకల్ గైడ్::దామరిగిద్ద మండలం విఠలాపూర్ రైతుల లో ఓల్టేజీ సమస్యతో ఎంతో కాలంగా బాధలు పడుతూ వచ్చారు.నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి చొరవతోవిఠలాపూర్ లో 33/11 కే.వి సబ్ స్టేషన్ ను ప్రారంభించ డంతో రైతుల కల నెరవేరిం ది.దామరగిద్ద మండలంలోని విఠలాపూర్ గ్రామంలో శనివా రం నారాయణ పేట్ ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణికా రెడ్డి ఆదేశాలతో 33/11 కే.వి సబ్ స్టేషన్ ను గ్రామ సర్పంచ్ హనుమంతు, మార్కెట్ కమిటీ చైర్మన్ సదాశివరెడ్డి లు ప్రారంభించారు. ఈ సందర్భంగా నారాయణపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ కుంభం శివకుమార్ రెడ్డి , విద్యుత్ శాఖ ఎస్సీ నవీన్ కుమార్ తో కలిసి పాల్గొన్నారు.వారు మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల విఠలాపూర్ రైతుల కళ ఈరోజుతో నెరవేరిందన్నారు. గతంలో విద్యుత్ సమస్యల తో రైతులు సమస్యలు ఎదు ర్కొనే వారని నేటి నుంచి ఆ సమస్య తీరనుందని శివ కుమార్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షులు బాల్ రెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్ ఈదప్ప, మార్కెట్ కమిటీ డైరెక్టర్ శరణప్ప, దామరగిద్ద సర్పంచ్ కనికి రెడ్డి, శరన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఫిట్మెంట్ తో పిఆర్సి జూన్ 2 వరకు తేల్చాలి
## పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు పుల్గం దామోదర్ రెడ్డి




నారాయణపేట ఏప్రిల్ 18: (లోకల్ గైడ్: ఉద్యోగ, ఉపాధ్యాయుల 51 శాతం ఫిట్మెంట్,పి ఆర్ సి జు 2లోగా తేల్చాలని పి ఆర్ టి యు పుల్గం దామోదర్ రెడ్డి ప్రభుత్వానికి అల్టిమేటం ఇచ్చారు.శుక్రవారం నారా యణపేట జిల్లా కొత్తపల్లి మండలం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానో పాధ్యాయులు ఆంజనేయ రెడ్డి ఉద్యోగ విరమణ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా పి అర్ టి యు టిఎస్ రాష్ట్ర అధ్యక్షులు పుల్గం దామోదర్ రెడ్డి ,రాష్ట్ర మాజీ అధ్యక్షులు పేరి వెంకట్ రెడ్డి హాజరై వారి దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రెండవ పిఆర్సి నీ ప్రకటించ డంలో 30 నెలలుగా కాల యాపన చేయడం ఉద్యోగ ఉపాధ్యాయులకు ఇబ్బంది కరంగా మారిందని అన్నా రు.ఇప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం పైన తమకు నమ్మకం ఉంద ని జూన్ రెండులోగా 51 శాతం ఫిట్మెంట్ తోన పి ఆర్ సి ప్రకటించాలని పెండింగ్ బిల్లులను ఒకే దఫాలో చెల్లిం చాలని మేనిఫెస్టోలో ప్రకటిం చిన విధంగా కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమును రద్దుచేసి ఓపిఎస్ ను అమలు చేయా లని డిమాండ్ చేశారు.క్రితం నెలలో క్యాబినెట్లో తీసుకున్న నిర్ణయం మేరకు మే ఒకటి లోగా అన్ని హాస్పిటల్ లో నగదు రహిత హెల్త్ కార్డులు అమలయేలా చర్యలు తీసు కోవాలని అన్నారు. సమస్య ల పరిష్కారం కోసము ఉద్యమము తీవ్ర రూపము దాల్చకముందే ప్రభుత్వము పరిష్కరించాలని అన్నారు. అదేవిధంగా ప్రస్తుతము ఉపాధ్యాయులుగా కొనసా గుతూ టెట్ ఉత్తీర్ణత సాధిం చిన వారికి ప్రత్యేకంగా టెట్ నిర్వాహణ కోసమో ప్రయత్నాలు జరుగుతున్నా యని ఉపాధ్యాయులకు భరోసా ఇచ్చారు. అదేవిధం గా తెలంగాణ రాష్ట్ర ప్రజలు వారి పిల్లలను ప్రభుత్వ పాఠ శాలలోనే చేర్పించి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని దీని కోసం యావత్ ఉపాధ్యాయ లోకం చక్కగా పనిచేస్తుందని అన్నారు. పి ఆర్ టియు సంఘం కార్యకర్తల అభీష్ట ము మేరకు పనిచేస్తుందని అందుకే ఎన్ని కార్యక్రమాలు ఉన్నా క్రమశిక్షణ గల కార్య కర్త ఆంజనేయ రెడ్డి ఉద్యోగ విరమణ కార్యక్రమానికి రావ డం జరిగిందని అన్నారు. మాజీ రాష్ట్ర అధ్యక్షులు పేరు వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ఆంజనేయ రెడ్డి పి అర్ టి యు సంఘానికి మంచి కార్యకర్త అని వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్ర మంలో జిల్లా అధ్యక్షులు వై జనార్దన్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి వెంకటరెడ్డి,మాజీ అధ్యక్షులు నరసింహారెడ్డి, కొత్తపల్లి మండల విద్యాధి కారి ఆర్ అంజనేయులు, దామరగిద్ద మండల విద్యా ధికారి కృష్ణారెడ్డి, గుండుమల మండల విద్యాధికారి శేఖర్ రెడ్డి, కొత్తపల్లి, మద్దూర్, గుండుమల్, కోస్గి, దామరగి ద్ద మండల బాధ్యులు శ్రీనివా స్ గౌడ్,భీమేష్, ప్రకాష్ గౌడ్, అనంతయ్య భాస్కర్, సూర్య ప్రకాష్, శ్రీకాంత్, సత్యనారా యణ రెడ్డి,జిల్లా అసోసియే ట్ అధ్యక్షులు కే శ్రీనివాస్, జిహెచ్ఎంలు సత్యనారా యణ, నీలిమ,పెద్ద మొత్తం లో ఉపాధ్యాయులు పాల్గొ న్నారు.

# రోడ్డు భద్రతా నియమాలు పాటిద్దాం.. ప్రమాదాలను నివారిద్దాం

ట్రాఫిక్ రూల్స్ పాటించ డం మన సామాజిక బాధ్యత.

జోగులాంబ జోన్ డీఐజీ ఎల్.ఎస్. చౌహాన్

రోడ్డు భద్రతపై కదం తొక్కిన నారాయణపేట జిల్లా పోలీసులు.

హెల్మెట్ అవగాహనకు పట్టణంలో భారీ బైక్ ర్యాలీ.



నారాయణపేట ఏప్రిల్ 18:(లోకల్ గైడ్:రోడ్డు భద్రత నియమాలు పాటించి ప్రమాదాలు నివారిద్దామని గద్వాల జోగులాంబ జోన్ 07 డి



ఐ జి ఎల్ ఎస్ చౌహాన్ ప్రజలకు పిలుపు నిచ్చారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా నారాయణపేట జిల్లా కేంద్రంలో శనివారం అరయవ్ అలైన్' కార్యక్రమం కింద రోడ్డు భద్రతపై ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యం లో ద్విచక్ర వాహనాలతో హెల్మెట్ ధరించి భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ ద్వారా హెల్మెట్ ధరించడం, ట్రాఫిక్ నియమా లు పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ప్రజలు, వాహ నదారులకు సందేశం అందిం చారు.ఈ ర్యాలీలో జోగులాం బ జోన్-07 డీఐజీ ఎల్.ఎస్. చౌహాన్ , జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ తో పాటు జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ ర్యాలీ మార్కెట్ యార్డ్ నుంచి ప్రారంభమై అంబే ద్కర్ చౌరస్తా, సత్యనారా యణ చౌరస్తా, యాద్గిర్ రోడ్డు, పాత బస్టాండ్, సెంటర్ చౌక్ మీదుగా శ్రీ గార్డెన్ వరకు కొనసాగింది. అనంతరం శ్రీ గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డీఐజీ ఎల్.ఎస్. చౌహాన్ మాట్లా డుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా అరయవ్ అలైన్ కార్యక్రమం ద్వారా రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసు శాఖ ఆధ్వర్యంలో విస్తృత అవగా హన కార్యక్రమాలు నిర్వహి స్తున్నట్లు తెలిపారు. దేశవ్యా ప్తంగా ప్రతి సంవత్సరం లక్ష లాది మంది రోడ్డు ప్రమా దాల్లో ప్రాణాలు కోల్పోతు న్నారని, ట్రాఫిక్ నియమాలు కచ్చితంగా పాటిస్తేనే ఈ ప్రమాదాలను తగ్గించవచ్చని ఆయన పేర్కొన్నారు. వాహ నదారులు తమ ప్రాణ భద్రత కోసం హెల్మెట్, సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని, మద్యం తాగి వాహనాలు నడపరాదని, మితిమీరిన వేగంతో వాహనాలు నడ పరాదని, చిన్న నిర్లక్ష్యం కూడా పెద్ద ప్రమాదాలకు దారి తీస్తుందని తెలిపారు. విద్యార్థులు తమ తమ కుటుంబ సభ్యులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించాలని కోరారు. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ ప్రజలు ఇంటి నుండి వెళ్లి మళ్లీ సురక్షితంగా ఇంటికి చేరుకోవడమే ఈ' కార్యక్రమం ప్రధాన ఉద్దేశ మని తెలిపారు. యువత సమాజంలో మార్పు తీసుకు రావడానికి ముందుకు రావా లని, హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగాన్ని అలవాటు చేసుకోవాలని సూచించారు.అలాగే జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ మాట్లాడుతూ నారాయణపేట జిల్లాలో ప్రతి సంవత్సరం 100కు పైగా రోడ్డు ప్రమాదాల్లో మరణాలు సంభవిస్తున్నాయని తెలిపా రు. ఈ సంఖ్యను తగ్గించా లంటే ప్రతి ఒక్కరు డిఫెన్స్ డ్రైవింగ్ అలవాటు చేసుకో వాలని, డ్రైవింగ్ సమయం లో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. రోడ్డు భద్రతను దైనందిన జీవితంలో భాగం గా చేసుకోవాలని, ట్రాఫిక్ నియమాలు తప్పనిసరిగా పాటించాలని కోరారు. హెల్మెట్, సీట్ బెల్ట్ విని యోగం ప్రమాదాల నివార ణలో కీలకమని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా జిల్లా వ్యాప్తంగా నిరంతర అవగా హన కార్యక్రమాలు కొనసా గిస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ రోజు జీరో ఎన్‌ఫోర్స్‌మెంట్ (విథౌట్ చాలన్)తో కేవలం అవగా హన కార్యక్రమం మాత్రమే నిర్వహిస్తున్నామని, వాహన దారులు స్వచ్ఛందంగా నియమాలు పాటించాలని కోరారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రియాజ్ హుల్ హక్, డీఎస్పీ లు నల్లపు లింగయ్య, మహేష్, సీఐలు శివశంకర్, సైదులు, భగవంత్ రెడ్డి, ఆర్.ఐ. విజయ్ భాస్కర్, ఆర్టీవో నెంబర్ పోషల్ రాజేష్, కౌన్సిలర్ మహేష్, ఎస్ఐలు వెంకటేశ్వర్లు, రాజు, రమేష్, సతీష్ రెడ్డి , వెంకటేష్ గౌడ్, నరేష్, బాలరాజు, పోలీసు సిబ్బంది,యువకులు,విద్యార్థులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉప ఎన్నిక పోలింగ్ సరళి,
## బందోబస్తు ఏర్పాట్లను పరిశీ లించిన జిల్లా ఎస్పీ వినీత్



నారాయణపేట ఏప్రిల్ 18(లోకల్ గైడ్::నారాయణపేట జిల్లా మక్తల్ మున్సిపాలిటీ 6వ వార్డుకు శనివారం జరిగిన ఉప ఎన్నిక పోలింగ్ సరళి, బందోబస్తును జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ పరిశీలించారు.ఆరో వార్డు మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా కొన సాగుతున్నాయని జిల్లాఎస్పీ డాక్టర్ వినీత్ తెలిపారు. మక్తల్ మున్సిపాలిటీ పరిధి లోని చందాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను ఎస్పీ స్వయంగా సందర్శించి, ఎన్నికల సరళి ,పోలీసు బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా ఎన్నికల అధికారులతో మాట్లాడిన ఎస్పీ, పోలింగ్ ప్రక్రియ పారదర్శకంగా, ఎలాంటి అంతరాయం లేకుండా సజావుగా సాగాలని సూచించారు. గతంలో ఆరో వార్డు ఎన్నికల అభ్యర్థి మరణం కారణంగా ఈ వార్డుకు తిరిగి ఎన్నికలు నిర్వహిస్తున్న నేపథ్యంలో, ప్రతి దశలో అప్రమత్తంగా వ్యవహరించాలని పోలీసు సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.ఓటు వేయడానికి వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సదుపాయాలు కల్పించాలని, పోలింగ్ కేంద్రాల వద్ద క్యూ లైన్లు సక్రమంగా నిర్వహించాలని సూచించారు. వృద్ధులు, మహిళలు, దివ్యాంగులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించ డంపై దృష్టి సారించాలని తెలిపారు.ఎన్నికలు పూర్త య్యే వరకు జిల్లా పోలీసు శాఖ హై అలర్ట్‌లో కొనసాగా లని, శాంతిభద్రతలను కాపాడడంలో ప్రతి పోలీసు అధికారి, సిబ్బంది బాధ్యత గా వ్యవహరించాలని ఎస్పీ స్పష్టం చేశారు. ప్రజలు కూడా సహకరించి ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరగడానికి తోడ్పడాలని కోరారు.మక్తల్ సీఐ రామ్ లాల్, ఎస్ఐ భాగ్యలక్ష్మి రెడ్డి తదితరులు, పోలీసు సిబ్బం ది ఈ పరిశీలనలో పాల్గొన్నా రు.

## పి ఆర్ టి యు లో సభ్యత్వం ఒక వరం

మృతి చెందిన ఉపాధ్యాయుని కుటుంబానికి లక్ష ఆర్థిక సహాయం



నారాయణపేట ఏప్రిల్ 18(లోకల్ గైడ్::పి ఆర్ టి యూలో సభ్యత్వం ఉండడం వరమని ఉపాధ్యా యులుభావిస్తున్నారు.శనివారం పి ఆర్ టి యు గుండు మాల్ శాఖ లో సభ్యత్వం చేసిన సీనియర్ అసిస్టెంట్ అంబిబాయ్ గుండుమాల ఉన్నత పాఠశాలలో పని చేస్తూ గత సంవత్సరం అనారోగ్యంతో మృతి చెంద డం జరిగింది. పి ఆర్ టి యు సభ్యత్వం కలిగి ఉండడం వల్ల ఇన్సూరెన్స్ కింద లక్ష రూపాయలు చెక్కును వారి కుటుంబ సభ్యులకు శనివా రం ఆ సంఘం నారాయణ పేట జిల్లా అధ్యక్ష కార్యద ర్శులు యాదగిరి జనార్దన్ రెడ్డి,పల్లె వెంకటరెడ్డి, గుండు మాల్ శాఖ అధ్యక్షుడు ప్రకాష్ గౌడ్,కార్యదర్శి అనంతయ్య, నరసింహులులి గారి ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు పులగం దామో దర్ రెడ్డి అందజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ అధ్యక్షుడు పేరి వెంకట్ రెడ్డి, నారాయణపేట జిల్లా మాజీ అధ్యక్షుడు నర్సింహారెడ్డి జిల్లా కార్యదర్శి ఆంజిల య్య , రాష్ట్ర అసోసియేట్ శ్రీనివాస్, మద్దూరు మండల అధ్యక్ష కార్యదర్శులు భాస్కర్ సూర్యప్రకాష్ కొత్తపల్లి అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాస్ భీమేష్, మరియు వివిధ మండలాల అధ్యక్ష కార్యదర్శులు ప్రాథమిక సభ్యులు పాల్గొన్నారు

## మొట్లగూడెం లో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

-సర్పంచ్ పొడుగు పెంటయ్య



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, ఏప్రిల్ 18 : సింగరేణి మండలం మొట్లగూడె గ్రామపంచాయతీ, చింతలపాడు గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో బాధపడి ఆసుపత్రిలో చికిత్స పొందిన బోడ హేమ్లి కి రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను గ్రామ సర్పంచ్ పొడుగు పెంటయ్య చేతులమీదుగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ పెంటయ్య మాట్లాడుతూ ఆపద సమయంలో ఉన్న పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక వరం లాంటిదని పేర్కొన్నారు...మన నియోజకవర్గ ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ సహకారం తో నిరుపేదలకు వైద్య ఖర్చుల నిమిత్తం ప్రభుత్వం ఈ ఆర్థిక సాయాన్ని అందిస్తోందని , దీనిని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. చికిత్స కోసం సొంతంగా ఖర్చు చేసిన వారు అవసరమైన పత్రాలతో దరఖాస్తు చేసుకుంటే ప్రభుత్వం నుండి తగిన సహాయం అందుతుందని గ్రామ పంచాయతీ ప్రజలకు విన్నవించినాడు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ తాటి రామారావు , టీపీసీసీ వైరా అసెంబ్లీ సోషల్ మీడియా కో - ఆర్డినేటర్ కనకం పవన్ కళ్యాణ్ , మాజీ వార్డు సభ్యులు సూరబాక శ్రీను , గ్రామస్థులు పాల్గొన్నారు.

## మియాపూర్ పోలీసుల
## చాకచక్యంతో చైన్ స్నాచింగ్ నిందితుడిని అరెస్టు

-ఏసిపి కూకట్ పల్లి జోన్ సైబరాబాద్




సైబరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): మియాపూర్ పోలీస్ స్టేషన్ సిబ్బంది చాకచక్యంగా వ్యవహరించి చైన్ స్నాచింగ్ కేసులో నిందితుడిని అరెస్ట్ చేశారు. అరెస్ట్ చేసిన నిందితుడు కొత్తకోట గోవిందరావు (28), వృత్తి క్యాబ్ డ్రైవర్. అతను బోరబండలో నివసిస్తూ, స్వగ్రామం శ్రీకాకుళం జిల్లా తిద్దిమి గ్రామం. కేసు వివరాలు ఇలా ఉన్నాయి, ఏప్రిల్ 12న గణపతిరాజు సత్యవాణి (65) ఉదయం మార్నింగ్ వాక్ కోసం హుడా పార్క్‌కు వెళ్లి తిరిగి వస్తున్న సమయంలో స్వస్తిక్ హాస్పిటల్ సమీపంలో పూలు కోస్తుండగా, బైక్‌పై వచ్చిన అపరిచిత వ్యక్తి వెనుక నుండి దాడి చేసి ఆమె మెడలోని మంగళసూత్రాన్ని లాక్కొని పరారయ్యాడు. ఈ ఘటనలో ఆమెకు స్వల్ప గాయాలయ్యాయి. బాధితురాలు వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసుల చర్యలు, ఫిర్యాదు అందుకున్న వెంటనే మియాపూర్ పోలీసులు సాంకేతిక ఆధారాల ఆధారంగా విచారణ చేపట్టి, నేరానికి ఉపయోగించిన బైక్ నంబర్‌ను ట్రేస్ చేసి నిందితుడిని గుర్తించారు. అనంతరం అతని నివాసానికి వెళ్లి అరెస్ట్ చేసి, కేసుకు సంబంధించిన ఆస్తిని స్వాధీనం చేసుకున్నారు. మోడ్ ఆఫ్ ఆపరేషన్ నిందితుడు సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో ఒంటరిగా కనిపించే మహిళలను టార్గెట్ చేసుకొని చైన్ స్నాచింగ్‌కు పాల్పడేవాడు. దొంగిలించిన బంగారాన్ని అమ్మి వచ్చిన డబ్బును వ్యక్తిగత అవసరాలకు ఖర్చు చేసేవాడు. మియాపూర్, అమీన్పూర్ ప్రాంతాలలో ఇటువంటి నేరాలు చేసినట్లు పోలీసులు తెలిపారు. స్వాధీనం చేసుకున్న, రోల్డ్ గోల్డ్ చైన్స్- 2, పోలీసుల ప్రశంసలుఈ కేసును వేగంగా ఛేదించిన మియాపూర్ పోలీస్ సిబ్బందిని ఉన్నతాధికారులు అభినందించారు. బహిరంగ ప్రదేశాలలో భారమైన బంగారు ఆభరణాలు ధరించకుండా ఉండాలి, ఒంటరిగా ప్రయాణించే సమయంలో అప్రమత్తంగా ఉండాలి, గొలుసులను దుపట్టా, చీర పల్లూ లేదా స్కార్ఫ్‌లో దాచుకోవాలి, అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి.

## శివరాం పల్లి వీకర్ సెక్షన్ కాలనీలోని
## అంగన్వాడి కేంద్రంలో ఫ్యాన్ల పంపిణీ




రాజేంద్ర నగర్, ( లోకల్ గైడ్ ): సేవ చేయడంలోని ఆనందం మరెక్కడ దొరకదని బిజెపి రాజేంద్ర నగర్ సర్కిల్ నాయకులు గుడిసె యాదయ్య అన్నారు. ఎంతకాలం బతికామన్నదీ కాదు.... మనం ఏమిచేశామన్నదీ ముఖ్యమన్నారు. శుక్రవారం రాజేంద్ర నగర్ సర్కిల్ శివరాం పల్లి వీకర్ సెక్షన్ కాలనీలోని అంగన్వాడీ కేంద్రంలో రెండు ఫ్యాన్లను పంపిణీ చేశారు. అంగన్వాడీ కేంద్రంలో ఫ్యాన్లు లేక చిన్నారులు ఉక్కపోతతో ఇబ్బంది పడుతున్నట్లు నేషనల్ అంబేద్కర్ సేన రాజేంద్ర నగర్ నియోజకవర్గం ఇంచార్జీ పంబాల రాజు తన దృష్టికి తేవడంతో తన వంతు సహాయంగా ఈ రోజు రెండు ఫ్యాన్లను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జగ్జీవన్ రామ్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ అధ్యక్షులు దాసరి రమేష్, రాజేంద్రనగర్ అంబేద్కర్ యువజన అధ్యక్షులు గొడుగు సంజీవ, శివాజీ పొదుపు సంఘం అధ్యక్షులు శివకుమార్ , అంగన్వాడి టీచర్ ఎం జ్యోతి, అంగన్వాడి సహాయకురాళ్లు సంగీత, సుశీల తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఊరట --
## కొనుగోలు కేంద్రాల ప్రారంభం, మద్దతు ధరలతో లాభం



సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ తెలంగాణ) ఏప్రిల్18:బెజ్జంకి మండలంలోని పలు గ్రామాలను సందర్శించిన స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ శనివారం రైతులకు ఊరటనిచ్చే విధంగా వ్యవసాయ కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. వడ్లూరు గ్రామంలో మక్కల కొనుగోలు కేంద్రాన్ని, బెజ్జంకి కేంద్రంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రైతులు పండించిన పంటలకు సరైన ధరలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. మధ్యవర్తుల అవసరం లేకుండా రైతులు నేరుగా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు తమ పంటను విక్రయించవచ్చని సూచించారు.ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తోందని, వ్యవసాయం లాభదాయకంగా మారేందుకు అన్ని విధాలా సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పులి క్రిష్ణ, మాజీ ఎంపిపి ఒగ్గు దామోదర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులురత్నాకర్ రెడ్డి, సర్పంచ్ బొల్లం శ్రీధర్ నాయకులు ఐలేని శ్రీనివాస్ రెడ్డి, వివిధ గ్రామ సర్పంచులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రాన్ని రోడ్డు ప్రమాద రహిత రాష్ట్రంగా మార్చేందుకు కృషి
# రాష్ట్ర రవాణా,బి.సి.సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

- అరైవ్ అలైవ్ కార్యక్రమానికి హాజరైన మంత్రి
- ప్రమాదాల నివారణకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచన




మహబూబ్ నగర్ ఏప్రిల్ 19 (లోకల్ గైడ్ ప్రతినిధి జీవి గౌడ్)తెలంగాణ రాష్ట్రాన్ని రోడ్డు ప్రమాద రహిత రాష్ట్రంగా మార్చేందుకు పెద్ద ఎత్తున ఆరైవ్ అలైవ్ కార్యక్రమం ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర రవాణా,బి.సి.సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారుప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం లో భాగంగా రోడ్డు రవాణా బి . సి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ , రాష్ట్ర పశు, సంవర్ధక మత్స్య, యువజన సర్వీసులు, క్రీడల శాఖా మంత్రి వాకిటి శ్రీహరితో కలిసి మహబూబ్ నగర్ జిల్లా లోని పంచవటి విద్యాలయంలో శనివారం నిర్వహించిన " అరై వ్ అలైవ్" రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం లో భాగంగా పాల్గొన్నారు.తొలుత ఎం.వి.ఎస్డిగ్రీ కళాశాల నుండి పంచవటి విద్యాలయం వరకు హెల్మెట్ పై అవగాహన కల్పిస్తూ వాహన దారులతో కలిసి బైక్ ర్యాలీ లో మంత్రులు పొన్నం, వాకిటి శ్రీహరి లు పాల్గొన్నారు.పంచవటి విద్యాలయం కు చేరుకున్న మంత్రులుపంచవటి విద్యాలయలో విద్యార్థులు ఏర్పాటు చేసిన మానవహారాన్ని సందర్శించి 'రోడ్డు నిబంధనలను పాటిస్తాం, ప్రమాదాలను నివారిస్తాశీ అని నినాదం చేస్తూ విద్యార్థులకు అవగాహన కలిగించారు. తదుపరి పంచవటి విద్యాలయంబ్లో రోడ్ సేఫ్టీ అవేర్నెస్ లో భాగంగా హెల్త్ క్యాంప్, ఐ క్యాంప్ ను మంత్రులు ప్రారంభించారు.. సిపిఆర్ పై అవగాహన కల్పించారు..విద్యాలయం లో నూతనంగా ఏర్పాటు చేసిన చిల్డ్రన్ ట్రాఫిక్ అవేర్నెస్ పార్క్ ను మంత్రులు ప్రారంభించారు. ఈ సందర్భంగా చిల్డ్రన్ ట్రాఫిక్ అవేర్నెస్ పార్క్ లో ట్రాఫిక్ రూల్స్ సిగ్నల్స్ ,జీబ్రా క్రాసింగ్ ,స్కూల్ హాస్పిటల్ జోన్,యూటర్న్ తదితర వాటిపై విద్యార్థులు అవగాహన కల్పించారు..అనంతరం పంచవటి విద్యాలయం విద్యార్థిని విద్యార్థులు రోడ్డు ప్రమాదాలు జరిగితే కుటుంబాలు పడే ఇబ్బందులు, ఇంటి పెద్దను కోల్పోతే పిల్లలు పడే కష్టాల పై నృత్యాల ద్వారా రోడ్డు భద్రత నిబంధనలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని రోడ్డు ప్రమాద రహిత రాష్ట్రంగా మార్చేందుకు ప్రజల భాగస్వామ్యంతో పెద్ద ఎత్తున "అరైవ అలైవ్" అనే నినాదంతో రోడ్డు భద్రతా, ట్రాఫిక్ నిబంధనల మీద అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు ప్రతిరోజు రహదారులపై ఎన్నో ప్రమాదాలు జరుగుతున్నాయని ,వేలాదిమంది వారి విలువైన ప్రాణాలను కోల్పోతున్న విషయాన్ని మనం ప్రతిరోజు పత్రికల్లో చూస్తున్నామని అన్నారు. అందుకే ఈ రోడ్డు ప్రమాదాలను నివారించడానికి రాష్ట్ర ప్రభుత్వం " అరైవ్ అలైవ్ " అనే నినాదంతో, రోడ్డు రవాణా శాఖ, పోలీసు శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఏప్రిల్ 13 నుండి 18 వరకు పెద్ద ఎత్తున రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాన్ని చేపట్టిందని గుర్తు చేశారు. రోడ్డు ప్రమాదాల కారణంగా ఎన్నో కుటుంబాలు ఆర్థికంగా దెబ్బతింటున్నాయని, వారి జీవితాలు రోడ్డున పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిని దృష్టిలో పెట్టుకొని తెలంగాణ ప్రజా ప్రభుత్వం అన్ని విధాల సామ దాన ,భేద, దండ రూపాల్లో రోడ్డు ప్రమాదాలను నివారించడానికి నడుం కట్టిందని తెలిపారు. దీనికి అనుగుణంగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలు పోలీస్,రవాణా శాఖ ద్వారా పెద్ద ఎత్తున నిర్వహిస్తుందని తెలిపారు. ప్రజల భాగస్వామ్యం లేకుండా ఏ కార్యక్రమం విజయవంతం కాదు అందుకే రాష్ట్ర ప్రభుత్వం ప్రజల భాగస్వామ్యంతో ఈ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించి ప్రజలలో రోడ్డు భద్రత పై విస్తృత ప్రచారం చేస్తుందని తెలిపారు. ప్రమాదంలో గాయపడిన వారిని మొదటి 'గోల్డెన్ అవర్లో' హాస్పిటల్కు చేర్చి వారి ప్రాణాలను కాపాడిన వారికి గుర్తించి "రహవీర్" పథకం కింద ప్రభుత్వం పారితోషికాన్ని అందిస్తుందని అన్నారు. గతంలో ఎక్కడైనా రోడ్డు ప్రమాదం జరిగితే కేసుల భయంతో ఎవరు పట్టించుకోకపోయేది. ఇప్పుడు ప్రమాదం జరిగిన మొదటి గంటలో హాస్పిటల్ కి చేర్పిస్తే 25 వేల పారితోషికం తో రహవీర్ అవార్డు అందిస్తుంది అని అన్నారు. సంవత్సరంలో ఒక్కరు ఐదు సార్లు ఈ అవార్డు పొందవచ్చు. రోడ్డు రవాణా శాఖ అధికారులు, పోలీస్ శాఖ అధికారులు ఈ పథకం గురించి విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు.విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కల్పించడానికి యునిసెఫ్ సహకారంతో పాఠశాలలో చిల్డ్రన్ ట్రాఫిక్ అవేర్నెస్ పార్క్ ఏర్పాటు చేస్తున్నాం అని అన్నారు.విద్యా సంవత్సరం ప్రారంభమైన తర్వాత మేము రోడ్డు నిబంధనలు పాటిస్తామని హామీ పత్రాన్ని తీసుకురావాలను యోచిస్తున్నామని, దీని వల్ల కొంత మార్పు జరుగుతుందని భావిస్తున్నాం అని అన్నారు. ప్రతి ఒక్కరు బాధ్యత గా రహదారి భద్రత పాఠ్యాంశం నేర్చుకోవాలి అన్నారు.ప్రమాదాలను నివారించడానికి అధికారులు యువతకు, విద్యార్థులకు, ప్రజలకు ట్రాఫిక్ నిబంధనలపై రోడ్డు భద్రత నియమాలపై తరచుగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.ప్రతి నెల జిల్లా కలెక్టర్ నేతృత్వంలో, అధికారులు, ప్రజా ప్రతినిధులు, జాతీయ రహదారులపై గుర్తించిన బ్లాక్ స్పాట్లను సందర్శించి అక్కడ సైన్ బోర్డులను ఏర్పాటు చేసి ట్రాఫిక్ నిబంధనలపై, రోడ్డు భద్రత నియమాలపై పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. ఇది ఒక సామాజిక కార్యక్రమం, దీనిని అందరం బాధ్యతగా నిర్వహించాలి. రోడ్డు రవాణాశాఖ అధికారులు, పోలీస్ శాఖ అధికారులు తరచూ వాహనాల తనిఖీలు చేయాలని, డ్రైవింగ్ లైసెన్సులను తనిఖీ చేయాలని, నిబంధనలు పాటించనీ వారికి అవగాహన కలిగించి, అన్నివిధాలుగా ప్రజలు రోడ్డు భద్రత నియమాలను పాటించే విధంగా చర్యలను తీసుకోవాలని సూచించారు.రాష్ట్ర పశు సంవర్ధక,పాడి అభివృద్ధి,మత్స్య ,క్రీడలు,యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీ హరి మాట్లాడుతూ,మనకు తెలియకుండా జరిగేది ఆక్సిడెంట్, తెలిసి జరిగేది నిర్లక్ష్యం. ప్రమాదాలకు ప్రధాన కారణం అతివేగం, నిర్లక్ష్యపు డ్రైవింగ్ అని అన్నారు. రోడ్డు ప్రమాదాల్లో చనిపోతే కుటుంబాలకు, తల్లిదండ్రులకు తీరని శోకం అని, పిల్లలకు కొత్త బండి కొని ఇచ్చేముందు పెద్దలు ఖచ్చితంగా తగు జాగ్రత్తలు చెప్పాలి అన్నారు.హెల్మెట్ పెట్టుకోవాలి, నిదానంగా జాగ్రత్తగా నడపాలని పిల్లలకు సూచించాలి .రోడ్డు ప్రమాదాల వలన చాలా కుటుంబాలు రోడ్డున పడ్డాయి అని, నందమూరి హరికృష్ణ, కోమటి రెడ్డి వెంకట రెడ్డి ,కోట శ్రీనివాసరావు,బాబు మోహన్, అజాహరుద్దీన్ కుమారులు రోడ్డు ప్రమాదాల్లో మరణించారు అని తెలిపారు.మీ అజాగ్రత్త డ్రైవింగ్ వల్ల మీ మీద ఆధార పడి ఉన్న కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. అరైవ్ అలైవ్ అంటే బ్రతికి గమ్యం చేరుకోండి అనేది మంచి నినాదం అని అన్నారు. మీరు అంతగా స్పీడ్ గా వెళ్లాలనుకుంటే గ్రౌండ్ లో పరుగెత్తశీడి. మిల్కా సింగ్ స్ఫూర్తి తో విజయం సాధించండి కానీ వాహనాలు అతి వేగంగా నడిపి ప్రాణాలు కోల్పోవద్దని అన్నారు.భారత దేశం లో సంవత్సరానికి సుమారు 4 లక్షల 70 వేల ఆక్సిడెంట్లు జరిగితే దాదాపు 1లక్షా 50 వేల మంది చనిపోతున్నారు. 3 లక్షల మంది అంగవైకల్యం పొందుతున్నారు మంత్రి శ్రీహరి తెలిపారు. శాసన మండలి సభ్యులు కూచు కుళ్ళ దామోదర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వం చేపట్టిన రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం ఎంతో గొప్ప కార్యక్రమం అని, దీన్ని ప్రజల సహకారంతో విస్తృతంగా ప్రచారం చేసి ప్రజల్లో అవగాహన కల్పించాలని అన్నారు. రహదారి ప్రమాదాలు ముఖ్యంగా అతివేగం, హెల్మెట్ లేమి, సీట్ బెల్ట్ ధరించకపోవడం, మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ఎక్కువ సంభవిస్తున్నాయని అన్నారు. ట్రాఫిక్ పోలీస్ రవాణా శాఖ తరచూ వాహనాల తనిఖీలను నిర్వహించి రోడ్డు భద్రత నియమాలపై ఆగాన కల్పించాలని కోరారు.

దీనివల్ల 50 నుండి 70 శాతం రోడ్డు ప్రమాదాలు తగ్గొచ్చని అన్నారు. రాష్ట్ర రవాణా శాఖ కమిషనర్ ఇలంబర్తి మాట్లాడుతూ, దేశంలో ప్రతిరోజు 70 నుంచి 80 మంది గుండె పోటుతో మరణిస్తుంటే దాదాపుగా 400 మంది రోడ్డు ప్రమాదాల వల్ల మరణిస్తున్నారని అన్నారు. గత సంవత్సరం తెలంగాణలో 7వేలకు పైగా ప్రజలు రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారని అన్నారు. వీటికి నివారించడానికి తెలంగాణ రోడ్డు రవాణా శాఖ పెద్ద ఎత్తున అరైవ్ అలైవ్ అనే నినాదంతో అవగాహన కల్పించడం, రోడ్డు నియమ నిబంధనలను కచ్చితంగా అమలు చేయడం జరుగుతుందని అన్నారు. ప్రజలందరూ ట్రాఫిక్ నియమాలను రోడ్డు భద్రత నిబంధనలను పాటించి వారి ప్రాణాలు కాపాడుకొని బాధ్యతగా మెలగాలని అన్నారు.ఆర్. టి. సి యం.డి నాగిరెడ్డి మాట్లాడుతూ, ప్రజలు మోటార్ వెహికల్ యాక్ట్ నియమ నిబంధనల ప్రకారం వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్లను ధరించాలని సీట్ బెల్ట్ ను వేసుకోవాలని తమ ప్రాణాలను కాపాడుకొని వారి గమ్యాలకు సురక్షితంగా చేరుకోవాలని అన్నారు. రాష్ట్రంలో 10,081 ఆర్టీసీ బస్సులను నడుపుతున్నామని, 48 వేల ఆర్టీసీ సిబ్బందికి రోడ్డు భద్రత నియమ నిబంధన మీద అవగాహన కల్పిస్తూ నిరంతరం శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో ఆర్టీసీ ప్రతిరోజు 35 లక్షల కిలోమీటర్ల వరకు బస్సులను నడుపుతుందని అన్నారు. దేశం లో రాష్ట్ర ఆర్.టి.సి ప్రతి లక్ష కిలోమీటర్లకు 0.6% అతితక్కువ ప్రమాదాలను నమోదు చేసుకున్నాయని దీనిని మరింత తగ్గించాలని కృతనిశ్చయంతో పని చేస్తుందని అన్నారు. ఆర్టీసీ డ్రైవర్ల కొరకు శిక్షణ ఇప్పించేందుకు సిమిలేటర్లను సేకరిస్తున్నామని అన్నారు.జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా మాట్లాడుతూ, రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంభాగంగా జిల్లాలో ఏప్రిల్ 13 నుంచి 18 వరకు రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని దీనిలో భాగంగా రోడ్డు భద్రత కమిటీను ఏర్పాటు చేశామని తెలిపారు. పంచవటి విద్యార్థులు వారి సాంస్కృతిక నృత్యాలతో ఆటపాటలతో రోడ్డు భద్రత మీద అందరికీ అర్థమయ్యే విధంగా చక్కని సందేశంఅందించారని జిల్లా కలెక్టర్ ప్రశంసించారు. జిల్లా ఎస్పీ డి జానకి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను నివారించడానికి జిల్లాలో రహదారులపై బ్లాక్ స్పాట్లను గుర్తించామని అన్నారు. అరైవ్ అలైవ్ అవగాహన కార్యక్రమంలో భాగంగా ప్రజలకు హెల్మెట్ వినియోగంపై సీట్ బెల్ట్ ధరించడం పై మద్యం సేవించి వాహనాలు నడపరాదని అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ చైర్మన్ సీతా దయాకర్ రెడ్డి, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ ఓబెదుల్లా కొత్వాల్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, మేయర్ గుమ్మాల మమత, తదితరులు పాల్గొని రోడ్డు రోడ్డు భద్రత అవగాహన మీద మాట్లాడి సూచనలు చేశారు.అనంతరం రోడ్డు నిబంధనలు పాటిస్తామని ,రోడ్డు ప్రమాదాలు జరగకుండా తమ కర్తవ్యాలు నిర్వహిస్తామని రోడ్ సేఫ్టీ ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ సురేందర్ రెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్ , మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరీ అనితా మధుసూదన్ రెడ్డి, జెటిసి చంద్రశేఖర్ గౌడ్, డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ . ఎన్.వాణి,డి.టి.సి రఘు, తదితరులు, అధికారులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాల్లో విక్రయిస్తేనే రైతులకు లబ్ధి



నారాయణపేట ఏప్రిల్ 18లోకల్ గైడ్ న్యూస్)::రైతులు వరి కొనుగోలు కేంద్రాల్లో విక్రయిస్తేనే రైతులకు లబ్ధి చేకూరుతుం దని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఆనంద్ గౌడ్ అన్నారు.మాగనూర్ మండలంలో మంత్రి వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు ఐ కే పి మహిళా సంఘాల ద్వారా మండలంలోని వివిధ గ్రామాలలో వరి కొనుగోలు కేంద్రాలనుప్రారంబించారు.మండలంలోని మంది పల్లి , గుర్రావు లింగంపల్లి, నెరగడం దొడ్డి, నేరడగం , ఉజ్జల్లి, గ్రామాలలో వడ్లు కొనుగోలు కేంద్రాలను శనివారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆనంద్ గౌడ్ ప్రారంబించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల మహిళా సంఘాల అధ్యక్షురాలు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మక్తల్ మార్కెట్ వ్యవసాయ కమిటీ డైరెక్టర్ , శంకర్ లింగం మాజీ ఎంపీపీ శ్రీనివాసరెడ్డి, శివరాం రెడ్డి, కృష్ణమూర్తి, మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, ముఖ్య నాయకులు అగ్రికల్చర్ అధికారులు, రైతులు ,ఐకెపి సిబ్బంది ఏ పీఎం. జీవరత్నం, ఆంజనేయులు కుర్మయ్య, బాబు గ్రామస్తులకు యువకులకు పాల్గొన్నారు.

## వరంగల్ జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ సభ్యుడిగా గోపాలకృష్ణ



ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రతినిధి,ఏప్రిల్(లోకల్ గైడ్ న్యూస్):'ప్రజాపక్షం' దినపత్రిక వరంగల్ జిల్లా స్టాఫర్, నర్సంపేటకు చెందిన సీనియర్ జర్నలిస్టు కోదాటి గోపాలకృష్ణ వరంగల్ జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ సభ్యులుగా నియమితులయ్యారు. ఈ మేరకు వరంగల్ జిల్లా డీపీఆర్వో మహబూబ్ అలీ, అడిషనల్ డీపీఆర్వో ప్రేమలత చేతుల మీదుగా శుక్రవారం నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ కార్యక్రమంలో మీడియా అక్రిడేషన్ కమిటీ సభ్యులు, టీయుడబ్ల్యుజే (ఐజేయు) వరంగల్ జిల్లా అధ్యక్షుడు శ్రీరాం రామచందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టా దుర్గా ప్రసాద్, మెండు రవీందర్, తదితరులు పాల్గొన్నారు. జిల్లా కమిటీ సభ్యుడిగా నియమితులైన గోపాలకృష్ణకు పలువురు జర్నలిస్టులు, వివిధ సంఘాల నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా తన నియామకానికి సహకరించిన వారికి గోపాలకృష్ణ కృతజ్ఞతలు తెలిపారు.

## మహబూబ్ నగర్ కు ఎస్ టి సర్జరీ సర్కిల్ మంజూరు చేయండి.

- జాతీయ షెడ్యూల్ తెగల కమిషన్- న్యూఢిల్లీ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ కి గిరిజన విద్యార్థి సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామావత్ రవి రాథోడ్ వినతి




మహబూబ్ నగర్ ఏప్రిల్ 19 (లోకల్ గైడ్ ప్రతినిధి జీవి గౌడ్)మహబూబ్నగర్ జిల్లా పర్యటనలో ఉన్న జాతీయ షెడ్యూల్ తెగల కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ ని గిరిజన విద్యార్థి సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు మరియు రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ ఎరుకల బాలయ్య మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా గిరిజన విద్యార్థుల విద్య, సంక్షేమ సమస్యలపై సుదీర్ఘంగా చర్చించి వినతి పత్రం సమర్పించారు. మహబూబ్ నగర్ జిల్లాలోని గిరిజన విద్యార్థులకు పోటీ పరీక్షల శిక్షణ కోసం ప్రత్యేకంగా 'ఎస్టీ స్టడీ సర్కిల్'ను మంజూరు చేయాలని కోరారు.దళిత, గిరిజన (రాజ -చా) విద్యార్థులకు సంబంధించి సుమారు రూ. 218 కోట్ల పెండింగ్ నిధులను వెంటనే విడుదల చేసేలా చర్యలు తీసుకోవాలని కమిషన్ దృష్టికి తీసుకెళ్లారు.ఈ సమస్యల పరిష్కారానికి సానుకూలంగా స్పందించిన కమిషన్ సభ్యులు ఉన్నతాధికారులతో మాట్లాడి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్టు వెల్లడించారు.

## ఆపదలో ఉన్న వ్యక్తికి అండగా నిలిచిన డీసీఎచ్ఎస్ డాక్టర్ కేసగాని రాజశేఖర్ గౌడ్

ఫిట్స్‌తో కుప్పకూలిన బాధితుడిని తన సొంత వాహనంలో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి న మానవతా వైద్యుడు

"అరైవ్ అలైవ్" రోడ్ సేఫ్టీ కార్యక్రమం భాగంగా కలెక్టర్

అనుదీప్ గారు మార్గదర్శం మాకు ఆదర్శం డాక్టర్ రాజశేఖర్ గౌడ్



ఖమ్మం :లోకల్ గైడ్ :నరసింహ స్వామి దేవాలయం సమీపంలో ఒక గుర్తు తెలియని వ్యక్తి ఫిట్స్ కారణంగా అకస్మాత్తుగా కిందపడిపోవడంతో అదే సమయంలో ఆ రోడ్డు మార్గంలో వెళ్తున్న డి.సి.హెచ్.ఎస్ డాక్టర్ కేసగాని రాజశేఖర్ గౌడ్ పరిస్థితిని గమనించి వెంటనే స్పందించారు.తక్షణమే బాధితుడి వద్దకు చేరుకుని అతని రక్తపోటును పరీక్షించి, పరిస్థితి తీవ్రంగా ఉన్నట్లు గుర్తించారు. సమయస్ఫూర్తితో వ్యవహరించిన డాక్టర్ రాజశేఖర్ గౌడ్ గారు ఆలస్యం చేయకుండా తన సొంత వాహనంలో బాధితుడిని ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ విధుల్లో ఉన్న వైద్యులతో మాట్లాడి, బాధితుడికి తక్షణమే తగిన మరియు మెరుగైన వైద్య చికిత్స అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు.ఈ ఘటనలో డాక్టర్ రాజశేఖర్ గౌడ్ గ చూపిన మానవతా దృక్పథం, సేవాభావం మరియు సమయస్ఫూర్తి ప్రజల ప్రశంసలు అందుకుంటోంది. అలాగే డాక్టర్ రాజశేఖర్ గౌడ్ మాట్లాడుతూ "అరైవ్ అలైవ్" రోడ్ సేఫ్టీ కార్యక్రమం భాగంగా నిన్న గౌరవనీయ జిల్లా కలెక్టర్ అనుదీప్ గారు ఇచ్చిన విలువైన సూచనలు మరియు మార్గదర్శకాల మాకు ఆదర్శంగా ఉన్నాయని తెలిపారు

## అంగన్వాడి కేంద్రంలో గుడ్ల పంపిణీ



మిడ్జిల్ ఏప్రిల్ 18(లోకల్ గైడ్ ):మిడ్జిల్ మండలం కొత్తపల్లి గ్రామం గోగ్య తండాలో అంగన్వాడి కేంద్రం వద్ద శనివారం గర్భిణీ స్త్రీలకు గుడ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ డోలు మంగమ్మ శ్రీనివాసులు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యంగా ఉండాలని, ప్రభుత్వం అందిస్తున్న పోషకాహార పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గుడ్లు వంటి ప్రోటీన్ ఆహారం తల్లి, శిశువు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని తెలిపారు.అంగన్వాడి సిబ్బంది ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించగా, గ్రామంలోని గర్భిణీ స్త్రీలు పెద్ద సంఖ్యలో పాల్గొని గుడ్లు స్వీకరించారు.

## వానకాలం సాగుకు పూర్తి సన్నద్ధత నాణ్యమైన విత్తనాల సరఫరాపై తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ దృష్టి




ఖమ్మం :లోకల్ గైడ్ :జిల్లాలో 3 లక్షల ఎకరాల్లో వరి సాగు లక్ష్యం -- 30 వేల క్వింటాళ్ల విత్తనాల సరఫరా ప్రణాళిక, వరితో పాటు పెసర, మినుము మరియు కంది విత్తనాల సరఫరా.అన్ని రకాల విత్తనాల పంపిణీలో సహకార సంఘాలు చురుకుదనం అవసరంఖమ్మంలో డీలర్లు, సహకార సంఘాలతో సమీక్షలో చైర్మన్ అన్వేష్ రెడ్డరాబోయే వానకాలం సీజన్‌ను దృష్టిలో ఉంచుకొని రైతులకు సమయానికి నాణ్యమైన విత్తనాలు అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోంది. ఈ నేపథ్యంలో శనివారం ఖమ్మం జిల్లా కేంద్రంలోని ఐడీఓసీ సమావేశ మందిరంలో తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ శ్రీ అన్వేష్ రెడ్డి అధ్యక్షతన సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలోని విత్తన డీలర్లు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, రైతుల నుంచే విత్తనోత్పత్తి చేపట్టి, ఆధునిక ప్రయోగశాలల్లో నాణ్యత పరీక్షలు పూర్తి చేసిన తర్వాతే ధృవీకరిత విత్తనాలుగా మార్కెట్లో విడుదల చేస్తున్నామని తెలిపారు. దీని ద్వారా నకిలీ విత్తనాల సమస్య తగ్గి, రైతులకు మెరుగైన దిగుబడులు లభిస్తాయని అన్నారు.వానకాలం సీజన్‌కు సంబంధించి జిల్లాలో వరి సాగుకు సమగ్ర ప్రణాళిక రూపొందించామని, మార్కెట్లో డిమాండ్ ఉన్న బీపీటీ 5204, ఆర్ఎన్ఆర్ 15048, కెఎన్ఎం 1638 వంటి సన్న రకాలతో పాటు కెఎన్ఎం 118, ఎమ్‌టియు 1010 వంటి దొడ్డు రకాల విత్తనాలు కూడా సమృద్ధిగా అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ప్రభుత్వం అనుమతించిన, ధృవీకరించిన విత్తనాలనే విక్రయించాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.వరి తో పాటు జిల్లాలో సాగు చేసే పెసర, మినుము మరియు కంది పంటల విత్తనాలను కూడా సమృద్ధిగా సరఫరా చేస్తామని తెలియజేశారు.సహకార సంఘాల పనితీరుపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేస్తూ, ప్రస్తుతం పచ్చిరొట్ట విత్తనాల విక్రయంపైనే అధికంగా దృష్టి పెట్టి, ఇతర పంటల విత్తనాల పంపిణీలో వెనుకబడి ఉన్నారని చెప్పారు. అన్ని రకాల విత్తనాలు రైతులకు సులభంగా అందేలా సేవాభావంతో పాటు వాణిజ్య దృక్పథంతో పనిచేయాలని సూచించారు.ఖమ్మం జిల్లాలో సుమారు 3 లక్షల ఎకరాల్లో వరి సాగు లక్ష్యంగా పెట్టుకున్నామని, ఇందుకు అనుగుణంగా కనీసం 30 వేల క్వింటాళ్ల నాణ్యమైన విత్తనాలను ప్రభుత్వ సంస్థ ద్వారా సరఫరా చేసేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు.ఈ వానకాలం సీజన్ కి కావలసిన పచ్చిరొట్ట విత్తనాలను



(జీలుగ, జనుము, పిల్లిపెసర) సకాలంలో కావలసినంత పరిమాణం లో సరఫరా చేస్తామని తెలియజేశారు.అలాగే త్వరలో అమలులోకి రానున్న నూతన విత్తన చట్టం రైతులతో పాటు నిజాయితీ గల డీలర్ల ప్రయోజనాలను కాపాడుతుందని పేర్కొన్నారు. కల్తీ విత్తనాల నియంత్రణ ద్వారా వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేయడమే ఈ చట్టం లక్ష్యమని వివరించారు.ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి, సహాయ వ్యవసాయ అధికారులు, మండల వ్యవసాయ అధికారులు, విత్తనాభివృద్ధి సంస్థ అధికారులు, విత్తన డీలర్ల సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# దుబ్బతండా గ్రామ పంచాయతీ లో మత్స్యకార సొసైటీ వివాదం ఉద్రిక్తతకు దారి

-అధికారుల నిర్లక్ష్యంతో నువ్వా నేనా అనుకుంటూ కొట్టుకునే దాకా గ్రామస్తులు

-తుమ్మలకుంటలో దూరి చెరువును లూటీ చేసిన గ్రామస్తులు

-2011 లో మత్స్యకార సొసైటీలో ఏర్పాటు

-మా సొంత భూములు అలాగే దేవాదాయ భూములకు సొసైటీ ఎలా చేస్తారంటున్న పట్టాదారులు





ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, ఏప్రిల్ 18 : కారేపల్లి మండలం దుబ్బతండా గ్రామ పంచాయతీ మేకలతండా గ్రామంలో మత్స్యకార సొసైటీ వ్యవహారం తీవ్ర వివాదంగా మారి గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులకు దారి తీసింది. సంబంధిత అధికారుల నిర్లక్ష్యం కారణంగా సమస్య మరింత ముదురడంతో గ్రామస్తుల మధ్య వాగ్వాదాలు చోటుచేసు కుంటున్నాయి. 2011 సంవత్సరం నుండి కొనసాగుతున్న ఈ మత్స్యకార సొసైటీ కార్యకలాపాలపై ప్రస్తుతం అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా సొంత పట్టా భూములు, దేవదాయ భూములపై సొసైటీ ఏర్పాటు ఎలా జరిగిందని భూస్వాములు ప్రశ్నిస్తూ చట్టబద్ధతపై సందేహాలు వ్యక్తం చేస్తున్నారు.అధికారుల తప్పిదంతోనే సొసైటీ ఏర్పడడం జరిగిందని సంబంధిత అధికారులపై కేసులు అయినట్లు తెలుస్తుంది.ఇదిలా ఉండగా,మేకలతండా గ్రామానికి అనుకోని ఉన్న తుమ్మలకుంట చెరువులో గ్రామస్తులు దూరి చేపల వేట చేపట్టడంతో సొసైటీకి లక్షల్లో నష్టం వాటిల్లిందని సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనలతో గ్రామంలో ఉద్రిక్త వాతావరణం నెలకొనగా, పరిస్థితి అదుపులోకి తీసుకురావడానికి ఉన్నతాధికారులు వెంటనే స్పందించి పూర్తి స్థాయి విచారణ చేపట్టి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని సొసైటీ సభ్యులు, గ్రామస్తులు కోరుతున్నారు.

# శానిటేషన్ , పేషెంట్ కేర్ , సెక్యూరిటీ , సూపర్వైజర్ మెడికల్ అండ్ హెల్త్ వర్కర్స్ ( ఎస్ పి ఎస్ )

అసోసియేషన్ ఇచ్చిన ధర్నా నోటీసును

ఆపాలి అని తెలియపరచిన : ఆరోగ్య శాఖ మంత్రి



ఖమ్మం : (:లోకల్ గైడ్ :కార్యాలయం నందు బెడ్సైట్ కార్మికుల సమస్యలు , కనీస వేతనము 26000/- ఇవ్వాలి అని , ఉద్యోగ భద్రత కల్పించాలి అని ( ఐ ఎఫ్ ఎం ఐ ఎస్ ) లో కార్మికులను విలియం చేయాలి అని హెల్త్ కార్డు ఈఎస్ఐ కార్డు సౌకర్యం కల్పించాలి అని మొదలగు షరతులతో కూడుకున్న లెటర్ సమ్మె నోటీస్ ఉదయం ఇచ్చిన తరుణంలో నిన్న సాయంకాలం తెలంగాణ ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహం పిలిచి మాట్లాడుతూ జూన్ నెల ఆఖరికి మీకు ఇప్పుడు ఉన్న వేతనం కాకుండా అదనంగా కూడిన వేతనంతో జీతాలు వస్తాయి అని తప్పనిసరి మీ యొక్క సమస్యలు రాష్ట్ర ముఖ్యమంత్రి వారితో మాట్లాడి పరిష్కరించే దిశగా చేస్తామని తెలియపరిచి సమ్మె నోటిస్ విరమింప చేయాలి అని ఎస్ పి ఎస్ రాష్ట్ర కమిటీ తో అన్నారు . మేము తెలియపరిచిన ప్రధానమైన న్యాయమైన షరతులను ప్రభుత్వం ఆలోచన చేసి అమలుపరిచే రీతిగా స్పష్టమైన హామీ ఇస్తే ధర్నా ను విరమంపా చేస్తాము అని రాష్ట్ర కమిటీ అధ్యక్షులు కుర్రి సైదయ్య రాష్ట్ర కమిటీ ప్రధాన కార్యదర్శి చిన్న బొస్క నరేష్ తెలియపరిచారు . తెలంగాణ ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహం మాకు మరొకసారి ఈ నెల ఆఖరి లేదా వచ్చేనెల మొదటి వారంలో కలవాలి అని తెలియపరిచారు . ఇప్పటికీ గత రెండు సంవత్సరం నుండి తీవ్రంగా నష్టపోయి ఎన్నో కుటుంబాలు రోడ్డు పాలన పడ్డాయి అని మా కార్మికుల పక్షాన మాటలు రూపంలో రాజకీయ నాయకులు , ప్రభుత్వాలు , ఉన్నత అధికారులు కపట ప్రేమ చూపిస్తూ మీ వల్ల హాస్పటల్ కు కాయకల్ప , లక్ష్య ఇలా అనేకమైన అవార్డులు వస్తున్నాయి . ఆస్పటల్ నందు మీరు కీలకం అని మాటలు మాత్రమే చెప్తున్నారు . కనీ కార్మికుల పక్షాన ఏ ఒక్కరు ఆలోచన చేసే విధంగా ఉండటం లేదు అని ఆవేదన వ్యక్తపరిచినారు . తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 33 జిల్లాలలో ప్రభుత్వ ఆస్పటల్ నందు పనిచేస్తున్న మా యొక్క నిరుపేదలు శానిటేషన్ , పేషంట్ కేర్ , సెక్యూరిటీ , సూపర్వైజర్ గా హాస్పిటల్ నందు పనిచేస్తూ చాలీచాలని జీతాలతో ఎన్నో ఇబ్బందులు పడుతూ అనునిత్యం ప్రభుత్వ ఆస్పటల్ లో దేవాలయం గా భావించి పరిశుభ్రపరిచే విధంగా రక్షణ గా ఉండే విధంగా పేషంట్లను కాపాడుకునే విధంగా సేవలందిస్తున్నాము . కరోనా మహమ్మారి వచ్చిన తరుణంలో కట్టుకున్న భర్త , కట్టుకున్న భార్య , కన్న కొడుకులు ఉ బిడ్డలు కూడా కరోనా వచ్చిన పేషెంట్ దగ్గరికి రాకుండా ఆమడ దూరంలో ఉన్న రోజులలో మేము శానిటేషన్ , పేషంట్ కేర్ , సెక్యూరిటీ , సూపర్వైజర్ విధులు నిర్వహిస్తూ అటువంటి వారికి కూడా సేవలు అందించాము ఆనాడు మమ్మల్ని అందరూ ఆకాశం కి ఎత్తిన రీతిగా మాటలు చెప్పారు తప్ప మా కార్మికుల స్థితిగతులు ఉద్యోగ భద్రత కనీస వేతనం మరియు ప్రాముఖ్యంగా మా మహిళా కార్మిక సోదరీలకు వేతనముతో కూడుకున్న నెలసరి ఉ ప్రసూతి సెలవులు విషయంలో కూడా ఏ ఒక్కరు న్యాయం చేయడం లేదని రాష్ట్ర అధ్యక్షులు , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుర్రి సైదయ్య , చిన్న బోస్క నరేష్ లు దుయ్యబట్టారు . ఈ కార్యక్రమంలో శానిటేషన్ పేషెంట్ కేర్ సెక్యూరిటీ సూపర్వైజర్ మెడికల్ అండ్ హెల్త్ వర్కర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాతంగి అనిల్ కుమార్ , రాష్ట్ర సహాయ కార్యదర్శి గొర్రె నాగరాజు , హైదరాబాద్ సెంటర్ గాంధీ హాస్పిటల్ ఎస్ పి ఎస్ నాయకులు ఆనంద్ , మురళి , వేరు వేరు జిల్లాల నుండి వచ్చిన నాయకులు అనిల్ , నాగరాజు, శ్రావణ్ , సైదులు తదితరులు పాల్గొన్నారు .

# మహిళా సాధికారత దిశగా ప్రజా ప్రభుత్వం అడుగులు...

స్థానికంగా మీ ప్రతి అడుగులో అండగా ఉంటా....రాజకీయాలకు అతీతంగా సేవలు ఉండాలి..



వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 18(లోకల్ గైడ్ న్యూస్):వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో రిసోర్స్ పర్సన్స్ ( ఆర్ పి లు) పాత్ర అత్యంత కీలకమని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. శనివారం హనుమకొండలో నిర్వహించిన ఆర్ పి ల ఆత్మీయ సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే నాయిని.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజా ప్రభుత్వం మహిళా సాధికారతను ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని ముందుకు సాగుతోందన్నారు. మహిళలను అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలబెట్టేందుకు పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని, కోటి మంది మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే ప్రభుత్వ సంకల్పమని స్పష్టం చేశారు.ఎన్నికల అనంతరం ఆర్ పి లతో సమావేశం నిర్వహించాలని భావించినప్పటికీ సమయాభావం కారణంగా ఆలస్యం జరిగిందని పేర్కొన్నారు. క్షేత్ర స్థాయిలో సమైక్య పొదుపు సంఘాల నిర్వహణ, లావాదేవీలలో ఆర్ పి లు కీలక పాత్ర పోషిస్తున్నారని, ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో వారు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.నియోజకవర్గంలో మహిళా సంఘాల సమావేశాలు, కార్యక్రమాలకు పూర్తి సహకారం అందిస్తానని, అవసరమైతే జిల్లా అధికారులతో సమన్వయం చేసి సహాయం చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఆర్ పి లకు ఏవైనా సమస్యలు, అవసరాలు ఉంటే తనను సంప్రదించవచ్చని, క్యాంపు కార్యాలయంలో ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు.అర్హత కలిగిన ఆర్ పి ల కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్ల పథకంలో ప్రాధాన్యత కల్పిస్తామని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి స్పష్టం చేశారు. అలాగే ఆర్ పి ల సేవలు రాజకీయాలకు అతీతంగా ఉండాలని, ప్రజల సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# దమ్ముంటే పట్టా భూమి అని నిరూపించాలి.

- మేము పక్కా ఆధారాలతో నిరూపిస్తాం.

- ప్రభుత్వ భూములను కబ్జామ్ చేసేవారికి కఠిన చర్యలు తప్పవు.

- అక్రమ నిర్మాణాలపై కౌన్సిలర్ ఇర్షాద్ ఘాటు వ్యాఖ్యలు.



లోకల్ గైడ్/తాండూర్: తాండూర్ మున్సిపల్ కార్యాలయం ఎదురుగా ఉన్నసర్వే నంబర్ 130 భూమికి దమ్ముంటే పట్టా ఉన్నట్లు నిరూపించాలని ఏడో వార్డు బిఆర్ఎస్ కౌన్సిలర్ ఇర్షాద్ సవాల్ చేశారు. ఇదిలా ఉంటే శుక్రవారం మైనార్టీ వెల్ఫేర్ నాయకులు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కొంతమంది బిఆర్ఎస్ నేతలు మా భూమి కి సంబంధించి తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని,ఆ భూమి మాదే అని, ఒకవేళ మాది కాదు అన్నట్లు పూర్తి ఆధారాలు చూపిస్తే భూమినే వదిలేస్తామని వెల్లడించిన విషయం తెలిసిందే. ఈ మేరకు, కౌన్సిలర్ ఇర్షాద్ తో పాటు తోటి కౌన్సిలర్లు మున్సిపల్ కమిషనర్ కు శనివారం మరోసారి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఇర్షాద్ మాట్లాడుతూ... ఆ భూమి ప్రభుత్వానిదే అని నిరూపించే పత్రాలు ఇప్పటికే పూర్తి ఆధారాలతో సహా మున్సిపల్ కమిషనర్ కు సమర్పించినట్లు తెలిపారు. అయినప్పటికీ చర్యలు తీసుకోవడంలేదని అన్నారు. కొంతమంది ప్రభావశీలులు చట్టాలను అతిక్రమించి ఆక్రమణలు చేస్తున్నారని ఆరోపించారు. “దమ్ముంటే ఆ భూమి పట్టా భూమి అని రికార్డులతో నిరూపించండి” అని సవాల్ చేశారు.అక్రమ నిర్మాణాలను వెంటనే నిలిపివేసి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అవసరమైతే పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేయాలని హెచ్చరించారు. ఈ వ్యవహారంలో అధికారుల ప్రమేయం ఉంటే వారిపైనా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.కాగా ప్రభుత్వ భూముల పరిరక్షణలో ఎలాంటి రాజీ ఉండదని, అక్రమాలకు అరికట్టే వరకు మా పోరాటం కొనసాగుతుందని ఇర్షాద్ స్పష్టం చేశారు.

# మహిళలకు 33 శాతం రిజర్వేషన్ బిల్లు చారిత్రాత్మకం.

- మాజీ కౌన్సిలర్ బంటారం లావణ్య భద్రేశ్వర్



లోకల్ గైడ్/తాండూర్: మహిళలకు పార్లమెంటులో 33 శాతం రిజర్వేషన్ కల్పించే బిల్లును బీజేపీ ప్రభుత్వం తీసుకురావడం దేశ చరిత్రలో చారిత్రాత్మక నిర్ణయమని తాండూర్ మాజీ మున్సిపల్ కౌన్సిలర్ బంటారం లావణ్య భద్రేశ్వర్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మహిళల సాధికారతకు ఈ బిల్లు ఒక గొప్ప వరమని అన్నారు. అయితే ఈ బిల్లును అడ్డుకునే ప్రయత్నం చేసిన కేంద్ర ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీతో పాటు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా ఖండించారు. మహిళల పట్ల గౌరవం లేకుండా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.మహిళలకు సముచిత ప్రాతినిధ్యం కల్పించే ఈ చట్టాన్ని వ్యతిరేకించడం దురదృష్టకరమని ఆమె పేర్కొన్నారు. మహిళల హక్కులను కాపాడడంలో కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, కానీ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ ప్రయోజనాల కోసం విరుద్ధ వైఖరి అవలంబిస్తోందని విమర్శించారు. మహిళల సాధికారతకు అడ్డంకులు సృష్టించే విధానాలను భవిష్యత్తులో కూడా వ్యతిరేకిస్తామని ఆమె స్పష్టం చేశారు.

# జనాభా గణనను పకడ్బందీగా నిర్వహించాలి.

– సూపర్వైజర్లు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ తప్పులు జరగకుండా చూడాలి.

– మున్సిపల్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి.




లోకల్ గైడ్/తాండూర్: తాండూర్ మున్సిపాలిటీ పరిధిలో నిర్వహించనున్న జనాభా గణనను పకడ్బందీగా చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి సూచించారు . శనివారం తాండూర్ మున్సిపల్ కార్యాలయం మీటింగ్ హాల్లో ఎన్యుమరేటర్లు , సూపర్వైజర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ...మే 11 నుంచి ప్రారంభమయ్యే జనాభా లెక్కల కార్యక్రమంలో భాగంగా, ఇండ్ల గణనను కచ్చితంగా నిర్వహించాలని తెలిపారు.సూపర్వైజర్లు తమ తమ పరిధిలో ఎప్పటికప్పుడు పర్యటించి తప్పులు జరగకుండా చూడాలని కోరారు. జనాభా గణాలకు సంబంధించిన మార్గదర్శకాలను అందరూ తప్పక చదివి మార్గదర్శకాలు అనుగుణంగా ఇండ్ల చేపట్టాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో మేనేజర్ నరేందర్ రెడ్డి, మాస్టర్ ట్రైనర్లు అనిల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# గనులపై టిఎన్టియుసి కార్మిక బాట.




మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)సింగరేణి పరిరక్షణ పెండింగ్ సమస్యల పరిష్కారం గనులు,ఓసిపి విభాగాల కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి టిఎన్టియుసి కార్మిక బాట చేపట్టింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు సింగరేణిలో ప్రైవేటీకరణ కాంట్రాక్టీకరణ,4లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా పోరాడాలని,సొంత ఇంటి పథకం,పెర్కాస్ పై ఐటి మినహాయింపు మారుపేరుల మార్పిడి నూతన గనులు,మెడికల్ బోర్డు నిర్వహణ,పెండింగ్ సమస్యల పరిష్కారం,కాంట్రాక్టు కార్మికుల పర్మనెంట్,సమాన పనికి సమాన వేతనం అమలు,రిటైర్డ్ కార్మికుల పెన్షన్ పెంపు,పరుగు పందెం ద్వారా నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు,అగ్రిమెంట్ ప్రకారంగా డిప్లమా ఓఎం లకు బి గ్రేడ్ ఇవ్వాలి,రిటైర్డ్ కార్మికులకు పెరిగిన ధరలకు అనుగుణంగా పెన్షన్ ఇవ్వాలి,సిపిఎంఆర్ఎస్ అధికారులకు 25లక్షలు పెంచి ఇచ్చిన విధంగా కార్మికులకు కూడా 25లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా10వ వేజ్ బోర్డులో గ్రాట్యుటీ10లక్షలపై సీలింగ్ తీసివేసి 2017నుండి అధికారులకు 20లక్షల గ్రాట్యూటీ చెల్లించిన విధంగా రిటైర్డు కార్మికులకు కూడా 20లక్షల గ్రాట్యుటీ చెల్లించాలని,11వ వేతన ఒప్పందం కాలపరిమితి ముగియనున్నందున12వ వేతన ఒప్పందం వెంటనే అమలుపరిచాలన్నారు.కార్మికుడు పూర్తి సర్వీసు చేసి పదవి విరమణ చేసిన రోజునే అతనికి రావాల్సిన టర్మినల్ బెనిఫిట్స్ అదే రోజు చెల్లించాలని కోరారు.క్యాంటీన్లో ఎల్పిజి గ్యాస్ కొరత వలన కట్టెల పొయ్యి మీద వంటలు చేయడం దారుణం అని,ఓపెన్ ప్లేస్ లో కట్టెలపై వంటలు చేయడం వలన అందులో ఉన్న నిప్పు రవ్వలు గాలికి పెట్రోల్,డీజిల్,బొగ్గు డంప్ యార్డులో పడినట్లయితే ప్రమాదం సంభవించే అవకాశాలు ఉన్నందున జిఎం వెంటనే గ్యాస్ కొరత లేకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.సింగరేణిలో కాంట్రాక్టు కార్మికులకు ఫస్ట్ కేటగిరి వేతనం ఇవ్వాలి,పెర్మనెంట్ కార్మికునితో సమానంగా పనిచేస్తున్నందున వారికి అన్ని బెనిఫిట్స్ కల్పించి వారికి పేమెంట్ స్లిప్పులు కూడా ఇవ్వాలని డిమాండ్ చేసారు.లేనియెడల బెల్లంపల్లి ఏరియా జిమ్ ఆఫీస్ ముందు ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో టి మణి రామ్ సింగ్ టి ఎన్ టి యు సి ప్రధాన కార్యదర్శి కైరిగూడ ఫిట్ కార్యదర్శి చంద్రమౌళి,డి అంజన్న,బెల్లంపల్లి ఏరియా కాంట్రాక్ట్ కార్మిక సంఘం నాయకులు గజ్జ దుర్గయ్య,గైన తిరుపతి,బోనగిరి కుమార్,శ్రీనివాస్,ఎండి అన్వర్,గోలేటి ఇంచార్జి దుర్గం సోమయ్య,కొమురయ్య ఎన్ ఓదేలు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ వారోత్సవాలను విజయవంతం చేయాలి

కలెక్టర్ ప్రతీక్ జైన్



నారాయణపేట ఏప్రిల్ 18(లోకల్ గైడ్):ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఈ నెల 20 నుంచి 26 వరకు నిర్వహించే సంక్షేమ వారోత్సవాలను సంబంధిత అధికారులు విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహించే సంక్షేమ వారోత్సవాలపై శనివారం హైదరాబాద్ నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు సంబంధిత ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష జరిపారు. వారం రోజుల పాటు నిర్వహించే ఆయా కార్యక్రమాలను నిర్దేశించిన ప్రణాళికకు అనుగుణంగా నిర్వహించాలన్నారు. వసతి గృహాల విద్యార్థులకు క్విజ్, ఉపన్యాసం, చిత్రలేఖనం, తదితర పోటీలు నిర్వహించి బహుమతులను అందజేయాలన్నారు. ఆయా వసతి గృహాల్లో చిన్న చిన్న మరమ్మతులు అవసరం ఉంటే అలాంటి పనులను గుర్తించి ప్రతిపాదనలు పంపాలన్నారు. యువతకు ఉపాధి అవకాశాలపై, నైపుణ్యాభివృద్ధిపై అవగాహన కలిగించడమే కాక వ్యక్తిత్వ వికాస తరగతులు నిర్వహించాలన్నారు. ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియను కూడా వేగవంతం చేయాలని సూచించారు.వీసీ అనంతరము జిల్లా కలెక్టర్ అధికారులకు సూచనలు చేశారు. జిల్లాలో సంక్షేమ వారోత్సవాలను విజయవంతం చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. సంక్షేమ శాఖల అధికారులు, ప్రాంతీయ సమన్వయకర్తలు, మండలాల ప్రత్యేక అధికారులు, ఎంపీడీఓలు, తహసీల్దార్లు వారోత్సవాలను పూర్తి స్థాయిలో విజయవంతం చేసేందుకు చిత్తశుద్ధితో కృషి చేయాలని అన్నారు. ఆయా వసతి గృహాల్లో ఉండే సమస్యలపై ఫోటోలు తీసి, పరిష్కరించాక కూడా ఫోటోలు తీసుకొని బిఫోర్, ఆఫ్టర్ ఛాయాచిత్ర ప్రదర్శన ఏర్పాటు చేయాలన్నారు. ఆయా కార్యక్రమాల బ్యానర్లను తప్పకుండా ప్రదర్శిస్తూ షెడ్యూల్ ప్రకారం ప్రోగ్రామ్స్ నిర్వహించాలన్నారు. పేరెంట్స్ మీటింగ్ ల సందర్భంగా ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు కల్పించిన సౌకర్యాలపై విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించాలని ఈ సందర్భంగా వారు సూచించారు.వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ రెవిన్యూ శ్రీను, అదనపు కలెక్టర్ లోకల్ బాడీ ఫణీంద్ర రెడ్డి, డిఆర్డిఏ అధికారి మొగులప్ప తదితరులు పాల్గొన్నారు.

# దేశ భక్తిని పెంపొందించాలి

నాట్య గురువు చలపతి శాస్త్రిని సత్కరిస్తున్న దామోదర్ గుప్తా.

బిడా.బి.ఆర్. అంబేద్కర్ జయంతి ప్రపంచ వారసత్వ

దినోత్సవం లయన్ కె.వి రమణారావు నిర్వహించారు




కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 18 (లోకల్ గైడ్ ప్రతినిధి)చిన్నప్పటి నుంచి యువతలో దేశభక్తిని పెంపొందించాలని తెలంగాణ రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ కోలేటి దామోదర్ గుప్తా అన్నారు. శనివారం రవీంద్రభారతిలో జై జవాన్ జై కిసాన్ జై కళాకార్ సంస్థ ఆధ్వర్యంలో జయహో భారత్ పేరిట ప్రపంచ పురావస్తు దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.ప్రస్తుత సమాజంలో దేశం పట్ల యువతకు సరియైన ప్రేమ ఉండటం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. పాఠశాల స్థాయి నుంచి దేశభక్తి పెరిగేలా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందన్నారు. అంతకుముందు చిన్నారుల సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు ఆకట్టుకోగా నాట్య గురువులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కూచిపూడి నాట్య గురువు చలపతి శాస్త్రి, మోటివేషనల్ స్పీకర్ సయ్యద్ ఆశ ఫాతిమా, సంస్థ వ్యవస్థాపకులు లయన్ కె వి రమణ రావు తదితరులు పాల్గొన్నారు.

# గవర్నర్‌ను కలిసిన చీఫ్ సెక్రటరీ, అడ్వకేట్ జనరల్



హైదరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, తెలంగాణ హైకోర్టు అడ్వకేట్ జనరల్ ఏ. సుదర్శన్ రెడ్డి శనివారం సాయంత్రం లోక్ భవన్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సమావేశంలో రాష్ట్రానికి సంబంధించిన వివిధ పరిపాలనా, న్యాయ, విధానపరమైన అంశాలపై విస్తృతంగా చర్చించినట్లు సమాచారం. ముఖ్యంగా ప్రస్తుత పరిస్థితులలో ప్రభుత్వ పరిపాలనకు సంబంధించిన కీలక విషయాలు, న్యాయ పరమైన అభివృద్ధులు, అలాగే ప్రభుత్వ నిర్ణయాలకు సంబంధించిన చట్టపరమైన అంశాలపై గవర్నర్‌కు వివరాలు అందజేశారు. అదేవిధంగా రాష్ట్ర అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా ప్రయోజనాల దృష్ట్యా తీసుకుంటున్న చర్యలు, వాటి అమలులో ఎదురయ్యే న్యాయపరమైన అంశాలపై కూడా వారు గవర్నర్‌తో సమగ్రంగా చర్చించారు. రాష్ట్ర పరిపాలన సజావుగా కొనసాగేందుకు అవసరమైన సూచనలు, మార్గదర్శకాలను గవర్నర్ ఈ సందర్భంగా ప్రస్తావించినట్లు తెలిసింది. ఈ భేటీ సానుకూల వాతావరణం లో కొనసాగినట్లు సమాచారం.

## కాంగ్రెస్ నమ్మిన బంటు జల్లిపల్లి దేవరాజుకు

# కో-ఆప్షన్ అవకాశం దక్కేనా?

30 ఏళ్లుగా పార్టీ జెండా మోసిన నికార్సైన కార్యకర్త!

అధిష్టానం వైపు ఆశగా ఎదురుచూస్తున్న శ్రేణులు.



అశ్వారావుపేట, ఏప్రిల్ 18(లోకల్ గైడ్ :భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మున్సిపల్ పాలకవర్గంలో ఖాళీగా ఉన్న నాలుగు కో-ఆప్షన్ సభ్యుల ఎన్నిక ప్రక్రియ ఈ నెలలో ప్రారంభం కానున్న నేపథ్యంలో రాజకీయ సమీకరణాలు ఆసక్తికరంగా మారాయి. దశాబ్దాలుగా పార్టీ కోసం అహర్నిశలు శ్రమించిన నికార్సైన కార్యకర్తలకు ఈసారి అవకాశం కల్పించాలని స్థానిక కాంగ్రెస్ శ్రేణులు గట్టిగా కోరుతున్నాయి. ఈ రేసులో ప్రధానంగా 30 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను నమ్మి, ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా జెండా వీడని జల్లిపల్లి దేవరాజు పేరు ప్రముఖంగా వినిపిస్తోంది.?ముప్పై ఏళ్ల ప్రస్థానం, పార్టీయే ఊపిరిగాజల్లిపల్లి దేవరాజు గత మూడు దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీలో వివిధ హోదాల్లో పనిచేస్తూ పార్టీ బలోపేతానికి విశేష కృషి చేశారు. పార్టీ అధికారంలో ఉన్నా లేకపోయినా, అధిష్టానం ఇచ్చిన ప్రతి పిలుపును ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఆయన ముందున్నారు. గతంలో మండల ప్రచార కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తించడమే కాకుండా, పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో చురుగ్గా పాల్గొని స్వయంగా 150 మందికి పైగా కొత్త సభ్యులను చేర్పించి తన నిబద్ధతను చాటుకున్నారు.ఎన్నికల వ్యూహకర్తగాగత మున్సిపల్ ఎన్నికలలో పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం దేవరాజు అహర్నిశలు శ్రమించారు. ముఖ్యంగా 5వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి గెలుపు కోసం ఇన్చార్జిగా బాధ్యతలు చేపట్టి విజయతీరాలకు చేర్చారు. అలాగే 19వ వార్డులో కూడా పార్టీ అభ్యర్థుల విజయం కోసం క్షేత్రస్థాయిలో పనిచేసి తన నాయకత్వ పటిమను నిరూపించుకున్నారు.సేవా రంగంలో అగ్రగామిరాజకీయాలతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లో దేవరాజుకు ప్రత్యేక గుర్తింపు ఉంది. గత 16 ఏళ్లుగా ఆర్యవైశ్య సంఘంలో మండల కార్యదర్శి, వైస్ ప్రెసిడెంట్, కోశాధికారి, సహాయ కార్యదర్శిగా వివిధ హోదాల్లో సేవలందించారు. జిల్లా ఆర్యవైశ్య యూత్ ప్రెసిడెంట్‌గా కూడా బాధ్యతలు నిర్వహించి యువతను ఏకం చేశారు. వాసవి క్లబ్ ప్రెసిడెంట్‌గా పనిచేసిన అనుభవంతో పాటు, ప్రస్తుతం జోన్ చైర్మన్‌గా ఉన్నత బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.అధిష్టానం గుర్తిస్తుందా??నిబద్ధత కలిగిన కార్యకర్తలకు గుర్తింపునిచ్చే కాంగ్రెస్ పార్టీ, అశ్వారావుపేట మున్సిపాలిటీలో జల్లిపల్లి దేవరాజు వంటి సీనియర్ నాయకుడికి కో-ఆప్షన్ సభ్యుడిగా అవకాశం కల్పించాలని సర్వత్రా విజ్ఞప్తులు వెల్లువెత్తుతున్నాయి. సామాజిక సమీకరణాలు, పార్టీ పట్ల ఉన్న విధేయత, సుదీర్ఘ అనుభవం ఆయనకు ఈ పదవి దక్కేలా చేస్తాయని అనుచరులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. నికార్సైన కార్యకర్తకు పదవి దక్కితే భవిష్యత్తులో పార్టీ మరింత బలోపేతం అవుతుందని స్థానిక నాయకులు అభిప్రాయపడుతున్నారు.

# వాడని ఖాతా.. 'బతికిందిలే!'




బ్యాంకు పొదుపు ఖాతాలో లావాదేవీలు పదేళ్లుగా నిలిచిపోయాయా.. వాడుకలోలేని ఖాతాగా బ్యాంకు నిర్ణయించి అందులోని మొత్తాలు ఆర్బీఐకి బదిలీ చేసిందా.. డబ్బు వెనక్కి రాలేదని, అవి ఎలా వస్తాయని చింతిస్తున్నారా.. అలాంటి ఖాతాల కోసం ఆర్బీఐ కొత్తగా ఓ పథకాన్ని ప్రకటించింది. దీంతో నిలిచిపోయిన ఖాతాతోపాటు అందులోని డబ్బు కూడా వెనక్కి వచ్చేస్తుంది. దేశంలో 2025 జూన్ నాటికి భారత బ్యాంకింగ్ వ్యవస్థలో రూ.67,000 కోట్లకుపైగా క్లెయిమ్ చేయని మొత్తాలు పొదుపు ఖాతాల్లో ఉన్నట్లుగా రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) ఇటీవల ప్రకటించింది. పదేళ్లకు పైగా నిరుపయోగంగా ఉన్న ఖాతాల్లోని మొత్తాన్ని బ్యాంకులు ఆర్బీఐకు బదిలీచేస్తాయి. ఈ డిపాజిట్ల చెల్లింపులను సులభతరం చేసేందుకు ఈ ఏడాది అక్టోబరు 1న కొత్త పథకాన్ని ప్రారంభించింది. 2026 సెప్టెంబరు 30 వరకు ఇది అమలులో ఉంటుంది. తెలుగు రాష్ట్రాల్లో పెద్దసంఖ్యలో నిరుపయోగంగా ఉన్న బ్యాంకు ఖాతాలను తెరిచి వాటిలో మొత్తాలు తిరిగి పొందేందుకు ప్రజలకు ఇది చక్కని అవకాశం. వ్యక్తిగతంగా, సంస్థల పేర్లతో ఉన్న ఖాతాలు తిరిగి తెరవొచ్చు.

మీ ధనం మీ హక్కు..

అవగాహన లేక దీర్ఘకాలం నుంచి క్లెయిమ్ చేయని బీమా పాలసీలు, బ్యాంకు డిపాజిట్లు, డెవిడెండ్లు, షేర్లు, మ్యూచువల్ ఫండ్స్ రాబడులతో సహా గడువు ముగిసిన ఖాతాల్లోని మొత్తాన్ని తిరిగి పొందేలా కేంద్రం ఓ కార్యక్రమాన్ని ప్రారంభించింది. 'మీ ధనం మీ హక్కు' పేరుతో కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ప్రారంభించిన ఈ అవగాహన కార్యక్రమం మూడు నెలలు (అక్టోబరు నుంచి డిసెంబరు) దాకా కొనసాగుతుంది. లావాదేవీలు నిలిచిపోయిన పొదుపు ఖాతాలను నిర్దేశించిన కాల వ్యవధి తరువాత బ్యాంకులు పక్కన పెట్టి వాటిలో మొత్తాలను ఆర్బీఐకి పంపుతాయి. ఇలాంటి మొత్తాలు ఆర్బీఐ ఆధ్వర్యంలోని డిపాజిటర్ ఎడ్యుకేషన్, అవేర్‌నెస్ (డీఈఏ) నిధికి జమవుతాయి. ఖాతాల నిర్వహణ, ఇతర అనేక అంశాలపై ఖాతాదారుల్లో అవగాహన కల్పించేందుకు నిధులు ఖర్చు చేస్తారు. దేశవ్యాప్తంగా క్లెయిమ్ చేయని ఇలాంటి మొత్తాలు ఆర్బీఐ వద్ద రూ.వేల కోట్లకు చేరుకోవడంతో సులభతర విధానంలో ఖాతాదారులు తిరిగి పొందేలా ఏర్పాట్లు చేశారు.

పోర్టల్‌లో వివరాలు తెలుసుకోవచ్చు...

లావాదేవీలు నిలిచిపోయిన పొదుపు ఖాతాల వివరాలు ఖాతాదారులు కూడా తెలుసుకునేందుకు ఉద్గం (యూడీజీఏఎం) పేరుతో ఆర్బీఐ పోర్టల్ ప్రారంభించింది. ఖాతాదారులు https://udgam.rbi.org.in పోర్టల్‌లోవారి పేరు, మొబైల్ నంబరుతో రిజిస్టర్ అవ్వాలి. తదుపరి మరిన్ని వివరాలు అప్‌లోడ్ చేసి పలు బ్యాంకుల్లో క్లెయిమ్ చేయని మొత్తాల వివరాలు తెలుసుకోవచ్చు. 2024 మార్చి 4 నాటికి 30 బ్యాంకుల వివరాలను పోర్టల్‌లో అప్‌లోడ్ చేశారు. ఖాతాల వివరాలు తెలుసుకోవడానికే పోర్టల్ ఉపయోగపడుతుంది. ఖాతా తిరిగి వినియోగంలోకి వచ్చి, అందులోని మొత్తాలు తిరిగి తీసుకోవాలంటే సంబంధిత బ్యాంకు బ్రాంచికి వెళ్లాల్సిందే.

బ్యాంకులకూ ప్రోత్సాహకాలు

4-10 ఏళ్లుగా వాడుకలోని పొదుపు ఖాతాలు తిరిగి తెరిపించేందుకు కృషి చేసే బ్యాంకులకు ఆర్బీఐ ప్రోత్సాహకాలు ప్రకటించింది. ఖాతాల నిరుపయోగ కాలపరిమితిని బట్టి ప్రోత్సాహక రుసుం కూడా మారనుంది. బ్యాంకు సిబ్బంది తమ పరిధిలోని ఖాతాలను గుర్తించి సంబంధిత చిరునామాకు వెళ్లి ఖాతాదారులు, వారి వారసుల నుంచి అవసరమైన వివరాలు, పత్రాలు సేకరించి ఖాతాలు తిరిగి తెరవాలి.

# వెనక్కి తగ్గిన 'సాథీ'!

ఉద్దేశాలు మంచివైనప్పుడు దాపరికాలు అవసరం లేదు. జనానికి మేలు చేయటమే ధ్యేయమైనప్పుడు చాటుమాటు చర్యలు సరికాదు. రెండేళ్ల క్రితం తీసుకొచ్చిన 'సంచార్ సాథీ' యాప్ మూణె?ల్లలో ఫోన్లలో ఉండితీరాలంటూ కేంద్రం మొబైల్ ఉత్పత్తిదారులకు మొన్న శుక్రవారం చడీచప్పుడూ లేకుండా ఇచ్చిన ఆదేశాలు తీవ్ర వివాదాస్పదం కావటం ఇందువల్లే. మీడియాలో, సామాజిక మాధ్యమాల్లో వెల్లువెత్తిన విమర్శలకు జడిసి ఆ ఆదేశాలను వెనక్కి తీసుకోవాల్సి వచ్చింది. ఇక్కడ ఉత్పత్తవుతున్న, దిగుమతవుతున్న ఫోన్లకు వర్తించటంతోపాటు ఇప్పటికే వినియోగదారుల దగ్గరున్న ఫోన్లకు సాఫ్ట్‌వేర్ ద్వారా ఈ యాప్‌ను చేరేయాలని టెలికమ్యూనికేషన్ల విభాగం మూడు రోజుల క్రితం మొబైల్ ఉత్పత్తిదారుల్ని ఆదేశించింది. తాజాగా అది తప్పనిసరి కాదంటూ ప్రకటించింది. పౌరుల శ్రేయస్సును ఆశించి, వారు మోసగాళ్ల బారిన పడకుండా చూసేందుకు ఇది రూపొందించామనీ, ఇందులో గూఢచర్యం లేదా ఫోన్ సంభాషణల పర్యవేక్షణ ఉద్దేశం లేనేలేవనీ కేంద్ర కమ్యూనికేషన్ల మంత్రి జ్యోతిరాదిత్య సింధియా సంజాయిషీ ఇచ్చారు. దాదాపు కోటిన్నరమంది దీన్ని డౌన్‌లోడ్ చేసుకుని లబ్ధి పొందుతున్నారనీ, 41 లక్షల మోసపూరిత మొబైల్ నంబర్లను గుర్తించి నిరోధించామనీ, అపహరించిన దాదాపు 26 లక్షల మొబైల్ సెట్ల జాడ కనిపెట్టి 7 లక్షల సెట్లను వాటి యజమానులకు అందించా మనీ సింధియా చెబుతున్నారు. ఈ గణాంకాలతో విభేదించాల్సిన అవసరం లేదు. కానీ యాప్ ద్వారా ప్రయోజనాలు వెల్లువెత్తుతుంటే ఆ మాటే చెప్పి, మరింతమందిని ప్రోత్స హించవచ్చు. తదుపరి చర్యలు అవసరమనుకుంటే వెల్లడించవచ్చు. ఇదేం లేకుండా రహస్య చర్య ఆంతర్యమేమిటి? దాదాపు నలభయ్యేళ్ల క్రితం అప్పటి ప్రధాని రాజీవ్ గాంధీ 'పోస్టల్ బిల్లు' తీసుకొచ్చి నప్పుడు జరిగిందేమిటో పాలకులు గ్రహించివుంటే వ్యక్తిగత గోప్యతను పౌరులు ఎంత ప్రాణప్రదంగా పరిగణిస్తారో అర్థమై ఉండేది. కనీవినీ ఎరుగని స్థాయిలో 400 స్థానాలకు పైగా కైవసం చేసుకుని, తిరుగులేదనుకున్నవేళ పౌరులకు తెలియకుండా వారి ఉత్తరా లను చదివేందుకుద్దేశించిన బిల్లు తీసుకొచ్చి ఆయన అభాసుపాలయ్యారు. జస్టిస్ పుట్టస్వామి కేసులో 2017లో సుప్రీంకోర్టు వ్యక్తిగత గోప్యతను ప్రాథమిక హక్కుల్లో చేర్చింది. జాతీయ భద్రత లేదా సముచిత ప్రజాప్రయోజనం ఉన్నదని




ప్రభుత్వం భావిస్తే గోప్యత నియంత్రణకు తగిన చట్టం తీసుకురావొచ్చని స్పష్టం చేసింది. అప్పుడు ప్రజల్లో, పార్లమెంటులో విస్తృత చర్చ జరుగుతుంది. ఇవేమీ లేకుండా ఒక నోటీసు ద్వారా పనికానిచ్చేద్దామనుకోవటం ప్రజాస్వామ్యంలో చెల్లుబాటవుతుందా? అభివృద్ధి చెందిన దేశాలతో పోల్చినా మన దగ్గర డిజిటల్ వినియోగం బాగా పెరిగింది. క్రయవిక్రయాలు, చెల్లింపులు, వసూళ్లు, ఆన్‌లైన్ నమోదులు ముమ్మర మయ్యాయి. వాటితోపాటే సైబర్ నేరాలు ఎక్కువయ్యాయి. డిజిటల్ అరెస్టు పేరుతో మోసగాళ్లు కోట్లు కాజేస్తున్నారు. ఆ నేరగాళ్లను పట్టుకోవటానికీ, పోగొట్టుకున్న ఫోన్లు పొందేందుకూ 'సంచార్ సాథీ' తోడ్పడటం నిజమే కావొచ్చు. కానీ గుప్పెడుమంది నేరగాళ్లను పట్టుకోవడానికి కోట్లాదిమందిని నిఘా నీడలోకి తెస్తామనటం ఏం తర్కం? ఉత్పత్తిదారులకు తప్పనిసరంటూ ఆదేశాలిచ్చి, ఇష్టపడకపోతే వినియోగదారులు తొలగించుకోవచ్చని చెప్పడంలో మర్మమేమిటి? వ్యక్తిగత గోప్యత విషయంలో పౌరులకు ఎంత పట్టింపు ఉంటుందో నిత్యజీవితంలో చూస్తుంటాం. తల్లిదండ్రులు తమ ఫోన్లు గమనిస్తున్నారంటే పిల్లలకు కోపం. ప్రాణ స్నేహితుడైనా చాటుగా ఫోన్ చూస్తే సహించరు. భార్యాభర్తలే ఒకరి ఫోన్లు మరొకరు చూశారని తెలిస్తే దుమ్మెత్తిపోసుకుంటారు. అలాంటిది ప్రభుత్వ నిఘాకు అవకాశమిచ్చే యాప్‌ను జనం అంగీకరించగలరా? కాల్స్ వినేందుకూ, ఎస్సెమ్మెస్‌లు, ఫోన్ నంబర్లు, ఫొటోలు వగైరాలన్నిటినీ చూసేందుకూ... ఆఖరికి మనకు తెలియకుండా కెమెరా వినియోగానికి కూడా ఈ యాప్ అవకాశమిస్తుందన్నది నిపుణుల మాట. బహుశా '1984' రచయిత జార్జి ఆర్వెల్ కూడా ఇంత చేటు నిఘా ఊహించలేదు. ఏదేమైనా ప్రభుత్వం వెనక్కి తగ్గింది. అది వివేకవంతమైన చర్య.

# అమెరికా ఆంక్షల ఎఫెక్ట్.. భారత్‌కు భారీ డిస్కౌంట్‌తో రష్యన్ ఆయిల్!




: రష్యా చమురువ్యాపారంలో అమెరికా ఆంక్షలు కొత్త మార్పులకు దారి తీస్తున్నాయి. ముఖ్యంగా రష్యా అగ్రశ్రేణి చమురు ఉత్పత్తి సంస్థలైన రాస్‌నెఫ్ట్ , లుకోయిల్‌లపై ఆంక్షలు అమల్లోకి రావటంతో క్రూడాయిల్ ధరలు రికార్డు స్థాయిలో తగ్గాయి. దీంతో భారత్‌కు చమురు సరఫరా చేసే విధానం మారింది. ఇది మన రిఫైనరీలకు భారీ లాభాలను అందించే అవకాశం ఉంది. రష్యా నుంచి భారత్‌కు సరఫరా అయ్యే ముడిచమురు ధరలు గత రెండేళ్లలో ఎన్నడూ లేనంత తక్కువకు చేరాయి. రాస్‌నెఫ్ట్, లుకోయిల్‌లపై అమెరికా ఆంక్షలు విధించాక లాభదాయకంగా ఉన్న అక్కడి చమురు వ్యాపారం తారుమారైంది. ప్రస్తుతం రష్యా ప్రధాన చమురు అయిన ఉరల్స్‌ను డెలివరీ ఆధారంగా బ్రెంట్ ముడి చమురు ధర కంటే బ్యారెల్‌కు ఏడు డాలర్ల వరకు తగ్గింపుతో భారత రిఫైనరీలకు అందించడానికి సిద్ధమయ్యారు. ఆంక్షలు లేనప్పుడు ఈ తగ్గింపు కేవలం మూడు డాలర్లుగా ఉండేది. ఈ కొత్త ఆఫర్ డిసెంబరులో లోడ్ చేసి, జనవరిలో భారత్‌కు చేరే చమురుకు వర్తిస్తుంది. 2022లో ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధం ప్రారంభించిన తర్వాత నుంచి తక్కువ ధరల కారణంగా రష్యా చమురును భారత్ భారీగా కొనుగోలు చేస్తూ వచ్చింది. కానీ, నవంబర్ 21 నుంచి ఆంక్షలు అమల్లోకి రావటంతో భారతీయ రిఫైనరీలు రష్యా చమురు ఆర్డర్లను కొంతకాలం నిలిపివేశాయి. అయితే, ఈ వారంలో ఉరల్స్ చమురు ధర బాగా తగ్గడంతో భారత రిఫైనరీల వైఖరి మారింది. ఆంక్షలు లేని సంస్థల నుంచి చమురును కొనుగోలు చేయడానికి కొన్ని రిఫైనరీలు సుముఖత వ్యక్తం చేస్తున్నాయి. ప్రస్తుతం ఐదో వంతు మాత్రమే ఆంక్షలు లేని సంస్థల నుంచి వస్తుందని సంబంధిత వర్గాలు తెలిపాయి.

బ్రిటన్‌కు స్టీల్ టైకూన్ లక్ష్మీ మిత్తల్ గుడ్‌బై..?

గాజ్‌ప్రామ్ నెఫ్ట్ , సర్గుట్‌నెఫ్టెగాస్ వంటి ఇతర రష్యా చమురు సంస్థలపై కూడా ఇప్పటికే ఆంక్షలు ఉన్నాయి. ఈ కారణంగా భారతీయ రిఫైనరీలు పశ్చిమాసియా లాంటి ఇతర ప్రాంతాల నుంచి ఎక్కువ ముడి చమురు కొనుగోలు చేయడం ప్రారంభించాయి. ఇప్పుడు ఈ భారీ తగ్గింపు ఆఫర్ వల్ల మళ్లీ రష్యా చమురు వైపు మొగ్గు చూపే అవకాశం ఉంది.

## ప్రపంచవ్యాప్తంగా పెరిగిన ఆయుర్దాయం..

# భారత్‌లోనూ మెరుగైన ప్రగతి

**గత 60 ఏళ్లలో ప్రపంచ సగటు ఆయుర్దాయంలో గణనీయమైన పెరుగుదల**

**భారత్‌లో 46 ఏళ్ల నుంచి 72 ఏళ్లకు చేరిన సగటు ఆయుష్షు**

**ప్రపంచంలో అత్యధిక ఆయుర్దాయంతో జపాన్ అగ్రస్థానం**

**అమెరికాతో సమానంగా ఆయుర్దాయం సాధించిన చైనా**


**మెరుగైన వైద్యం, జీవన ప్రమాణాలే పెరుగుదలకు కారణం**



ఢిల్లీ: ప్రపంచవ్యాప్తంగా మానవుల సగటు ఆయుర్దాయం గత ఆరు దశాబ్దాల్లో గణనీయంగా పెరిగింది. మెరుగైన వైద్య సదుపాయాలు, పరిశుభ్రత, జీవన ప్రమాణాలు ఇందుకు ప్రధాన కారణంగా నిలుస్తున్నాయి. 1960లో ప్రపంచ సగటు ఆయుర్దాయం 51 సంవత్సరాలు కాగా, 2023 నాటికి అది 73.3 ఏళ్లకు చేరింది. కరోనా మహమ్మారి కారణంగా కొద్దిపాటి తగ్గుదల కనిపించినా, ఆ తర్వాత తిరిగి పుంజుకుంది. ఐక్యరాజ్యసమితి జనాభా విభాగం గణాంకాల ప్రకారం, అత్యధిక ఆయుర్దాయం కలిగిన దేశాల్లో జపాన్ అగ్రస్థానంలో ఉంది. 1960లో అక్కడ సగటు ఆయుష్షు 68 ఏళ్లు కాగా, 2023 నాటికి అది 84 ఏళ్లకు పెరిగింది. ఇటలీ వంటి యూరోపియన్ దేశాల్లో కూడా ఇది 83.7 ఏళ్లుగా నమోదైంది. పటిష్టమైన ఆరోగ్య సంరక్షణ వ్యవస్థలు, మంచి ఆహారపు అలవాట్లే దీనికి కారణమని నిపుణులు విశ్లేషిస్తున్నారు. ఇదే సమయంలో, అమెరికాలో ఆయుర్దాయం పెరుగుదల ఇతర అభివృద్ధి చెందిన దేశాలతో పోలిస్తే నెమ్మదిగా ఉంది. 1960లో 70 ఏళ్లుగా ఉన్న ఆయుష్షు, 2023 నాటికి 78.4 ఏళ్లకు మాత్రమే చేరింది. ఊబకాయం, ఆరోగ్య సంరక్షణలో అసమానతలు వంటి సమస్యలు ఇందుకు కారణంగా ఉన్నాయి. మరోవైపు, చైనా ఈ విషయంలో అద్భుతమైన ప్రగతి సాధించింది. 1960లో కేవలం 33 ఏళ్లుగా ఉన్న సగటు ఆయుర్దాయం, 2023 నాటికి 78 ఏళ్లకు పెరిగి అమెరికాను దాదాపుగా సమీపించింది. ఇదే కాలంలో భారత్‌లో కూడా సగటు ఆయుర్దాయం గణనీయంగా మెరుగుపడింది. 1960లో 46 ఏళ్లుగా ఉన్న భారతీయుల సగటు ఆయుష్షు, 2023 నాటికి 72 ఏళ్లకు చేరడం విశేషం.

# ఆత్మనిగ్రహం... ఆత్మస్థైర్యం

మనస్సు చంచలమైనది. అది నిరంతరం ఏదో ఒక దానిగురించి ఆలోచిస్తూ ఉంటుంది. అలాంటి మనస్సును స్వేఛగా వదిలేస్తే ఇంద్రియాలకు అధీనమైపోతుంది. కామక్రోధాదులను బలపరుస్తుంది. అహంకార మమకారాలను వ ృద్ధి చేస్తుంది. ఈ క్రమంలో ఇంద్రియాలకు లాలసుడైన మనిషి విచక్షణను కోల్పోయి క్షణిక సుఖాలకు దగ్గర అవుతాడు. దీంతో అభివ ృద్ధి నిలిచిపోయి అథఃపాతాళంలోకి పడిపోయే ప్రమాదం ఉంటుంది. అందుకే మనస్సును ఎప్పటికప్పుడు నిగ్రహించుకుంటూ ఇంద్రియ వశం కాకుండా మంచి పనులు మాత్రమే చేయాలనే నిబద్ధతతో మనస్సును అధీనంలో ఉంచుకోవడమే ఆత్మ నిగ్రహం. చంచలమైన మనస్సును నిశ్చలంగా చేయడం సాధారణమైన విషయం కాదు. సామాన్యులకే కాదు, అత్యంత శూరుడైన అర్జునికి కూడా మనస్సును నిగ్రహించుకోవడం సాధ్యం కాలేదు. మనసును నిగ్రహించడం వాయువును బంధించడం కన్నా కష్టమైందని అర్జునుడే స్వయంగా అన్నాడు. భారత యుద్ధం ప్రారంభం కావడానికి ముందు తనకు సారధ్యం వహిస్తున్న శ్రీ క ృష?నితో అర్జునుడు ఈ మాటలు పలికాడు. యుద్ధంలో ప్రతిపక్షం మీద ద ృష్టి సారించి తన తాత భీష్ముడు, గురువు ద్రోణాచార్యుడు, సహాధ్యాయ గురుపుత్రుడు అశ్వత్థామ, అన్నదమ్ములైన కౌరవ సోదరులను చూసి విషాదంలో పడి పోయాడు. వారంతా తన స్వజనం కావడంతో యుద్ధం చేయడానికి అతనికి మనస్కరించలేదు. దాంతో అతని చేతిలో నుంచి ధనస్సును జార విడుస్తూ "క ృషా? నాకు విజయం వద్దు... రాజ్య సుఖాలు వద్దు... ఆచార్యుణి?, పితామహుణి?, బంధువులను నేను సంహరించలేను" అంటూ మౌనం వహించి విముఖుడై కూర్చుండిపోయాడు. అతని మనస్సు నిగ్రహాన్ని కోల్పోయింది. అందువల్లనే అర్జునికి ఇలాంటి స్థితి ఏర్పడింది. ఇది గమనించిన శ్రీ క ృషు?డు అర్జునుణి? యుద్ధానికి సన్నద్ధం చేయడానికి ఎంతో శ్రమ పడాల్సి వచ్చింది. ఒకటి కాదు రెండు కాదు ఏకంగా 18 అధ్యాయాలుగా ఉండే భగవద్గీతను బోధించాడు. భౌతికమైనవి, తాత్వికమైనవి అనేకానేక విషయాలు తాను గురువుగా మారి అర్జునునికి బోధించాడు.



దాంతో అర్జునుడు శత్రువులను సంహరించడానికి అంగీకరించాడు. మనోనిగ్రహం పొందడం చేతనే అర్జునుడు తిరిగి మామూలు స్థితికి వచ్చాడు. తన ధర్మాన్ని తాను నిర్వర్తించాడు. దీనినే మనం నిత్య జీవిత పోరాటంలో పాఠంగా మలచుకోవాలి. ఆ పాఠం మనల్ని సత్యసంధులుగా, న్యాయవేత్తలుగా, నీతిపరులుగా తీర్చిదిద్దుతుంది. మనో నిగ్రహం అలవడితే సద్గుణ సంపన్నులు అవుతారు. భక్తి, జ్ఞాన, వైరాగ్య భావనలు కలిగి, సమద ృష్టి అలవడుతుంది. అయితే ఆత్మ నిగ్రహానికి, ఆత్మస్థైర్యానికి అవినాభావ సంబంధం ఉంది. ఆత్మ స్థైర్యం ఉన్న మనిషికి ఆత్మ నిగ్రహం ఏర్పడుతుంది. ఆత్మ పట్ల నమ్మకం, విశ్వాసం ప్రోది చేసుకున్న వ్యక్తి ఆత్మ స్థైర్యాన్ని సంపూర?ంగా కైవసం చేసుకోవచ్చు. స్వార్థరహితమైన మనసు, ప్రవత్తి, వ్యాపకం వంటివి మనిషి ధీరోదాత్తతకు ఉపకరణాలు. ఏ ప్రలోభాలకూ లొంగని స్వభావం వల్ల మనిషి ఆత్మస్థైర్యాన్ని సంతరించుకుంటాడు. దైవం పట్ల ప్రత్యేక శ్రద్ధ లేకపోయినప్పటికీ తన పట్ల గురి, నమ్మకం ఉన్న వ్యక్తి ఆత్మస్థైర్య సంభూతుడే అవుతాడు. ఆత్మ స్థైర్యం మనిషి శక్తి సామర్థ్యాలను ద్విగుణీక ృతం చేస్తుంది. పిరికితనాన్ని పారదోలుతుంది. విద్యార్జనకు, ఆరోగ్య సాధనకు తోడ్పడుతుంది. భిన్నత్వం గల సమాజంలో ఏకతాభావన సాధించేందుకు బలం ఇస్తుంది. ఆధ్యాత్మిక అంశంలో సైతం ముందుకు సాగేందుకు తోడ్పడుతుంది. అందువల్ల జీవితంలో ఉన్నత సోపానాలను అధిరోహించాలనుకునే ప్రతివ్యక్తి ఆత్మస్థైర్యం పెంపొందించుకుంటే ఆత్మనిగ్రహం దానికదే సొంతమవుతుంది. మనోనిగ్రహం ఆధ్యాత్మిక సాధనకు అత్యవసరం. లౌకిక విషయాల సాధనకు కూడా మనో నిగ్రహం అవసరం. అలాంటపుడే మనిషి సజ్జనుడుగా నలుగురిలో కీర్తింపబడతాడు. చంచల చిత్తమైన మనస్సును, విషయలోలత్వం నుంచి మరల్చి ఆత్మయందే స్థాపితం చేసి ఆత్మకు సర్వదా అధీనమై ఉండేటట్లు చేయాలని భగవద్గీత కూడా స్పష్టం చేసింది.


# ఫోన్.. సమస్యల జోన్

**స్మార్ట్‌ఫోన్స్‌తో 12 ఏళ్లలోపు పిల్లలపై తీవ్ర ప్రభావం**

**పొంచి ఉన్న మానసిక అనారోగ్యం, ఊబకాయం**

**చుట్టుముడుతున్న నిరాశ, నిద్రలేమి సమస్యలు**

**స్క్రీన్ వినియోగం తగ్గించాలంటున్న నిపుణులు**



తిండి, బట్ట, నీడ.. వాటి సరసన స్మార్ట్‌ఫోన్ కూడా వచ్చి చేరింది. ఎంతలా అంటే ఈ ఉపకరణం లేకుంటే జీవితమే లేదన్నంతగా. టీనేజ్‌కు రాకముందే పిల్లల వద్ద స్మార్ట్‌ఫోన్లు ఉంటున్నాయంటే అతిశయోక్తి కాదు. 12 సంవత్సరాల కంటే తక్కువ వయసు ఉన్న పిల్లలు స్మార్ట్‌ఫోన్ కలిగి ఉండటం హానికరమని ఒక కొత్త అధ్యయనం తెలిపింది. చంటి పిల్లలు ఏడవకుండా ఉండేందుకు తల్లిదండ్రులు వారి స్మార్ట్‌ఫోన్లలో వీడియోలను చూపిస్తున్నారు. పిల్లలకు నడక మొదలైన నాటి నుంచే వారికి మొబైల్ ఫోన్లు అలవాటు చేస్తున్నారు. 'ఫోన్ ఇస్తే చాలు.. స్క్రీన్ స్క్రోల్ చేస్తూ ఓ మూలన కూర్చుంటారు. వాళ్లతో ఎటువంటి ఇబ్బంది ఉండదు'అనే ఆలోచనతో బలంగా అమలు చేస్తున్నారు. చదువు, విజ్ఞానం కోసం పిల్లలు స్మార్ట్ ఫోన్స్‌తో వెచ్చించే సమయం పిసరంత అయితే.. వీడియో గేమ్స్, రీల్స్, చాటింగ్‌కు సమయం కొండంత ఉంటోంది. అయితే పిల్లలకు స్మార్ట్‌ఫోన్స్ ఇవ్వడం స్వయంగా అనారోగ్యాన్ని తెచ్చిపెట్టినట్టేనని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. పీడియాట్రిక్స్

| భారత్‌లో వయసుల వారీగా స్మార్ట్‌ఫోన్ కలిగి ఉన్నవారి శాతం.. వయసు | సొంత స్మార్ట్‌ఫోన్ |
|---|---|
| 8-9 | 30 |
| 12 | 70 |
| 10-14 | 83 |

| మొబైల్ స్క్రీన్ ముందు రోజూ వెచ్చిస్తున్న సమయం... వయసు | గంటలు |
|---|---|
| 2-4 | 2-2.5 |
| 5-8 | 3, ఆపైన |
| 8-12 | సగటున 5 |

జర్నల్‌లో ప్రచురితమైన అధ్యయనం ప్రకారం 12 ఏళ్లలోపు పిల్లలు స్మార్ట్‌ఫోన్ కలిగి ఉండటం వల్ల మానసిక అనారోగ్య సమస్యలు, ఊబకాయం వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉందని తేలింది. అంతేకాదు.. ఇతరులతో పోలిస్తే స్మార్ట్‌ఫోన్స్ ఉన్న పిల్లల్లో నిరాశ, నిద్రలేమి వంటి ఇబ్బందులు ఎక్కువగా ఉన్నాయని వెల్లడైంది.

## ఎవరు విశ్లేషించారంటే..

యూఎస్‌లో 2018 నుంచి 2020 మధ్య కాలంలో అడాల్‌సెంట్ బ్రెయిన్ కాగ్నిటివ్ డెవలప్‌మెంట్ (ఏబీసీడీ) అధ్యయనంలో 10,588 మంది కౌమారదశ పిల్లలు పాలుపంచుకున్నారు. నేషనల్ ఇన్‌స్టిట్యూట్స్ ఆఫ్ హెల్త్ నిధులు సమకూర్చిన ఈ అధ్యయనం యూఎస్‌లో 'మెదడు అభివ ృద్ధి, పిల్లల ఆరోగ్యం'పై అతిపెద్ద దీరకాలిక అధ్యయనంగా నిలిచింది. చిల్డ్రన్స్ హాస్పిటల్ ఆఫ్ ఫిలడెల్ఫియా, బర్కిలీలోని కాలిఫోర్నియా విశ్వవిద్యాలయం, కొలంబియా విశ్వవిద్యాలయ పరిశోధకులు ఈ అధ్యయన సమాచారాన్ని విశ్లేషించారు. వారి కంటే మెరుగ్గా..: ఏబీసీడీ అధ్యయనంలో పాల్గొన్న వారిలో 63.6% మందికి స్మార్ట్‌ఫోన్స్ ఉన్నాయి. సగటున 11 ఏళ్లకే వారు ఈ ఉపకరణాన్ని దక్కించుకున్నారు. ఆ డేటా ఆధారంగా చిన్న పిల్లల వద్ద స్మార్ట్‌ఫోన్ ఉండటం వల్ల నిద్రలేమి, ఊబకాయం వంటి ప్రమాదాలు పెద్దవారి కంటే ఎక్కువగా ఉన్నాయని పరిశోధకులు నిర్ధారించారు. స్మార్ట్‌ఫోన్ కలిగి ఉన్నవారిలో తక్కువ వయసున్న పిల్లల్లో ఆరోగ్య ఫలితాలు మరింత దిగజారుతున్నాయని వెల్లడైంది. 12 సంవత్సరాల వయసులోపు స్మార్ట్‌ఫోన్ పొందిన పిల్లలను, స్మార్ట్‌ఫోన్ లేని పిల్లలను కూడా ఈ అధ్యయనం పోల్చింది. ఒక సంవత్సరం తరువాత స్మార్ట్‌ఫోన్‌లు లేనివారు వాటిని కలిగి ఉన్న వారి కంటే మెరుగైన మానసిక ఆరోగ్యాన్ని అనుభవిస్తున్నారని పరిశోధకులు కనుగొన్నారు. పిల్లల దగ్గర ట్యాబ్లెట్ పీసీలు లేదా ఐప్యాడ్స్ వంటి ఇతర పరికరాలు ఉండవచ్చని.. వాటి వినియోగం వల్ల కూడా ఫలితాలు ఇలాగే ఉంటాయని తెలిపారు. ఓ కన్నేసి ఉంచండి..: అయితే స్మార్ట్‌ఫోన్లు కౌమారదశలో ఉన్న అందరి ఆరోగ్యానికి హానికరమని తాము చెప్పడం లేదని పరిశోధకులు స్పష్టం చేశారు. సానుకూల, ప్రతికూల పరిణామాలను సమతౌల్యం చేస్తూ అధిక స్క్రీన్ వినియోగం వల్ల తలెత్తే అనారోగ్య సమస్యలను జాగ్రత్తగా పరిశీలించాలని వారు సూచిస్తున్నారు. పిల్లలకు ఫోన్ ఇచ్చే ముందు ఎంత సమయం వాడాలనే అంశాన్ని స్పష్టంగా వివరించాలన్నారు. బెడ్‌రూమ్‌లో, భోజనం, హోంవర్క్ సమయంలో ఎలా వాడాలో తెలియజేయాలని... ప్రైవసీ, కంటెంట్ సెట్టింగ్స్‌ను మార్చాలని సూచిస్తున్నారు. పిల్లలు వారి ఫోన్లలో ఏమి చేస్తున్నారో పర్యవేక్షించాలని... అనుచితమైన కంటెంట్‌కు వారు గురికాకుండా, స్మార్ట్‌ఫోన్లు నిద్రకు అంతరాయం కలిగించకుండా చూసుకోవాలని చెబుతున్నారు.

ప్రపంచవ్యాప్తంగా 12 ఏళ్లలోపు పిల్లల్లో 71%, 10 ఏళ్లలోపు చిన్నారుల్లో 42% మంది వద్ద సొంత స్మార్ట్‌ఫోన్ ఉంది.

ప్యూ రీసెర్చ్ ప్రకారం 2024లో 13-17 ఏళ్ల టీన్స్‌లో 95% మంది స్మార్ట్‌ఫోన్ కలిగి ఉన్నారు.

12 ఏళ్లలోపు వారిలో 42% మంది ప్రతిరోజూ సగటున 2-%4 గంటలు డిజిటల్ తెరల ముందు గడుపుతున్నారు.

# సమైక్యవాదాన్ని బలహీనపరిచే డిలిమిటేషన్ బిల్లును వ్యతిరేకించండి......



బెల్లంపల్లి (లోకల్ గైడ్)కేంద్ర ప్రభుత్వం హడావిడిగా ప్రవేశపెట్టిన మహిళ రిజర్వేషన్ బిల్లును లింకు పెట్టుకుని నియోజకవర్గాలను తమకు అనుకూలంగా పెంచుకొని 2029 ఎన్నికల్లో గెలవాలని ప్రయత్నాలకు పార్లమెంటులో అడ్డుకట్ట పడిందని ఎంసిపిఐ యు నాయకులు సబ్బని రాజేంద్రప్రసాద్,పసులేటి వెంకటేష్ లు అన్నారు.శనివారం పార్టీ కార్యాలయంలో వారు మాట్లాడుతు131వ రాజ్యాంగ సవరణ పేరుతో సమైక్యవాదాన్ని బలహీనపరిచే డిలిమిటేషన్ బిల్లును వ్యతిరేకిద్దాం అని,డిలిమిటేషన్ తో మహిళా రిజర్వేషన్ల బిల్లుకు లింకు పెట్టడం అన్యాయం అన్నారు.మహిళా రిజర్వేషన్ బిల్లు అనే సెంటిమెంటుతో ప్రచారం చేసిన తమ రాజకీయాన్ని లక్ష్యం నెరవేర్చేందుకు ప్రధానమంత్రి కేంద్ర ప్రభుత్వం చేసిన పాచికలు పారలేదన్నారు.పార్లమెంటు సాక్షిగా ఎన్డీఏ కుట్రలను ఎండగట్టి మహిళా రిజర్వేషన్ బిల్లుతో తీసుకొచ్చిన డీలిమిటేషన్ బిల్లుల కుట్రలను బయటపెట్టిందన్నారు.మహిళా రిజర్వేషన్ బిల్లుకు మద్దతుకు ఎవరు వ్యతిరేకం కాదన్నారు.మహిళా రిజర్వేషన్ బిల్లు ముసుగులో తీసుకొచ్చిన డీలిమిటేషన్ బిల్లుల గురించి పెద్దగా చర్చ లేకుండా చేసారని,కేంద్రపాలకులు చేస్తున్న తప్పుడు విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు పెద్ద ఎత్తున పోరాడాలున్నారు.కేంద్ర ప్రభుత్వానికి అనుకూలమైన బీజేపీ రాష్ట్రాలలో 2011జనాభా లెక్కల ప్రకారం పార్లమెంట్ సీట్లు పెంచుకోవాలని కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తుందని అన్నారు.దక్షిణ భారతదేశంలో 2011జనాభా లెక్కల ప్రకారం పార్లమెంటు సీట్లు తగ్గే ప్రమాదం ఉందన్నారు.2026 జనాభా లెక్కల ప్రకారం పార్లమెంటు సీట్లు దక్షిణ భారతదేశంలో పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుందన్నారు.ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రానికి డీలిమిటేషన్ బిల్లు ప్రకారం అన్యాయం జరుగుతుందని అన్నారు.

# అర్హులైన జర్నలిస్టులకే అక్రిడిటేషన్లు నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు

## జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



నిర్మల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 18 (లోకల్ గైడ్):జిల్లాలో నిబద్ధతతో పనిచేస్తున్న నిజమైన జర్నలిస్టులందరికీ ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల మేరకు అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేస్తామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ స్పష్టం చేశారు. నూతనంగా ఏర్పాటైన జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు శనివారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. అక్రిడిటేషన్ల జారీ ప్రక్రియలో పారదర్శకతకు పెద్దపీట వేయాలని, అర్హత గల ప్రతి విలేకరికి కార్డు అందేలా చూడాల్సిన బాధ్యత జిల్లా పౌర సంబంధాల అధికారి (డిపిఆర్ఓ), కమిటీ సభ్యులపై ఉందన్నారు.అక్రిడిటేషన్ కార్డుల మంజూరుకు సంబంధించి ప్రభుత్వం విడుదల చేసిన జీవోలోని మార్గదర్శకాలను కలెక్టర్ ఈ సందర్భంగా వివరించారు. ముఖ్యంగా క్రిమినల్ నేపథ్యం ఉన్న వ్యక్తులు, ప్రభుత్వ ఉద్యోగులు, కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ సిబ్బందికి కార్డులు జారీ చేయకూడదని ఆమె ఆదేశించారు. ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే తుది నిర్ణయం తీసుకోవాలని, త్వరలోనే జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కమిటీ పూర్తిస్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేస్తామని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి ఇ. విష్ణువర్ధన్, కమిటీ సభ్యులు అల్వాల హనుమంతు, కొండూరి రవీందర్, అల్లం అశోక్, ఆర్. మహేందర్, ఎం.ఏ. వసీం, రామెళ్ళ రాజేశ్వర్, సిరిపురం నాగరాజు, ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వాహనదారులు నిబంధనలు ఖచ్చితంగా పాటించాలి...




మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) వాహనదారులు రహదారి భద్రతా నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని,తమ గమ్యస్థానాలకు సురక్షితంగా చేరుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ సూచించారు.99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా వేంపల్లిలోని జిల్లా రవాణా శాఖ అధికారి కార్యాలయ ఆవరణలో అరైవ్ అలైవ్ లో భాగంగా ఏర్పాటు చేసిన వైద్య శిబిరానికి జిల్లా రవాణా అధికారి సిహెచ్ రంజిత్,పలువురు అధికారులతో కలిసి హాజరయ్యారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో అరైవ్ అలైవ్ లో భాగంగా ఆటో,లారీల డ్రైవర్లకు వైద్య పరీక్షలు,కంటి పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు.ఈ వైద్య శిబిరంలో ప్రభుత్వ వైద్య కళాశాల,ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులతో దాదాపు 200మంది డ్రైవర్లకు పరీక్షలు నిర్వహించి అవసరం ఉన్నవారికి మందులు,కంటి అద్దాలు అందించినట్లు తెలిపారు.రోడ్లపై ప్రయాణించే సమయంలో రక్షణ ముఖ్యమని,ప్రతి వాహనదారుడు లైసెన్స్ కలిగి ఉండాలని,ద్విచక్ర వాహనదారులు హెల్మెట్,కారులో ప్రయాణించేవారు సీటు బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని తెలిపారు.వాహనం నడిపే సమయంలో వేగ పరిమితి అనుసరించాలని,మద్యం సేవించి,మొబైల్ మాట్లాడుతు వాహనం నడపకూడదని తెలిపారు.ప్రజల రక్షణలో భాగంగా వాహనదారులు ఎలాంటి కంటి సమస్యలు లేకుండా చూసుకోవాలని,వాహనాలు నడిపే వారికి కంటిచూపు అత్యవసరమని,కంటి పరీక్షలు నిర్వహించిన వారిలో అవసరం ఉన్నవారికి శస్త్రచికిత్స చేయించనున్నట్లు తెలిపారు.రోడ్డు ప్రమాదం అంటే ఒక కుటుంబానికి జరిగే ప్రమాదమని తెలిపారు.జిల్లాలో రహదారులపై లైట్లు,బ్లైండ్ స్పాట్లను గుర్తించి తగిన ఏర్పాట్లు చేస్తామని,సిగ్నల్ వ్యవస్థలను ఏర్పాటు చేసి వాహనాలను నియంత్రించనున్నట్లు తెలిపారు.అనుభవానికి,ప్రమాదానికి సంబంధం లేదని,వాహనం నడిపి సమయంలో ఏకాగ్రతతో నడపాలని తెలిపారు.ప్రతి వాహనానికి సంబంధించి ధ్రువపత్రాలు కలిగి ఉండాలని,రాంగ్ రూట్ లో వాహనం నడపకూడదని తెలిపారు.తనిఖీలలో మద్యం సేవించి వాహనం నడుపుతు దొరికినట్లైతే సంబంధిత వాహనదారుడి లైసెన్స్ సస్పెండ్ చేయడం జరుగుతుందని,18సంవత్సరాల వయసు నిండని వారు వాహనాలు నడపకూడదని,ఒకవేళ నడిపినట్లయితే వారి తల్లితండ్రులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.అతివేగం చాలా ప్రమాదమని,వేగం పరిమితిలో ఉండి నిబంధనలు పాటించినట్లయితే గమ్యస్థానానికి సురక్షితంగా చేరుకోవచ్చని తెలిపారు.

# శనివారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు,

(లోకల్ గైడ్) ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహించనున్న సంక్షేమ వారోత్సవాల ఏర్పాట్లపై హైదరాబాదు నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ కలెక్టరేట్ వీసీ హాల్ నుండి పాల్గొన్నారు. జిల్లాలో సంక్షేమ కార్యక్రమాల అమలు పురోగతి, వారోత్సవాల నిర్వహణకు చేపడుతున్న ఏర్పాట్లు, ప్రజలకు అందించాల్సిన సేవలపై కలెక్టర్ వివరాలు సమర్పించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, వివిధ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# ఏప్రిల్ 20--26 వరకు 'వెల్ఫేర్ వీక్'... 99 రోజుల ప్రణాళికలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక కార్యక్రమాలు



సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ తెలంగాణ) ఏప్రిల్ 18: సిద్దిపేట జిల్లా కలెక్టరేట్లో 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక అమలు తీరుపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణా రావు శనివారం సచివాలయం నుంచి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏప్రిల్ 20 నుండి 26 వరకు రాష్ట్రవ్యాప్తంగా "వెల్ఫేర్ వీక్" నిర్వహించనున్నట్లు ప్రకటించారు.స్పెషల్ చీఫ్ సెక్రెటరీ సబ్యసాచి ఘోష్ ఈ వారం కార్యక్రమాల రోజువారీ షెడ్యూల్‌ను వివరించారు. ఏప్రిల్ 20న వెల్ఫేర్ విద్యాసంస్థల్లో శుభ్రత కార్యక్రమాలు, 21న విద్యార్థుల టాలెంట్ ఫెస్ట్, 22న హాస్టళ్ల మరమ్మతుల అంచనాలు, 23న తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల సమావేశాలు నిర్వహించనున్నారు.అలాగే 24న యువతకు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు, 25న సమ్మర్ క్యాంపులు, 26న "బడి బాట" కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించబడుతుంది.ప్రతి కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్లు క్షుణ్ణంగా పర్యవేక్షించి సమగ్ర నివేదికను ప్రభుత్వానికి అందించాలని అధికారులు సూచించారు. ప్రజాప్రతినిధులను కూడా ఈ కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేయాలని ప్రణాళిక కార్యదర్శి గౌరవ్ ఉప్పల్ పేర్కొన్నారు.జిల్లా కలెక్టర్ కె. హేమావతి మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏప్రిల్ 20 నుంచి 26 వరకు జిల్లాలో సంక్షేమ వారం కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తామని తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) అబ్దుల్ హమీద్, సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.




# నకిలీ జర్నలిస్టులకు చెక్.. జర్నలిజం సంబంధం లేనివారికి కార్డులు ఉండవు

-మీడియా అకాడమీ చైర్మన్ అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రెడిటేషన్ కార్డులు

-జీవో 252లో సవరణలు..మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి



మేడ్చల్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): రాష్ట్రంలో అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రెడిటేషన్ కార్డులు జారీ చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. జర్నలిస్టు సంఘాల అభ్యర్థన మేరకు జీవో 252లో అవసరమైన సవరణలు చేసి, సంబంధిత అధికారులకు పంపిస్తామని ఆయన వెల్లడించారు. మేడ్చల్ జిల్లా ఎస్ఎన్ఆర్ పుష్ప కన్వెన్షన్‌లో టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశం రాష్ట్ర అధ్యక్షుడు కే. విరాహత్ అలీ అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ..అక్రెడిటేషన్ కార్డుల విషయంలో ఎలాంటి అపోహలు అవసరం లేదని, గతంతో పోలిస్తే మెరుగైన విధానాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందని అన్నారు. సర్క్యులేషన్ ఆధారంగా రాష్ట్ర, జిల్లా స్థాయిలో కార్డులు జారీ చేస్తామని, కేబుల్ ఛానల్ జర్నలిస్టుల సమస్యలపై సబ్ కమిటీ ఏర్పాటు చేసి, దాని నివేదిక ఆధారంగా నిర్ణయాలు తీసుకుంటామని తెలిపారు. పెద్ద పత్రికలలో పనిచేసే డెస్క్ సబ్ ఎడిటర్లకు కూడా అక్రెడిటేషన్ కార్డులు మంజూరు చేస్తామని స్పష్టం చేశారు. జర్నలిజంతో సంబంధం లేని వారికి అక్రెడిటేషన్లు జారీ కాకుండా యూనియన్ నేతలు జాగ్రత్తలు తీసుకోవాలని, నకిలీ జర్నలిస్టులను అడ్డుకోవాలని సూచించారు. అక్రెడిటేషన్ కమిటీ సభ్యులకు త్వరలో అవగాహన సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. హైదరాబాద్‌లోని జవహర్ లాల్ నెహ్రూ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీకి సంబంధించిన సుప్రీం కోర్టు తీర్పుపై ఆయన అభ్యంతరం వ్యక్తం చేస్తూ, జర్నలిస్టులను ఐఏఎస్, ఐపిఎస్ లేదా ప్రజాప్రతినిధులతో పోల్చడం సరైంది కాదన్నారు. జర్నలిస్టులు ఉన్నత వర్గాలకు చెందరని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఐజేయూ స్టీరింగ్ కమిటీ సభ్యుడు దేవులపల్లి అమర్ మాట్లాడుతూ..సంఘ నిర్ణయాలను క్షేత్ర స్థాయిలో అమలు చేయాలని, సభ్యుల సంఖ్య కంటే పనితీరు ముఖ్యమని అన్నారు. టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు కే.విరాహత్ అలీ మాట్లాడుతూ..మే 15లోగా జిల్లాల మహాసభలు పూర్తి చేయాలని సూచించారు. సమావేశంలో పలు తీర్మానాలు ఆమోదించారు. వాటిలో ప్రధానంగా జర్నలిస్టులకు వైద్య సదుపాయాలు కల్పించడం, హైదరాబాద్‌లో జాతీయ మహిళా జర్నలిస్టుల సదస్సు నిర్వహించడం, నేషనల్ న్యూస్ పేపర్స్ కన్ఫెడరేషన్ సమావేశం ఏర్పాటు చేయడం ఉన్నాయి. అలాగే జర్నలిస్టులపై నమోదవుతున్న కేసులపై నిజానిర్ధారణకు త్రిసభ్య కమిటీ నియామకం చేయాలని నిర్ణయించారు. సమావేశానికి రాష్ట్ర కార్యవర్గంతో పాటు 29 జిల్లాల యూనియన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# పెద్దకోడూరు అభివృద్ధికి కట్టుబడి ఉంటా ఎమ్మెల్యే హరీష్ రావు



సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ తెలంగాణ) ఏప్రిల్ 18: సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం పెద్దకోడూరు గ్రామంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే, టి హరీష్ రావు పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. గ్రామానికి విచ్చేసిన ఆయనకు మహిళలు, గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి తమ ప్రభుత్వం చేసిన పనులను గుర్తుచేశారు. గతంలో "మన ఊరు--మన బడి" కార్యక్రమం కింద రూ.50 లక్షలతో జెడ్పీ హైస్కూల్ భవనం నిర్మాణం, పాలిటెక్నిక్ కాలేజీ భవనం, రూ.30 లక్షలతో అంగన్‌వాడీ భవనాలు, రూ.25 లక్షలతో గ్రామ పంచాయతీ కార్యాలయం నిర్మించినట్లు తెలిపారు. అలాగే మహిళా సంఘ భవనం, స్మశానవాటిక, చెరువు అభివృద్ధి, గౌడ్‌లకు ఫంక్షన్ హాల్, రెడ్డి సంఘ భవనం వంటి పలు అభివృద్ధి పనులు చేపట్టినట్లు చెప్పారు.గ్రామంలో అర్హులైన వారికి ఈ సంవత్సరం మరిన్ని ఇళ్లు మంజూరు చేయించేందుకు కృషి చేస్తామని,పెద్దకోడూరు--మందపల్లి రోడ్డును కూడా త్వరలో ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. ముదిరాజ్‌ల అభ్యర్థన మేరకు పెద్దమ్మ గుడి కాంపౌండ్ వాల్ పూర్తి చేస్తామని, మాలల కోసం కూడా సామాజిక భవనం మంజూరు చేస్తామని తెలిపారు.ప్రస్తుతం ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ, రైతుల పంటల కొనుగోలు విషయంలో సమస్యలు ఉన్నాయని, మక్క, సన్‌ఫ్లవర్ రైతులకు న్యాయం చేయడానికి పోరాటం కొనసాగిస్తామని పేర్కొన్నారు. అలాగే సంక్షేమ పథకాల అమలుపై కూడా ప్రశ్నించారు.గ్రామ పరిశుభ్రత కోసం తడి--పొడి చెత్త వేరు చేయడానికి బుట్టల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. పెద్దకోడూరు గ్రామాభివృద్ధికి అన్ని విధాలుగా సహకరిస్తానని హరీష్ రావు హామీ ఇచ్చారు.

# గురు నృత్యాలయము హైదరాబాదు వారి 12వ వార్షికోత్సవ వేడుకలు తెలంగాణ సరస్వతి పరిషత్ నందు ఘనంగా నిర్వహించారు




కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 18 (లోకల్ గైడ్ ప్రతినిధి)శ్రీ గురు నృత్యాలయం హైదరాబాదు వారి 12వ వార్షికోత్సవ వేడుకలు తెలంగాణ సరస్వతి పరిషత్ హాలులో ఏప్రిల్ 18న ఘనంగా నిర్వహించారు సుమారు వందమంది విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొని పలు నృత్యం ప్రదర్శించారు ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథిగా యక్షగాన కంఠీరవ డాక్టరు పసుమర్తి శేషుబాబు ఆత్మీయ అతిథులుగా డాక్టర్ నిర్మల విశ్వేశ్వరరావు నాట్య విశారద కుమారి కోట విజయలక్ష్మి కూచిపూడి ఆర్ట్ అకాడమీ డైరెక్టర్ డాక్టర్ దండం రాజ్‌శ్రీ. సుమన్ అచ్యుతులు పాల్గొని చిరంజీవిలను ఆశీర్వదించారు ఈ సంస్థలోని చిన్నారుల అందరూ ఇటీవల మలేషియా దేశంలో పర్యటించి బట్టు కెన్ లో సుబ్రమణ్యం స్వామి ఆలయంలో కూచిపూడి నృత్య ప్రదర్శనలు చేసి మలేషియా తెలుగు సంఘం అభినందనలు అందుకున్నారు సంస్థ ప్రిన్సిపాల్ శ్రీమతి శ్రీలక్ష్మి నల్లమోలు మాట్లాడుతూ కూచిపూడి నాట్యాన్ని విశ్వవ్యాప్తం చేసేందుకు కృషి చేస్తున్నామని అన్నారు చీఫ్ గెస్ట్ యక్షజ్ఞ కంఠీరవ పసుమర్తి శేషుబాబు హానర్ గెస్ట్ నాట్య విద్యా వన మనీ డాక్టర్ నిర్మల విశ్వేశ్వరరావు , నాట్య విశారద కుమారి కోట విజయలక్ష్మి,, గెస్ట్ సౌండ్ రాకు కూచిపూడి ఆర్ట్ అకాడమీ సుమన్ దండం రాజు, గురువు లక్ష్మి నల్లమొలు ఫౌండర్ ఆఫ్ కూచిపూడి ఆర్ట్ అకాడమీ సుమన్ దండం రాజ్ , ప్రముఖ సంఖ్యా శాస్త్ర నిపుణుడు శర్మ తదితరులు పాల్గొని విద్యార్థినిలకు అభినందనలు శుభాకాంక్షలు తెలియజేశారు

# జడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికలు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమా..?


నిర్మల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 18 (లోకల్ గైడ్):నిర్మల్ వచ్చే నెలలో..జెడ్పిటిసి, ఎంపీటీసీ ఎన్నికలను వచ్చే నెలలో నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో ప్రణాళిక సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. ఈ మేరకు ఓటర్ల జాబితాను పూర్తి స్థాయిలో సిద్ధం చేయాలని ఎన్నికల కమిషన్ నుంచి ఆదేశాలు జారీ అయినట్లు అధికారులు చెబుతున్నారు. ఈనెల 23 లోపు ముసాయిదా జాబితాను సిద్ధం చేసి, ప్రచురించాలనే ఆదేశాలు వచ్చాయి. ఎన్నికల కమిషన్ నిర్ణయం మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల నిర్వహణకు । పూర్తిస్థాయిలో రంగం సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది.

# ధాన్యం కొనుగోళ్లు ప్రారంభించాలి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ యాసంగి సీజన్ ధాన్యం కొనుగోళ్లపై సమీక్షలో కలెక్టర్



రాజన్న సిరిసిల్ల జిల్లా, లోకల్ గైడ్ తెలంగాణ:ధాన్యం కొనుగోళ్లు ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. యాసంగి సీజన్ ధాన్యం కొనుగోళ్లపై వివిధ శాఖల అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం లో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. రైస్ మిల్లర్ల నుంచి ప్రభుత్వ నిబంధనల ప్రకారం బ్యాంక్ గ్యారంటీ తీసుకోవాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో టెంట్లు, తాగునీరు, విద్యుత్ వసతి కల్పించాలని, టార్పాలిన్లు, ప్యాడీ క్లీనర్లు, తూకం వేసే యంత్రాలు అందుబాటులో పెట్టాలని ఆదేశించారు. నిర్దేశించిన విధంగా కొనుగోళ్లు చేయాలని సూచించారు. కూలీలు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని తెలిపారు. రైతులు తాము కష్టపడి పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని పిలుపు నిచ్చారు. రైతులు తమ ధాన్యాన్ని తాలు, తప్ప లేకుండా కేంద్రాలకు తరలించాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల ఆన్లైన్ ప్రక్రియ, మిల్లుల కేటాయింపు పూర్తి చేయాలని ఆదేశించారు.సమావేశంలో డీఆర్డీఓ గీత, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి బుచ్చిబాబు, పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ నరసింహ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం, సహకార అధికారి రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ వారాన్ని పకడ్బందీగా నిర్వహించాలి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు హాజరైన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్



రాజన్న సిరిసిల్ల జిల్లా, లోకల్ గైడ్ తెలంగాణ:ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈ నెల 20 నుంచి 26వ తేదీ వరకు సంక్షేమ వారాన్ని పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఆదేశించారు.శనివారం హైదరాబాద్ నుంచి ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, సంక్షేమ శాఖల అధికారులతో సంక్షేమ వారం నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించగా, జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ.. 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యాచరణలో భాగంగా ఈ నెల 20వ తేదీ నుంచి 26వ తేదీ వరకు ప్రభుత్వ వసతి గృహాలు, గురుకుల పాఠశాలలు, ఆశ్రమ పాఠశాలలలో షెడ్యూల్డ్ కులములు, షెడ్యూల్డ్ తెగలు, వెనుకబడిన తరగతులు, మైనారిటీ గురుకులాలు, విద్యాలయాలలో పారిశుద్ధ్య పనులు చేపట్టాలని సూచించారు. విద్యార్థులకు క్విజ్, చిత్రలేఖనం, పెయింటింగ్ పోటీలు నిర్వహించాలని, వసతి గృహాలలో మరమ్మతు పనులను చేపట్టాలని ఆదేశించారు. విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి వసతులపై చర్చించాలని సూచించారు. స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలు చేపట్టాలని, వేసవి శిబిరం, బడిబాట కార్యక్రమాలు నిర్వహించాలని, రైతు రిజిస్ట్రీ 100 శాతం పూర్తి చేయాలని సీఎస్ సూచించారు. ప్రణాళిక ప్రకారం నిర్వహిస్తాంజిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా సంక్షేమ వారాన్ని నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. జిల్లాలోని అన్ని రెసిడెన్షియల్ విద్యాలయాలు, హాస్టళ్లకు ప్రత్యేక అధికారులుగా మండల, జిల్లా అధికారులను ఇప్పటికే నియమించామని, వారు రోజు తమ పరిధిలోని విద్యాలయాల్లో మధ్యాహ్న భోజనం చేసి, పరిసరాలు పరిశీలించి.. నివేదిక అందిస్తున్నారని తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా ఇప్పటికే పారిశుధ్య పనులు, ఆరోగ్య వారోత్సవాలు నిర్వహించామని, అరైవ్.. అలైవ్ కార్యక్రమాలు, రోడ్డు భద్రత నియమాలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించేలా అవగాహన కల్పించామని, డ్రైవర్లకు కంటి పరీక్షలు, సీపీఆర్, ప్రాథమిక చికిత్స పై అవగాహన, శిక్షణ ఇప్పించామని తెలిపారు. జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ గురుకులాలు, వసతి గృహాలలో వంటగది, పారిశుధ్యం, మరమ్మతు పనులు చేపడుతామని, విద్యార్థులకు వివిధ విభాగాలలో పోటీలు నిర్వహిస్తామని, స్కిల్ డెవలప్మెంట్, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో సమావేశాలు నిర్వహిస్తామని తెలిపారు. వేసవి శిబిరాలు, బడిబాట కార్యక్రమాలను జిల్లాలో అధికారుల సమన్వయంతో పకడ్బందీగా చేపడతామని, రైతుల రిజిస్ట్రీ 100 శాతం పూర్తి చేసేందుకు అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో పీడీ హౌసింగ్ వెంకట మాధవరావు, డీఆర్డీఓ గీత, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి రవీందర్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ అధికారి సౌజన్య, మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి భారతి, సీపీఓ శ్రీనివాసాచారి, జిల్లా పంచాయతీ అధికారి షర్ఫుద్దీన్, ఈడీ ఎస్సీ కార్పొరేషన్ స్వప్న తదితరులు పాల్గొన్నారు.



# ఈ నెల 20 నుంచి 26వ తేదీ వరకు సంక్షేమ వారాన్ని సమర్థ వంతంగా నిర్వహించండి - రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు.



రంగారెడ్డి జిల్లా బ్యూరో, (లోకల్ గైడ్ ): ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈ నెల 20 నుంచి 26వ తేదీ వరకు 7 రోజుల పాటు సంక్షేమ వారాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, సంక్షేమ శాఖల అధికారులతో సంక్షేమ వారం నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యాచరణలో భాగంగా ఈ నెల 20వ తేదీ నుండి 26వ తేదీ వరకు ప్రభుత్వ వసతి గృహాలు,గురుకుల పాఠశాలలు, ఆశ్రమ పాఠశాలలలో షెడ్యూల్డ్ కులములు, షెడ్యూల్డ్ తెగలు, వెనుకబడిన తరగతులు, మైనారిటీ గురుకు లాలలో, విద్యాలయాలలో పారిశుద్ధ్య పనులు చేపట్టాలని తెలిపారు. విద్యార్థులకు క్విజ్, విద్య విశ్లేషణ, చిత్రలేఖనం, పెయింటింగ్ పోటీలు నిర్వహించాలని, వసతి గృహాలలో మరమ్మత్తు పనులను చేపట్టాలని తెలిపారు.విద్యార్థులతల్లిదండ్రులుఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి వసతులపై చర్చించాలని సూచించారు. స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలు చేపట్టాలని, వేసవి శిబిరం, బడిబాట కార్యక్రమాలు నిర్వహించాలని, రైతు రిజిస్ట్రీ 100 శాతం పూర్తి చేయాలని తెలిపారు.వీసీ అనంతరం అదనపు కలెక్టర్ శ్రీనివాస్ అధికారులకు సూచనలు చేశారు. జిల్లాలో సంక్షేమ వారోత్సవాలను విజయవంతం చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. సంక్షేమ శాఖల అధికారులు, ప్రాంతీయ సమన్వయకర్తలు, మండలాల ప్రత్యేక అధికారులు, ఎంపీడీఓలు, తహసీల్దార్లు వారోత్సవాలను పూర్తి స్థాయిలో విజయవంతం అయ్యేలా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) కె . శ్రీనివాస్, పిడి డి ఆర్ డి ఏ శ్రీలత, సిపిఓ సౌమ్య, డిపిఓ సురేష్ మోహన్, డీఈఓ సుశీందర్ రావు, జిల్లా సంక్షేమ శాఖ అధికారులు కేష రామ్, రామేశ్వరీ దేవి, నవీన్ కుమార్ రెడ్డి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## అమ్మా రావమ్మ పద్మాక్షమ్మ... భక్తి గీతాల సిడి ఆవిష్కరించిన ఎమ్మెల్యే.




హనుమకొండ జిల్లా ప్రతినిధి,ఏప్రిల్18(లోకల్ గైడ్ న్యూస్):హనుమకొండ లోని పద్మాక్షి అమ్మవారిని గురించి ప్రముఖ గాయకుడు పూసాల మహేష్ సేకరించి గానం చేసినటువంటి అమ్మ రావమ్మ పద్మాక్షమ్మ భక్తి గీతాల సిడిని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి క్యాంప్ ఆఫీస్ లో ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ దైవభక్తి గల ఆధ్యాత్మిక గీతాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని, యువ గాయకుడు మహేష్ ను ఈ సందర్భంగా అభినందించారు.ఈ కార్యక్రమం లో మ్యూజిక్ డైరెక్టర్ కొండ సారంగపాణి మాట్లాడుతూ అమ్మ రికార్డింగ్ స్టూడియోలో రికార్డ్ చేయడం జరిగిందనీ ఆధ్యాత్మికత భక్తి భావనలతో కూడినటువంటి ఈ పాటను అందరూ విని తరించాలని వారు కోరారు.

## టెలికాం నగర్ కాలనీలో సమస్యల పరిష్కారానికి చర్యలు..వి జగదీశ్వర్ గౌడ్



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని టెలికాం నగర్ కాలనీలో ప్రజలకు మెరుగైన వసతులు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ తెలిపారు. ప్రజలకు



అందుబాటులో ఉంటూ, వారి సమస్యలను పరిష్కరించడం తమ ప్రాధాన్యత అని ఆయన స్పష్టం చేశారు. శనివారం గచ్చిబౌలి డివిజన్ అధికారుల తో పాటు స్థానిక కాలనీ సభ్యులతో కలిసి ఆయన కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీలో నెలకొన్న సమస్యలను ప్రత్యక్షంగా అడిగి తెలుసుకున్నారు. అలాగే, కొత్తగా చేపట్టాల్సిన అభివృద్ధి పనులను వెంటనే ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ నాయకులు ముల వెంకటేష్ గౌడ్, డివిజన్ అధ్యక్షుడు భరత్ గౌడ్, రంగారెడ్డి జిల్లా డీసీసీ ప్రధాన కార్యదర్శి అభిషేక్ గౌడ్, నాయకులు వెంకటేష్ గౌడ్, సందీప్ రెడ్డి, శ్రీనివాస్, ప్రవీణ్, కిరణ్, మహిళా నాయకులు సుస్మిత, గిరిజ, అమరావతి, అనురాధ, తదితరులు పాల్గొన్నారు.

## నిర్మల్ జిల్లా డాక్టర్ సెల్ చైర్మెన్ నియామకం :-

**డాక్టర్ జయశ్రీ గారికి నియామక పత్రం అందించిన నిర్మల్ డిసిసి అధ్యక్షుడు వెడ్మ బొజ్జు పటేల్ :-**

నిర్మల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 18 (లోకల్ గైడ్):ఖానాపూర్ :- నిర్మల్ జిల్లా డాక్టర్ సెల్ చైర్మెన్ గా డాక్టర్ జయశ్రీ గారిని నియమించిన నిర్మల్ జిల్లా డిసిసి అధ్యక్షులు, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ గారు. ఖానాపూర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియామక పత్రం అందించి శుభాకాంక్షలు తెలిపిన డిసిసి అధ్యక్షులు, వెడ్మ బొజ్జు పటేల్ గారు మాట్లాడుతూ టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ గారి సూచన మేరకు జిల్లా లోని అన్ని అనుబంధ విభాగాలను పార్టీకి విధేయులుగా పనిచేసే వారికి బాధ్యతలు ఇస్తున్నాం , నాయకులు నమ్మకంతో పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ , ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పతకాలను ప్రజలందరికీ తెలిజేయాలి అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక

### 7 రోజుల సంక్షేమ వారాన్ని సమర్థవంతంగా అమలు చేయాలి



లోకల్ గైడ్ జిల్లా ప్రతినిధి : మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈ నెల 20వ తేదీ నుండి 26వ తేదీ వరకు 7 రోజుల పాటు సంక్షేమ వారాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అన్నారు.శనివారం, హైదరాబాద్ నుంచి ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, సంక్షేమ శాఖల అధికారులతో సంక్షేమ వారం నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో తో కలిసి జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ.. 99 రోజుల ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యాచరణలో భాగంగా ఈ నెల 20వ తేదీ నుంచి 26వ తేదీ వరకు ప్రభుత్వ వసతి గృహాలు, గురుకుల పాఠశాలలు, ఆశ్రమ పాఠశాలలలో షెడ్యూల్డ్ కులములు, షెడ్యూల్డ్ తెగలు, వెనుకబడిన తరగతులు, మైనారిటీ గురుకులాల్లో, విద్యాలయాల్లో పారిశుద్ధ్య పనులు చేపట్టాలని తెలిపారు. విద్యార్థులకు క్విజ్, విద్య విశ్లేషణ, చిత్రలేఖనం, పెయింటింగ్ పోటీలు నిర్వహించాలని, వసతి గృహాల్లో మరమ్మతు పనులను చేపట్టాలని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి, వసతులపై చర్చించాలని సూచించారు. స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలు చేపట్టాలని, వేసవి శిబిరం, బడి బాట కార్యక్రమాలు నిర్వహించాలని, రైతు రిజిస్ట్రీ 100 శాతం పూర్తి చేయాలని తెలిపారు. వీసీ అనంతరం సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఈ నెల 20వ తేదీ నుంచి 26వ తేదీ వరకు 7 రోజుల పాటు ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యాచరణలో భాగంగా చర్యలు తీసుకోవాలని, జిల్లాలోని అన్నీ ఎస్సి, ఎస్టి, బిసి, మైనారిటీ గురుకులాల్లో, వసతి గృహాల్లో వంట గది, పారిశుద్ధ్యం, మరమ్మతు పనులు చేపట్టాలని, విద్యార్థులకు వివిధ విభాగాలలో పోటీలు నిర్వహించాలని, స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలు చేపట్టాలని, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో సమావేశాలు ఏర్పాటు చేయాలన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ట్రైబల్ వెల్ఫేర్ సంచాలకులు దేశీరాం ఇతర సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.డి.పి.ఆర్.ఓ.,మహబూబాబాద్ చే జారీచేయనైనది.

## జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారిగా సి. రమణి బాధ్యతల స్వీకరణ.



మహబూబ్ నగర్ ఏప్రిల్ 19 (లోకల్ గైడ్ ప్రతినిధి జీవి గౌడ్)మహబూబ్‌నగర్ జిల్లా ఇంటర్మీడియట్ విద్య అధికారిగా శ్రీమతి సి. రమణి శనివారం బాధ్యతలు స్వీకరించారు. నూతనంగా నియమిత మైన జిల్లా ఇంటర్మీడియట్ విద్య అధికారి శ్రీమతి సి.రమణి జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా ను మర్యాదపూర్వకంగా కలిశారు.యాదాద్రి భువనగిరి జిల్లాలో ఇంటర్మీడియట్ విద్య అధికారిగా పనిచేస్తున్న శ్రీమతి రమణిని రాష్ట్ర ఇంటర్మీడియట్ విద్య శాఖ డైరెక్టర్ మహబూబ్ నగర్ జిల్లా ఇంటర్మీడియట్ విద్య అధికారిగా బదిలీ చేశారు. ఇంటర్మీడియట్ విద్య ఇంచార్జి అధికారి గా బాధ్యతలు నిర్వహిస్తున్న ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కౌసర్ జహాన్ నుండి బాధ్యతలను స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన ఆమె ను పలువురు అధ్యాపకులు అభినందించారుఈ సందర్భంగా శ్రీమతి రమణి మాట్లాడుతూ, జిల్లాలో ఇంటర్మీడియట్ విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపర్చేందుకు కృషి చేస్తానని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యంగా పనిచేస్తానని, అందరి సహకారం కావాలని పేర్కొన్నారు.

## వీరన్న పేట్ లో తాగునీటి సమస్యకు పరిష్కారం

### ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి సొంత నిధులతో మంజూరు చేయించిన బోరులో సమృద్ధిగా నీరు సంతోషం వ్యక్తం చేసిన వీరన్నపేట్ గ్రామస్తులు



( లోకల్ గైడ్ షాద్ నగర్)జిల్లెడ్ చౌదరిగూడ మండలం వీరన్నపేట గ్రామంలో త్రాగునీటి సమస్య ఉందని ప్రజల అవసరాలకు సరిపడిన నీరు లేక ఇబ్బంది పడుతున్నారని వేసవికాలంలో నీటి ఇబ్బందులు కలగకుండా ఉండాలని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డిని బోరు వేయాల్సిందిగా వీరన్నపేట సర్పంచ్ మరియు గ్రామస్తులు సంప్రదించగా స్పందించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి ప్రజల త్రాగునీటి సమస్యకు తప్పకుండా బోరు వేయిస్తానని హామీ ఇవ్వడమే కాకుండా వెంటనే బోర్ బండిని గ్రామానికి పంపించడంతో వీరన్నపేట గ్రామ సర్పంచ్ కావలి సుమలత వెంకట్ రాములు,బీఆర్ఎస్ నాయకులు,గ్రామస్థుల సమక్షంలో బోర్ పనులకు పూజ చేసి ప్రారంభించిన అనంతరం సమృద్ధిగా నీరు రావడంతో సంతోషం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు వీరన్న పేట్ సర్పంచ్ మరియు గ్రామస్తులు.ఈ కార్యక్రమంలో కొందుర్గు మాజీ జడ్పీటీసీ సభ్యులు తనయుడు రామకృష్ణ,మహదేవపూర్ సర్పంచ్ బోడంపాటి అనూష రవీందర్ రెడ్డి,చిన్న ఉమేంత్యాల గ్రామ సర్పంచ్ జ్యోతి శ్రీనివాస్ రెడ్డి,మాజీ మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు మీది గడ్డ బాబురావు,పద్మారం గ్రామ సర్పంచ్ మోహన చారి,వచ్య తండ మల్కాపహాడ్ గ్రామ సర్పంచ్ రవినాయక్,ముష్టి పల్లి గ్రామ సర్పంచ్ కన్న జంగయ్య,ఉత్తరాసి పల్లి గ్రామ సర్పంచ్ పూర్ర గీత నందు, పార్టీ మాజీ మండల అధ్యక్షులు కోనేరు నర్సింరావు,మాజీ ఎంపిటీసీలు రాములు,పిట్ట రమేష్,మాజీ సింగల్ విండో డైరెక్టర్ నారాయణ గౌడ్,వీరన్న పేట్ గ్రామ ఉప సర్పంచ్ పరిగి శివకుమార్,కాసుల బాద్ గ్రామ ఉప సర్పంచ్ దిమా గణేష్,తుమ్మలపల్లి గ్రామ ఉప సర్పంచ్ శేఖర్,ఉత్తరాస్ పల్లి గ్రామ ఉప సర్పంచ్ హలీం,వీరన్న పేట్ గ్రామ మాజీ సర్పంచ్ తనయుడు సలీం భాయ్,చింత కుంట మాజీ సర్పంచ్ హరి నాయక్,అయోధ్య పూర్ మాజీ సర్పంచ్ గోపాల్ నాయక్,చెరుకు పల్లి మాజి సర్పంచ్ ప్రేమ్ కుమార్,వీరన్న పేట గ్రామ వార్డు సభ్యులు..1వార్డు మెంబర్ తాండ్ర కవిత శివ, 2వ వార్డు మెంబెర్ మిద్దె మాధవి యాదగిరి, 3వ వార్డు యం ఎన్ నర్సింలు, 4వార్డు మెంబెర్ యండి సలీం, 6వ వార్డు మాసనగారి సూచరిత సత్యం, 7వార్డు మెంబర్ కుమ్మరి శేఖర్,8వ వార్డు మెంబెర్ ఈ.అక్షయ సంజయ్ 9వార్డు మెంబర్ గావిండ్ల శేఖర్, బిఆర్ఎస్ మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు యండి సలీం,యూత్ గ్రామ అధ్యక్షుడు అమీర్,గంగ పుత్ర సంగం అధ్యక్షుడు పల్లెల మురళి,మాజీ వార్డు మెంబర్లు కావలి నర్సింలు, బండారు రాములు, పల్లెల నర్సింలు,పరిగి శివ కుమార్, పరిగి విరేశ్, గావిండ్ల చిన్నయ్య,గావిండ్ల నర్సింలు, గావిండ్ల పెద్ద ఆంజయ్య, గావిండ్ల చిన్న ఆంజయ్య,గావిండ్ల వెంకటేష్, గావిండ్ల ప్రభాకర్,గావిండ్ల యాదయ్య, గావిండ్ల రమేష్, గిరామోని రామకృష్ణ, సత్యం,గిరామోని రాములు, గిరామోని చందు, గిరామోని శ్రీనివాస్, తోకలి కృష్ణయ్య, కావాలి సత్యయ్య,యండి ఖైఫ్,యండి సోయల్,యండి గిడ్డు,యండి ఉస్మాన్,క్రిష్ణ,మహిళలు,గావిండ్ల లక్ష్మమ్మ, గిరామోని రాములమ్మ, గావిండ్ల పార్వతమ్మ, గావిండ్ల సత్యమ్మ, మరియు బిఆర్ ఎస్ నాయకులు, నరేష్ గౌడ్,ఎదిరా నర్సింలు,రమేష్, గణేష్, ఖాబీర్ దాస్, మన్య నాయక్,మాదారం నర్సింలు,భాస్కర్ గ్రామ కమిటీ అధ్యక్షులు నరేష్ గౌడ్,హరీష్, శ్రీనివాస్ రెడ్డి,పీర్జాపూర్ రమేష్ యాదవ్,నర్సింలు,వెంకట్ రెడ్డి,నవీన్ పటేల్,గాలిగూడ జగదీశ్,రాం రెడ్డి,చింటూ,నరేష్,శ్రీ రాములు యాదవ్,రెడ్యానాయక్,తిరుపతి యాదవ్,సురేష్, రాజు,రాంచంద్రచారి, గుఱ్ఱం పల్లి లింగని నర్సిములు, వీరచారీ, మనోహర్, సావాద యాదయ్య ,క్రిష్ణ,పండరయ్య,బో యశ్రీనివాస్,దశేఖర్,రామస్వామి,గ్రామ పెద్దలు తదితరులు, పాల్గొన్నారు...

## సంక్షేమ వసతి గృహాలలో మౌలిక వసతి సదుపాయా లు కల్పించాలి

**వసతి గృహాలలో వందశా తం మెనూ అమలు చేయాలి.**

**వార్డెన్ల సమీక్షలో కలెక్టర్ ప్రతీక్ జైన్.**




నారాయణపేట ఏప్రిల్ 18:(లోకల్ గైడ్): వసతి గృహాలను వార్డెన్లు తమ ఇంటిలా భావించాలనీ అక్కడ ఉండే విద్యార్థినీ విద్యార్థులను సొంత పిల్లల లా చూసుకోవాలి.. వంద శాతం కచ్చితమైన మెనూ ప్రకారం విద్యార్థులకు అల్పాహారం, భోజనం, స్నాక్స్ అందించాలి జిల్లాలోని అన్ని ప్రభుత్వ వసతి గృహాలలో మౌలిక వసతి సదుపాయాల కల్పన కు వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సూచించారు. శనివారం జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో జిల్లాలోని ఎస్సీ ఎస్టీ, బీసీ సంక్షేమ వసతి గృహాల వార్డెన్ల ( హెచ్ డబ్ల్యు ఓ)తో కలెక్టర్ సుదీర్ఘ సమీక్ష సమావేశం నిర్వహించారు. నేటి బాలలే రేపటి భావి భారత పౌరులు అని, ప్రభుత్వ పరంగా వచ్చే ప్రతిదీ వారికి అందించడం మన బాధ్యత, వృత్తి ధర్మం అని కలెక్టర్ తెలిపారు. ప్రతీ వసతి గృహంలో విద్యార్థులకు సరిపడా నీళ్ళు, విద్యుత్, ఫ్యాన్లు, మరుగుదొడ్లు, వెలుతురు ఉండాలన్నారు. ముఖ్యంగా బాలికల వసతి గృహాలలో మరుగుదొడ్లు, స్నానపు గదులు తగినన్ని ఉండాలని తెలిపారు. వసతి గృహాలలో మెనూ అమలు కావడం లేదనే ఫిర్యాదులు తన దృష్టికి వచ్చాయని, ఇకపై అలాంటి ఫిర్యాదులు రాకుండా లేకుండా వంద శాతం మెనూ అమలు చేయాలని కలెక్టర్ తేల్చి చెప్పారు. ఇతర జిల్లాల్లో( వికారాబాద్, మరి కొన్ని జిల్లాలు) మెనూ అమలు చేస్తున్నారని, మరి మన జిల్లాలో ఎందుకు అమలు చేయడం లేదని వార్డెన్ల ను ఆయన ప్రశ్నించారు. వర్కర్లు లేరని, సరుకులు సరిపోవడం లేదని, అవసరమైన సామాగ్రి లేదనే కారణాలు చెప్పకుండా మెనూ ప్రకారం విద్యార్థులకు అల్పాహారం భోజనం స్నాక్స్ ఇవ్వాల్సిందేనని ఆయన స్పష్టం చేశారు. విద్యార్థుల మెనూ విషయంలో తాను కాంప్రమైజ్ కానని సూటిగా చెప్పారు. తాను వికారాబాద్ జిల్లాలోని ప్రతీ వసతి గృహాన్ని సందర్శించానని, ఆయా వసతి గృహాలలో విద్యార్థులతో కలిసి భోజనం చేసి నాణ్యతను పరిశీలించానని సమావేశంలో కలెక్టర్ గుర్తు చేశారు. వసతి గృహాలలో అవసరమైన మౌలిక వసతి సదుపాయాల కల్పనకు మూడు రోజులలో ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపించాలని వార్డెన్లకు సూచించారు. మన ఇంటిని ఎలా చూసుకుంటామో వసతి గృహాలను కూడా అలాగే చూసుకోవాలన్నారు. ఈ వేసవి సెలవులలో జిల్లాలోని అన్ని వసతి గృహాలలో మరమ్మతు పనులను పూర్తి చేయించాలని, తన వంతు నిధులు కేటాయిస్తానని కలెక్టర్ భరోసా ఇచ్చారు. అయితే వసతి గృహాల లోపలికి ఎమ్మెల్యే, ఎంపీ, ఎం ఎల్ సీ లకు తప్ప వేరే ఎవరిని అనుమతించ వద్దని, ముఖ్యంగా బాలికల వసతి గృహాలకు అస్సలు అనుమతించవద్దని ఎవరైనా అడిగితే కలెక్టర్ ఆదేశం అని చెప్పాలని, ప్రోటోకాల్ పాటించాలని కలెక్టర్ వార్డెన్ల ను ఆదేశించారు. తాను వికారాబాద్ జిల్లాలోని సంక్షేమ వసతి గృహాలలో కల్పించిన వసతి సదుపాయాల బిఫోర్ / ఆఫ్టర్ చిత్ర మాలికలను సమావేశంలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వార్డెన్లకు చూపించారు. అనంతరం జిల్లాలో సొంత భవనాలలో కొనసాగుతున్న వసతి గృహాలు, అద్దె భవనాలలో కొనసాగుతున్న వసతి గృహాల వివరాలు, విద్యార్థినీ విద్యార్థులు సంఖ్య, ప్రస్తుతం ఉన్న గదులు, మరుగుదొడ్లు, స్నానపు గదులు, వంట సామాగ్రి, వర్కర్లు, ప్రస్తుతం ఉన్న వసతులు, అవసరమైన సదుపాయాల గురించి వసతి గృహాల వారీగా వార్డెన్ల ను అడిగి తెలుసుకున్నారు. ముందుగా సొంత భవనాలలో కొనసాగుతున్న వసతి గృహాలలో చేయాల్సిన మరమ్మతు పనుల కోసం స్థానికంగా ఉండే తాపీ మేస్త్రీలు, ఎలక్ట్రీషియన్లు, ప్లంబర్ల ను పిలిపించి ఎంత వ్యయం అవుతుందో ప్రతిపాదనలు తయారు చేసి నెక్స్ట్ సమావేశం నాటికి తీసుకు రావాలని ఆదేశించారు. అద్దె భవనాలలో కొనసాగుతున్న వసతి గృహాల మరమ్మతు పనుల విషయంలో ఆయా భవనాల యజమానులతో ఒక సమావేశం ఏర్పాటు చేసి తగిన నిర్ణయం తీసుకుందామని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో ఎస్సీ ఎస్టీ, బీసీ సంక్షేమ శాఖ అధికారి అబ్దుల్ ఖలీల్, ఏఎస్ డబ్లుఓ పరమేశ్, జిల్లాలోని ఆయా వసతి గృహాల వార్డెన్లు పాల్గొన్నారు.

## బూర్గుల ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ కాలేయ దినోత్సవం

### కాలేయ దినోత్సవం నిర్వహించిన రంగారెడ్డి జిల్లా వైద్యాధికారిని డాక్టర్ కే లలితాదేవి



( లోకల్ గైడ్ షాద్ నగర్)మన శరీరంలో అత్యంత కీలకమైన అవయవాలలో కాలేయం (లివర్ )ఒకటని ఇది శరీరంలో అనేక ముఖ్యమైన జీవక్రియలకు కేంద్ర బిందువుగా పనిచేస్తుందని, మనం తీసుకునే ఆహారము నీరు ఔషధాలు వంటి అన్ని పదార్థాలను శుద్ధి చేయడంలో కాలేయం ప్రధాన పాత్ర పోషిస్తుందని, ఇది 500 పైగా ముఖ్యమైన విధులను నిర్వహిస్తుందని రంగారెడ్డి జిల్లా వైద్యాధికారిని డాక్టర్ కే లలితాదేవి అన్నారు.ప్రపంచ కాలేయ దినోత్సవం సందర్భంగా జిల్లా వైద్యమరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కే లలితా దేవి ఫరూక్ నగర్ మండలం బూర్గుల ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన ప్రపంచ కాలేయ దినోత్సవం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాలేయానికి ప్రత్యేకంగా పునరుత్పత్తి సామర్థ్యం ఉన్నప్పటికీ నిర్లక్ష్యం వలన తీవ్రమైన నష్టం కలగవచ్చని, ముఖ్యంగా కాలేయం దెబ్బతిన్న ప్రారంభ దశలో లక్షణాలు కనిపించకపోవడం వల్ల దీనిని నిశ్శబ్దహంతకుడు అని పిలుస్తారని తెలిపారు. ప్రస్తుతం కాలేయ వ్యాధులు ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్నాయని మద్యం సేవనం మాత్రమే కాకుండా అధిక కొవ్వు వున్న ఆహారము ,జంక్ ఫుడ్ , వ్యాయామం లేకపోవడం వంటి ఆధునిక జీవనశైలి కారణంగా "నాన్ ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ " కేసులు కూడా ఘననీయంగా పెరుగుతున్నాయని ఈ నేపథ్యంలో ప్రజలు జాగ్రత్తలు పాటించాలని డాక్టర్ కే లలితా దేవి తెలిపారు.

### మంచి అలవాట్లు....పటిష్టమైన కాలేయం

ప్రతిరోజు కనీసం 30 నుండి 45 నిమిషాలు వ్యాయామం చేయాలి , సమతుల్యమైన ఆహారం తీసుకోవాలి , జంక్ ఫుడ్ అధిక కొవ్వు పదార్థాలు , చక్కెర పానీయాలు తగ్గించాలి. మద్యపానం పూర్తిగా నివారించాలి , తగినంత నీరు తాగాలి , ఏడాదికి ఒకసారి కాలేయ పనితీరు పరీక్షలు చేయించుకోవాలి. హెపటైటిస్ బి వంటి వ్యాధులపై అవగాహన పెంచుకోవాలి."మంచి అలవాట్లు -పటిష్టమైన కాలేయం"అని నినాదంతో ప్రతి ఒక్కరు ఆరోగ్యకరమైన జీవనశైలిని అనుసరించాలని డాక్టర్ కే లలితా దేవి పిలుపునిచ్చారు. ఆరోగ్యవంతమైన దేశ నిర్మాణంలో పౌరుల ఆరోగ్యమే కీలకమని, కాలేము మన శరీరంలోని నిశ్శబ్ద ఇంజన్ వంటిదని, అది ఎంత స్మూత్ గా రన్ అయితే, మన జీవితం అంతా కాలం సాఫీగా సాగుతుందని, ప్రపంచ కాలేయ దినోత్సవ సందర్భంగా చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, క్రమం తప్పకుండా శారీరక తమ చేస్తూ మన కాలేయాన్ని కాపాడుకుందాం అని ప్రతిజ్ఞ చేద్దాం. కాలేయ రక్షణ జీవన రక్ష అని గుర్తిద్దామని రంగారెడ్డి జిల్లా డాక్టర్ కే లలితా దేవి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాస్ మీడియా ఆఫీసర్ కె శ్రీనివాసులు, బూర్గుల వైద్యాధికారి డాక్టర్ రఘురాం, డాక్టర్ జయప్రకాష్, ల్యాబ్ టెక్నీషియన్ వెంకటరమణి స్టాఫ్ నర్స్ సునీత ఫార్మసిస్ట్‌రాజశ్రీ, హెల్త్ అసిస్టెంట్ రెడ్డి నాయక్ ఏసి సిబ్బంది పాల్గొన్నారు....

Edited, Printed, Published & Owned by CH.RAM REDDY Published from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499\\\